
దర్శించండి - తరించండి
స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం
కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.
సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...
శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి
శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్
A/c No. 30178925930, IFSC No. SBIN0010105
మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ



నందన్ ఎలక్ట్రానిక్స్
సెల్ నెం. 9949010118
డీలర్స్ ఇన్ : సెక్యూరిటీ సిస్టం, సీసీ కెమెరాస్, బయోమెట్రిక్ అండ్ ఫైర్ సేఫ్టీ


Opp. Water Tank, Durga Nagar Junction, Mailrdevpally, Hyderabad-05



| విజయవాడ | సంపుటి : 24 | సంచిక : 162 | ది. 30-8-2025 | శనివారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 24 | Issue No : 162 | Date : 30-8-2025 | Saturday | Pages : 8 | Rs.1/- |


# ఫుడ్ ప్రాసెసింగ్ కు ఏపీలో పుష్కలంగా అవకాశాలు

- వచ్చే ఐదేళ్లలో రూ.1 లక్ష కోట్ల పెట్టుబడుల లక్ష్యం
- మారుతున్న ఆహారపు అలవాట్లు, జీవనశైలితో పెట్టుబడి అవకాశాలు
- విశాఖలో ఇండియా ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ సమ్మిట్ లో ముఖ్యమంత్రి చంద్రబాబు
- అమరావతిలో చాప్టర్ ఏర్పాటుపై ట్రేడ్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రకటన






**విశాఖపట్నం, ఆగష్టు 29 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్‌ను ఫుడ్ ప్రాసెసింగ్, ఆక్వా, వ్యవసాయ ఆధారిత పరిశ్రమల గ్లోబల్ హబ్‌గా తీర్చిదిద్దుతామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. వచ్చే ఐదేళ్లలో రూ.1 లక్ష కోట్ల పెట్టుబడులను ఈ రంగాల్లో సాధిస్తామని సీఎం పేర్కొన్నారు. శుక్రవారం విశాఖలో ట్రేడ్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా నిర్వహించిన ఇండియా ఫుడ్ మాన్యుఫాక్చరింగ్ సమ్మిట్ కు ముఖ్యమంత్రి హాజరయ్యారు. వ్యవసాయ, అనుబంధ రంగాలను లాభదాయకంగా సుస్థిరంగా మార్చటమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని సీఎం అన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో ప్రపంచ వ్యాప్తంగా ఈ పరిశ్రమ విలువ ప్రస్తుతం 8 ట్రిలియన్ డాలర్లుగా ఉందని.. భారత్ కూడా 2030 నాటికి 700 బిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనా వేస్తోందని అన్నారు. ఈ రంగంలో భారత్ మరింత వేగంగా అడుగులు వేయాల్సిన అవసరం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఫుడ్ ప్రాసెసింగ్ లో ఏపీ 9 శాతం వాటాతో 50 బిలియన్ డాలర్ల విలువను కలిగి ఉందని అన్నారు. అలాగే జీఎస్డీపీలో వ్యవసాయం సహా అనుబంధ రంగాల వాటా 35 శాతంతో రూ.5.19 లక్షల కోట్లుగా ఉందన్నారు. త్వరలోనే ఏపీ ఫ్రూట్ కేపిటల్ ఆఫ్ ఇండియాగా అవతరిస్తుందని.. దేశంలోని ఉత్పత్తిలో 25 శాతం వాటాకు చేరుకుంటామని సీఎం తెలిపారు. అలాగే 2.26 లక్షల హెక్టార్లలో ఆక్వా కల్చర్ సాగు చేస్తున్న ఆంధ్రప్రదేశ్ దేశానికి ఆక్వా హబ్ గా ఉందని స్పష్టం చేశారు.

**ఫుడ్ ప్రాసెసింగ్ లో అవకాశాలు- ప్రోత్సాహకాలు..** ఆంధ్రప్రదేశ్ లో ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పెట్టుబడులకు అపారమైన అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి తెలిపారు. అలాగే విస్తృతమైన మౌలిక సదుపాయాలు కూడా ఏపీ సొంతమని పెట్టుబడి దారులు, ఎగుమతిదారులకు వివరించారు. రాష్ట్రంలో 9 ఇంటిగ్రేటెడ్ ఫుడ్ పార్కులు, 17 లక్షల మెట్రిక్ టన్నుల కోల్డ్ స్టోరేజ్, 33 లక్షల టన్నుల సరకు నిల్వ చేసేందుకు గోదాములు ఉన్నాయని అన్నారు. ఫుడ్, బెవరేజ్ యూనిట్లను ఏర్పాటు చేసుకునేందుకు అవకాశాలు కల్పిస్తూ 175 నియోజకవర్గాల్లో పారిశ్రామిక పార్కులు ఏర్పాటు చేస్తున్నామని వెల్లడించారు. చిత్తూరు, గుంటూరు, కోస్తాంధ్ర, విశాఖ జిల్లాల్లో పండ్లు, మసాలా దినుసులు, ఆక్వా, కోకో, కాఫీ క్లస్టర్లు ఉన్నాయని చెప్పారు. ఫుడ్ ప్రాసెసింగ్ పాలసీ 4.0 కింద పరిశ్రమలకు ప్రోత్సాహకాలు అందిస్తున్నామని, రూ.200 కోట్లకు పైగా పెట్టుబడులు దాటితే వాటిని మెగా ప్రాజెక్టులుగా పరిగణించి ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తామని సీఎం వెల్లడించారు. గత ఏడాది రాష్ట్రానికి ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో రూ.10 వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయని చెప్పారు.

**ఆహారపు అలవాట్లు- మారుతున్న జీవన శైలితో పెట్టుబడులకు అవకాశాలు..** ప్రజల ఆహారపు అలవాట్లు, మారుతున్న జీవనశైలితో ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో అపారమైన అవకాశాలు వస్తున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. పెట్టుబడులకు ఇదే సరైన సమయం అని సీఎం పిలుపునిచ్చారు. ఈ రంగంలో వచ్చే ఎంఎస్ఎంఈలను కూడా ప్రోత్సహించేలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంపూర్ణ సహకారం అందిస్తున్నాయని అన్నారు. వన్ ఫ్యామిలీ -వన్ ఎంట్రప్రెన్యూర్ కార్యక్రమాన్ని కూడా వినియోగించుకోవాలని సూచించారు. అలాగే ఫుడ్, బెవరేజెస్ రంగంలో కొత్త ఆవిష్కరణలను కూడా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.

# విద్యా బోధనలో నాణ్యత ప్రమాణాలు పెంచాలి

- విద్యార్థులు, బోధన సిబ్బందికి ఫేషియల్ రికగ్నేషన్ తప్పనిసరి
- ఒకే విభాగం పరిధిలోకి విద్యా శాఖ పరిధిలోని నిర్మాణాలు
- గ్రీన్ ఛానల్‌లో మధ్యాహ్న భోజన బిల్లుల చెల్లింపు
- ప్రతి విద్యా సంస్థలో క్రీడలకు ప్రాధాన్యం
- విద్యా శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,ఆగష్టు 29 (వార్తాప్రభ) :** పాఠశాలలు మొదలు విశ్వ విద్యాలయాల వరకు ప్రతి విద్యా సంస్థలోనూ మెరుగైన బోధన సాగాలని.. విద్యా బోధనలో నాణ్యత ప్రమాణాలు మరింతగా పెంచాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలలు, ప్రొఫెషినల్ కోర్సులు బోధించే కళాశాలల్లో విద్యార్థులు, బోధన సిబ్బందికి ఫేషియల్ రికగ్నేషన్ తప్పనిసరి చేయాలని సీఎం ఆదేశించారు. ముఖ గుర్తింపుతో హాజరు శాతం మెరుగవడంతో పాటు ప్రొఫెషనల్ విద్యా సంస్థల్లో లోటుపాట్లను అరికట్టవచ్చన్నారు. విద్యా శాఖపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి శుక్రవారం సమీక్ష నిర్వహించారు. విద్యా శాఖ పరిధిలో అదనపు గదులు, వంట గదులు, మూత్రశాలలు, మరుగుదొడ్లు, ప్రహరీల నిర్మాణం వివిధ విభాగాలు చేపట్టడం సరికాదని సీఎం అభిప్రాయపడ్డారు. ఈ నిర్మాణాల నాణ్యతప్రమాణాలు, నిర్మాణ పర్యవేక్షణ, నిధుల మంజూరు, జవాబుదారీతనానికి గానూ ఒకే విభాగం కింద ఉండాలన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణాన్ని పర్యవేక్షిస్తున్న విద్యా, సంక్షేమ వసతుల అభివృద్ధి సంస్థ కిందనే రాష్ట్రంలోని అన్ని విద్యా సంస్థల నిర్మాణాలు కొనసాగాలని సీఎం ఆదేశించారు. ఈ సంస్థకు అవసరమైన ఇంజినీరింగ్, ఇతర సిబ్బందిని ఇతర విభాగాల నుంచి వెంటనే డిప్యూటేషన్‌పై తీసుకోవాలని సూచించారు. మధ్యాహ్న భోజన బిల్లుల చెల్లింపును గ్రీన్ ఛానల్‌లో చేపట్టాలని... ఈ విషయంలో ఎటువంటి అలసత్వం చూపొద్దని సీఎం అన్నారు. తెలంగాణలోని మహిళా కళాశాలలు, బాలికల పాఠశాలల్లో మూత్రశాలలు, మరుగుదొడ్లు, ప్రహరీల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని సీఎం ఆదేశించారు. కంటైనర్ కిచెన్లకు ప్రాధాన్యమివ్వాలని.. కంటైనర్లపైన సోలార్ ప్యానెళ్లతో అవసరమైన విద్యుత్ వినియోగించుకోవచ్చని సీఎం తెలిపారు. ప్రతి పాఠశాలలో క్రీడలకు ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. అవసరమైతే కాంట్రాక్ట్ పద్ధతిన వ్యాయామ ఉపాధ్యాయులను నియమించే అంశాన్ని పరిశీలించాలని అధికారులను సీఎం ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కింద పాఠశాలల్లో పారిశుద్ధ్య పనులకు సంబంధించిన బిల్లులు తక్షణమే విడుదల చేయాలని సీఎం ఆదేశించారు. సంక్షేమ గురుకుల పాఠశాలల్లోని బాలికలకు వివిధ అంశాలపై కౌన్సెలింగ్ ఇచ్చేందుకు మహిళా కౌన్సెలర్లను నియమించాలని సీఎం సూచించారు. విద్యా రంగంపై పెడుతున్న ఖర్చును తాము ఖర్చుగా కాక పెట్టుబడిగా చూస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. యంగ్ ఇండియా ఇంటెగ్రేటెడ్ రెసిడెన్షియల్స్ స్కూళ్లతో పాటు విద్యా రంగం అభివృద్ధికి తీసుకునే రుణాలను ఎఫ్ఆర్‌బీఎం పరిమితిలో లేకుండా చూడాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు విజ్ఞప్తి చేశారని సీఎం తెలిపారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదువుతున్న వారిలో 90 శాతానికి పైగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలే ఉన్నారని, ఈ విషయాన్ని నిర్ధారించేందుకు గత పదేళ్లలో ప్రభుత్వ విద్యా సంస్థల్లో చదివిన వారి వివరాలపై నివేదిక రూపొందించాలని సీఎం ఆదేశించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి బి.అజిత్ రెడ్డి, ముఖ్యమంత్రి ఓఎస్డీ వేముల శ్రీనివాసులు, విద్యా శాఖ ముఖ్య కార్యదర్శి యోగితా రాణా, ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ బాలకిష్టారెడ్డి, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, పాఠశాల విద్యా శాఖ సంచాలకుడు నవీన్ నికోలస్ తదితరులు పాల్గొన్నారు.

# 2.4 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ కూటమి ప్రభుత్వ లక్ష్యం

## -చార్టర్డ్ అకౌంటెంట్లకు రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ పిలుపు



**విశాఖపట్నం,ఆగష్టు 29 (వార్తాప్రభ) :** దార్శనిక ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఎపి లోని కూటమి ప్రభుత్వం నాలెడ్జ్ బేస్డ్ ఎకానమీని నిర్మిస్తోంది. ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థను 2047నాటికి 2.4ట్రిలియన్ డాలర్లకు చేర్చాలన్నది మా లక్ష్యం. ఈ ప్రయాణంలో చార్టర్డ్ అకౌంటెంట్లు కంట్రిబ్యూటర్లుగా మాత్రమే కాకుండా మార్గదర్శకులుగా నిలవాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఐసిఎఐ ఆధ్వర్యాన అర్థసమృద్ధి %–% 2025 పేరిట వైజాగ్ కన్వెన్షన్స్ లో జరిగిన సదస్సులో మంత్రి లోకేష్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ ప్రతి పారిశ్రామిక విప్లవానికి రెండు పార్శ్వాలు ఉంటాయి, ప్రతి పారిశ్రామిక విప్లవం కొత్త అవకాశాలను సృష్టిస్తుంది, గతంలో ఐటి విప్లవం వచ్చినపుడు భారతదేశం అత్యధికంగా లబ్ధిపొందింది, అదేతరహాలో ప్రస్తుతం ఎఐ విప్లవంతో లబ్ధిపొందబోతున్నాం. రాజకీయ పార్టీగా మేం డిజిటల్ లైబ్రరీ, విశ్లేషణాత్మక సమాచారం కోసం ఎఐ వినియోగిస్తున్నాం, అసెంబ్లీలో అర్థవంతమైన చర్చల కోసం ఎఐ టూల్ ను ఉపయోగిస్తాం. ఎఐ ఆధారిత గవర్నెన్స్ ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషిచేస్తున్నాం.

**ఈజ్ ఆఫ్ లివింగ్ కు ప్రాధాన్యతనిస్తున్నాం..** ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మా నినాదం. ఇందులో భాగంగానే రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తున్నాం. రాయలసీమలోని అనంతపురంలో ఆటోమోటివ్, కర్నూలులో రెన్యువబుల్ ఎనర్జీ, చిత్తూరులో ఎలక్ట్రానిక్స్, ప్రకాశం జిల్లాలో సిబిజి, గుంటూరు కృష్ణా జిల్లాలో క్వాంటమ్ వ్యాలీ, గోదావరి జిల్లాల్లో ఆక్వా, ఉత్తరాంధ్రలో ఐటి, ఫార్మా, లాజిస్టిక్స్ పరిశ్రమలకు ప్రాధాన్యత నిస్తున్నాం. CA లు (చార్టర్డ్ అకౌంటెంట్స్) నైతికతతో మెరుగైన పాలసీలను అమలు చేయడంలో మాకు సహాయం అందించాలి. పాలసీలను సరైన దిశలో నడిపించడంలో, అభివృద్ధిని ముందుకు తీసుకెళ్లడంలో ముఖ్యమైన పాత్ర పోషించాలి. సిఎలు ఆంధ్ర ప్రదేశ్ బ్రాండ్ అంబాసడర్?గా నిలవాలి. టారిఫ్ వార్ కారణంగా భారత్ నష్టపోకుండా కొత్త మార్కెట్లను అన్వేషించాలి. ఈజ్ ఆఫ్ లివింగ్ కు ప్రాధాన్యతనిస్తూ మనమిత్ర ద్వారా 700రకాల పౌరసేవలను వాట్సాప్ ద్వారా అందిస్తున్నాం. పరిపాలన వ్యవహారాల్లో ఎఐ వినియోగానికి సంబంధించి టోనీ బ్లెయిర్ ఇనిస్టిట్యూట్ తో ఒప్పందం చేసుకున్నాం. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు మేం ఏర్పాటుచేసిన వర్కింగ్ గ్రూపులో చేరి మీవంతు సూచనలు, సలహాలు అందించండి.

**భోగాపురం ఎయిర్ పోర్టుతో అనూహ్య అభివృద్ధి..** ఎపిలో కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ఇన్వెస్టర్స్ ఫ్రెండ్లీ, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాల వల్ల గూగుల్, టిసిఎస్, కాగ్నిజెంట్ వంటి ప్రఖ్యాత సంస్థలు విశాఖకు రాబోతున్నాయి. ఐసిఎఐ అంటే కేవలం బ్యాలెన్స్ షీట్లు సరిచూసే సంస్థ మాత్రమే కాదు, సమసమాజాన్ని నిర్మించే ఒక వేదిక. సిఎలు అంటే కేవలం ఖాతాపుస్తకాలను చూసే ఆడిటర్లు మాత్రమే కాదు, బాధ్యత, జవాబుదారీతనానికి ప్రతిరూపం. బలమైన ఆర్థిక వ్యవస్థ నిర్మాణంలో సిఎలది కీలకపాత్ర. మరో ఏడాదిలో భోగాపురం ఎయిర్ పోర్టు పూర్తవుతుంది, ఆ తర్వాత ఉత్తరాంధ్ర స్వరూపం మారబోతోంది. దీనివల్ల, విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలు అనూహ్యంగా అభివృద్ధి చెందుతాయి. ప్రస్తుత శాసనసభలో 50శాతం మంది కొత్తవారు, మంత్రివర్గంలో కూడా 17మంది కొత్తవారే. ఆంధ్రప్రదేశ్ ను నెం.1గా తీర్చిదిద్దేందుకు మేము సిద్ధంగా ఉన్నాం. రాష్ట్రాభివృద్ధిలో సిఎలు ప్రముఖ పాత్ర పోషించాలి.

IN THE COURT OF THE PRINCIPAL CIVIL JUDGE (JUNIOR DIVISION), KRISHNA, MACHILIPATNAM
E.P. No. 10/2025
IN
O.S. No. 4/2024

Between :-
Seelam Chinna Ranga Rao ... D.Hr
And
Chitturi Arjuna Rao ... J.Dr

To
చిట్టూరి అర్జునరావు
S/o. పూర్ణ చంద్ర రావు
వయస్సు : 56 సం.లు
R/o. D.No. 7/SF, 242, 243-1
వెంకటేశ్వర కాంప్లెక్స్
మున్సిపల్ వార్డు నెం. 7
వార్డు నెం. 2, గొడుగుపేట,
మచిలీపట్నం.

పై నంబరు E.P. No. 10/2025 లో J.Dr అయిన మీకు శ్రీ కోర్టు వారు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను తీసుకోనందున పేపరు ద్వారా నోటీసు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. వాయిదా ది. 15-09-2025న అయి ఉన్నది. సదరు తేదీన ఉదయం గం. 10-30 ని.లకు స్వయంగా గానీ, న్యాయవాది గారి ద్వారా గానీ పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీకు పరోక్షమున విచారించబడునని ఇందు మూలముగా మీకు తెలియ జేయడమైనది.

**వాయిదా : 15-09-2025**
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
ఇట్లు
O.S.A. SIVA KUMAR
ADVOCATE FOR D.Hr
MACHILIPATNAM.
29-8-2025

In the Court of the Hon'ble XIII Additional District And Sessions Cum Motor Accidents Claims Tribunal At Vijayawada
M.V.O.P. No. 161/2024

Between :-
Pallepaga Rohit ... Petitioner
And
Velagalati Mariyadas & Others ... Respondents

To
**Respondent No. 1 :**
Velagalati Mariyadas,
S/o. Hanumantha Rao,
R/o. D/No. 2-14-2,
Bodavada Village,
Verullapadu Mandal,
Verullapadu, Krishna,
Andhra Pradesh - 521170

పై నెంబరు దావాలోని ప్రతివాది అయిన R-1 వారి యొక్క హాజరు నిమిత్తము శ్రీ కోర్టు వారు ఎన్ని పర్యాయములు సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా పై తెల్పిన వారలు పై కోర్టు వారి ఎదుట ది. 08-09-2025 న ఉదయం గం. 10-30 ని.లకు స్వయముగా గాని, న్యాయవాది గారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు ఉన్న యడల తెలుపుకోవలెను. లేని యెడల దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
**Karanam Neelakantam**
న్యాయవాది,
గాంధీనగరం, విజయవాడ - 3.
26-8-2025

## దస్తావేజులు పోయినవి

తెప్పలి రంగమ్మ,భర్త: చలపతిరావు అను నేను నందిగామ డి వి ఆర్ కాలనీ (39-1083) నివాసిని. నేను నా ఇంటికి సంబంధించిన దస్తావేజులు (793/1982) జిరాక్స్ నిమిత్తం నందిగామకు వెళుచుండగా మార్గమధ్యలో పోయినవి. ఇవి దొరికిన వారు క్రింది నెంబర్ కు తెలియజేసిన తగిన పారితోషకం ఇవ్వబడును.

**ఇట్లు : తెప్పలి రంగమ్మ,**
**భర్త : చలపతిరావు,**
**డివిఆర్ కాలనీ,నందిగామ, ఫోన్ 8978716575.**

# రేపటి నుంచి అసెంబ్లీ సమావేశాలు..

- ఉన్నతాధికారులతో స్పీకర్ కీలక సమీక్ష
- కౌన్సిల్ ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి



**హైదరాబాద్,ఆగష్టు 29 (వార్తాప్రభ) :** రేపటి నుంచి అసెంబ్లీ సమావేశాలు జరగనున్న నేపథ్యంలో ఉభయ సభలు సజావుగా జరిగేలా పోలీసు డిపార్ట్ మెంట్ చర్యలు తీసుకోవాలని శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. సభలు జరుగుతున్న సమయంలో ధర్నాలు, ఆందోళనలు జరగకుండా ముందస్తుగానే సమాచారం అందుకుని అడ్డుకోవాలని సూచించారు. తద్వారా సమావేశాలు సజావుగా జరుగుతాయని చెప్పారు. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో సభ నిర్వహణ, భద్రతా ఏర్పాట్లపై శుక్రవారం తన చాంబర్లో పోలీసు, ఇంటెలిజెన్స్ అధికారులతో స్పీకర్ ప్రసాద్కుమార్ సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ మీటింగ్ లో మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రడ్డి, డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాశ్ ముదిరాజ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, పోలీసు, ఇంటెలిజెన్స్ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన గడ్డం ప్రసాద్ కుమార్.. గత సమావేశాలు సజావుగా జరగడానికి సకరించినట్లుగానే ఈ సమావేశాలకు కూడా రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు సహకారం అందించాలన్నారు. సభ్యులు అడిగిన సమాచారాన్ని సాధ్యమైనంత త్వరగా అందించాలని శాఖలకు సంబంధించిన చర్చ జరుగుతున్నప్పుడు సంబంధిత శాఖల అధికారులు అందుబాటులో ఉంటూ మంత్రులకు, సభ్యులకు తగిన సమాచారం అందిస్తూ సహకరించాలన్నారు. వినాయక చవితి ఉత్సవాలు, నిమజ్జనం జరుగుతున్నందున తగు జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు భారీ వర్షాల వల్ల రోడ్లు దెబ్బ తిన్న మార్గాల్లో ట్రాఫిక్ అధికారులు సమన్వయం చేసుకుని సభ్యులు సరైన సమయానికి సభకు చేరుకునే విధంగా సహకరించాలన్నారు. ఈ సందర్భంగా సభ సజావుగా జరగడానికి ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందిస్తామని సీఎస్ కే. రామకృష్ణారావు చెప్పారు. అన్ని శాఖలను సమన్వయం చేస్తూ అవసరమైన అధికారులను అందుబాటులో ఉంచుతామని సభా నిర్వాహణకు ఇబ్బందులు లేకుండా, సజావుగా జరిగే విధంగా ప్రభుత్వం నుంచి పూర్తి స్థాయిలో సహకరం అందిస్తామని తెలిపారు. ఈసందర్భంగా ఎక్సటెన్షన్ పొందిన చీఫ్ సెక్రటరీ కె.రామకృష్ణారావుకు స్పీకర్, చైర్మన్, డిప్యూటీ చైర్మన్ శుభాకాంక్షలు తెలిపారు.

**పెండింగ్ ప్రశ్నలకు వెంటనే సమాధానాలు పంపించాలి: కౌన్సిల్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి**



కౌన్సిల్ చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర శాసన మండలి సమావేశాలు విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమిష్టిగా పని చేయాలన్నారు. అవసరమైన నోడల్ అధికారులను, లైజనింగ్ ఆఫీసర్లను నియమించాలని సూచించారు. పెండింగ్ లో ఉన్న ప్రశ్నలకు వెంటనే సమాధానాలు పంపించాలని సూచించారు. తెలంగాణ పోలీసు దేశంలోనే సమర్ధవంతమైనదని మంచి పేరు ఉన్నదని చెప్పారు. మీ ఆధ్వర్యంలో శాసనమండలి సమావేశాలు సజావుగా జరిగే విధంగా సహకరించాలన్నారు. ఈ మీటింగ్ కు డీఏజీ సెక్రటరీ రఘునందన్ రావు, అడిషనల్ సెక్రటరీ (ఫైనాన్స్) రాయ రవి, డైరెక్టర్ (ప్రోటోకాల్)- శివలింగయ్య, హోం శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ- రవి గుప్తా, రాష్ట్ర డీజీపీ డా.జితేందర్, ఏడీజీ, లా%డ% ఆర్డర్ మహేష్ భగవత్, అడిషనల్ సీపీ (లా & ఆర్డర్)- విక్రమ్ సింగ్ మాన్, సైబరాబాద్, రాచకొండ కమిషనర్లు సుధీర్ బాబు, అవినాష్ మహంతి, ఇంటెలిజెన్స్ ఐజీ- కార్తికేయ, అసెంబ్లీ ఛీఫ్ మార్షల్ కర్ణాకర్, కౌన్సిల్ చీఫ్ మార్షల్ సంజీవ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

## హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో భారీ వర్షం



**హైదరాబాద్,ఆగష్టు 29 (వార్తాప్రభ) :** హైదరాబాద్: నగరంలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. అమీర్‌పేట, బంజారాహిల్స్, మణికొండ, పంజాగుట్ట సికింద్రాబాద్, ఖైరతాబాద్ తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రహదారులపై నీరు నిలిచింది. కార్యాలయాల్లో విధులు ముగించుకొని సాయంత్రం ఇళ్లకు వెళ్లే ఉద్యోగులు, బాటసారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. వాహనదారులు ఫ్లై ఓవర్ల కింద, బస్ స్టాప్‌ల వద్ద తలదాచుకున్నారు.

# ఎట్టకేలకు న్యాయం గెలిచింది.. 'సుప్రీం' తీర్పుపై పెద్దారెడ్డి



**న్యూఢిల్లీ/అనంతపురం,ఆగష్టు 29 (వార్తాప్రభ) :** వైఎస్సార్‌సీపీ నేత, తాడిపత్రిమాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి భారీ ఊరట లభించింది. నియోజకవర్గంలో అనుమతి పెట్టేందుకు ఆయనకు ఎట్టకేలకు లైన్ క్లియర్ అయ్యింది. పెద్దారెడ్డి తాడిపత్రి నియోజకవర్గంలోకి నిరభ్యంతరంగా వెళ్లొచ్చని సుప్రీం కోర్టు శుక్రవారం స్పష్టం చేసింది. ఈ క్రమంలో ఏపీ హైకోర్టు డివిజన్ బెంచ్ ఇచ్చిన ఆదేశాలపై స్టే విధించింది.తాడిపత్రిలోకి తనను అనుమతించడం లేదంటూ కేతిరెడ్డి పెద్దారెడ్డి సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. తన సొంత నియోజకవర్గంలోకి అనుమతించకుండా టీడీపీ ప్రభుత్వం అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందంటూ పిటిషన్‌లో పేర్కొన్నారాయన. ఈ పిటిషన్‌ను విచారించిన సర్వోన్నత న్యాయస్థానం.. "మీ నియోజకవర్గంలోకి వెళ్లకుండా మిమ్మల్ని ఎవరు ఆపుతారు?" అంటూ పెద్దారెడ్డిని ప్రశ్నించింది. హైకోర్టు ఆదేశాలపై స్టే విధిస్తూ.. తాడిపత్రి వెళ్లేందుకు పెద్దారెడ్డికి అవసరమైన భద్రత కల్పించాలని పోలీసులను కోర్టు ఆదేశించింది. ఒకవేళ అవసరమైతే ప్రైవేట్ సెక్యూరిటీ కూడా పెట్టుకోవచ్చని పెద్దారెడ్డికి కోర్టు సూచించింది. ఈ క్రమంలో.. పోలీసు సెక్యూరిటీ అవసరమైన ఖర్చు భరించేందుకు పెద్దారెడ్డి తరపు న్యాయవాదులు అంగీకరించారు. 14 నెలలుగా దూరం ఏపీలో కిందటి ఏడాది అసెంబ్లీ ఎన్నికల వేళ.. తాడిపత్రిలో తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి.

**పెద్దారెడ్డి రియాక్షన్..** సుప్రీం కోర్టు తీర్పుపై కేతిరెడ్డి పెద్దారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. "నేను తాడిపత్రి వెళ్లేందుకు సుప్రీంకోర్టు అనుమతి ఇచ్చింది. పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. సుప్రీంకోర్టులో న్యాయం గెలిచింది. సుప్రీంకోర్టు తీర్పు కాపీలను ఎస్పీ కి అందజేస్తా.. త్వరలో తాడిపత్రి వెళ్తాను. తాడిపత్రి నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటా.. సేవ చేస్తా. సుప్రీంకోర్టు నిబంధనల మేరకు పోలీసులకు సహకరిస్తాను అని అన్నారాయన.

## గూడూరు లో స్మార్ట్ కార్డుల పంపిణీ



**పెడన,ఆగష్టు 29 (వార్తాప్రభ) :** పెడన నియోజకవర్గం గూడూరు మండలం గూడూరు పంచాయతీలో పెడన నియోజకవర్గం శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ సూచనలతో డిసీ చైర్మన్ పోతన స్వామి ఆధ్వర్యంలో పంచాయతీ పరిధిలో క్యూఆర్ కోడ్ రేషన్ కార్డులు శుక్రవారం పంపిణీ చేశారు. ఆధునిక సంకేతక కు ఆర్ కోడ్ వినియోగించుకోవచ్చని సూచించారు ఈ రేషన్ కార్డ్ పంపిణి కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి ఎన్ ఏ బేగ్ పంచాయితీ మాజీ సర్పంచ్ పోతన రామోజీ కూటమి నాయకులు బాసంశెట్టి విజయ్ బచ్చుల రామాంజనేయులు రాసంశెట్టి దుర్గారావు బచ్చుల శ్రీనివాసరావు, నిడుమోలు ఆంజనేయులు సాతా కుమారస్వామి దొక్కు బాబు రావు, నలిగిలి కిరణ్ వీఆర్వోలు కరీముల్లా అంజిబాబు, సచివాలయ సిబ్బంది గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది

## లివర్ వ్యాధిగ్రస్తురాలికి సుఖీభవ ఫౌండేషన్ ఆర్థిక సాయం



**పెడన,ఆగష్టు 29 (వార్తాప్రభ) :** లివర్ సంబంధిత వ్యాధితో గత ఆరు నెలలుగా ఇబ్బందులు పడుతూ తన వైద్య ఖర్చులకు కూడా స్తోమత లేదని తెలుసుకుని సుఖీభవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆ సంస్థ చైర్మన్ అద్దంకి నాగ శంకర్ ఆధ్వర్యంలో ప్రముఖ వ్యాపారవేత్త పడమట సాగర్ సహకారంతో కొంత ఆగదును ఆర్థిక సహాయం కింద అందించామన్నారు. ఈ మేరకుగుడ్లవల్లేరు మండలం గాదెపూడి గ్రామస్థురాలు మా గుళ్ళ లక్ష్మి అనే లివర్ వ్యాధి గ్రస్తురాలకి ఆర్థిక సహాయం గా 5వేలు రూపాయలు నగదును అందించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ చైర్మన్ నాగ శంకర్ మాట్లాడుతూ సుఖీభవ ఫౌండేషన్ ఏర్పడినాటి నుండి అనేకమంది దాతల సహకారంతో ఎన్నో సేవ కార్యక్రమాలు నిర్వహించామన్నారు. పేదవారికి ఆకలి తీర్చే కార్యక్రమాలు వివిధ రకాల వ్యాధులతో బాధపడుతూ వైద్యానికి స్తోమత లేని వారికి నగదు సహాయాలు ఇలా అనేక కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఈ ఫౌండేషన్కు పెడన ప్రెస్ క్లబ్ సభ్యుల సహాయ సహకారాలకు ఉన్నందువల్ల దినదిన ప్రవర్త మానంగా ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు వ్యాపారవేత్త పడమట సాగర్ తదితరులు ఉన్నారు.

## వినాయక నవరాత్రుల పూజలలో జిల్లా టిడిపి ఆర్గనైజింగ్ కార్యదర్శి

● తుమ్మలపల్లి అనిల్ కుటుంబ సభ్యులు



**విస్సన్నపేట,ఆగష్టు 29 (వార్తాప్రభ) :** స్థానిక సి ఎస్ ఆర్ టవర్స్ నందు ఎన్టీఆర్ జిల్లా తెలుగుయువత కార్యనిర్వహక కార్యదర్శి తుమ్మలపల్లి అనిల్ దంపతులు భక్తిశ్రద్ధలతో విఘ్నరాజైన వినాయకుడికి ప్రత్యేక పూజలునిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ పరిపాలనలో ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు సారధ్యంలో గణనాథుని ఆశీస్సులతో మరింత ఆయురారోగ్యాలతో ఆనందోత్సవాలతో ఉండాలని కోరుకుంటున్నామన్నారు. రాబోయే మండల ప్రజా పరిషత్ జడ్పిటిసి ఎన్నికలలో ఉచిత బస్సు సౌకర్యంతో రాజకీయాలతో సంబంధం లేకుండా తెలుగింటి ఆడపడుచులందరూ కూటమి అభ్యర్థులకే పట్టం కడతారన్నారు .

## తిరువూరు మండల వ్యవసాయ శాఖ కార్యాలయం ముందర సిపిఐ ఆందోళన..




**తిరువూరు,ఆగష్టు 29 (వార్తాప్రభ) :** సిపిఐ నాయకులు కృష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో యూరియా కొరత ఎక్కువగా ఉన్నది ఇంతకుముందు ప్రైవేట్ వ్యాపారస్తుల దగ్గర రూప ఎక్కువైనా దొరికేది ఇప్పుడు సొసైటీల వద్ద లేదు ప్రవేట్ వ్యాపారస్తులు వద్ద లేదు లేని కారణంగా రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు ఎక్కడైనా యూరియా దొరుకుతుంది అంటే ప్రభుత్వం ఆ రైతు పొలానికి సంబంధించిన పట్టాదార్ పాస్ పుస్తకం ఆధార్ కార్డు బ్యాంకు ఎకౌంటు జిరాక్స్ కాపీలు అడుగుతున్నారు అటువంటి ఏమీ లేకుండా ప్రతి రైతుకి యూరియా కట్టలు అందించాలి రైతులకు సరిపడా యూరియా, డిఏపిలను అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది పట్టాదారు పాస్ పుస్తకాలు నిబంధనం లేకుండా రైతులకు ఆధార్ ఆధారంగానే యూరియా ఇవ్వాలని సిపిఐ నాయకులు డిమాండ్..

## తెలుగు భాషా దినోత్సవం



**తిరువూరు,ఆగష్టు 29 (వార్తాప్రభ) :** తిరువూరు పట్టణంలో ఉన్న సిద్ధార్థ స్కూల్లో తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తిరువూరు మండల తెలుగు సాహితీ సమితి అధ్యక్షులు పెద్దలు తోట ఉమామహేశ్వర రావు విచ్చేసి తెలుగు భాష గొప్పతనాన్ని మరియు గిడుగు రామ్మూర్తి గారి జీవిత విశేషాలను విద్యార్థులకు తెలియజేశారు. అనంతరం స్కూల్ కరస్పాండెంట్ ఉప్పలపాటి చక్రపాణి మరియు ఉపాధ్యాయ బృందం తోట ఉమామహేశ్వర రావు ను ఘనంగా సన్మానించారు.

# తెలుగు భాషా వికాసంలో యువత పాత్ర కీలకం






**గుంటూరు,ఆగష్టు 29 (వార్తాప్రభ) :** స్థానిక తెల్లాకుల జాలయ్య పోలిశెట్టి సోమసుందరం కళాశాల తెలుగు విభాగం వారి ఆధ్వర్యంలో ఈరోజు గిడుగు వెంకట రామ్మూర్తి జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి వి హెచ్ కామేశ్వర శాస్త్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ కవితా రచయిత్రి డాక్టర్ మైలవరపు లలిత కుమారి ముఖ్య వక్త గా విచ్చేశారు కార్యక్రమం లో వీరు మాట్లాడుతూ ప్రాచీన కవులనుండి ఆధునిక కవుల వరకు తెలుగు భాషవికాసంలో ప్రముఖ కృషి చేశారని. పొరుగు దేశాల కవులు మెచ్చుకున్న చక్కని భాష మన తెలుగని, అందలం ఎక్కిన భాషను సామాన్యుని కి చేరవేసిన వ్యక్తి, వ్యవహారిక భాషా ఉద్యమరూప శిల్పి గిడుగు వెంకట రామ్మూర్తి అని చెప్పారు. తెలుగు భాషలో వున్న నుడికారాలు, మమ కారాలు మరే భాషలో లేవని, మాతృ భాషా చరిత్రను, వైభావాన్ని గూర్చి వివరించారు. ఈరోజులలో ఉద్యోగాలకోసం పర భాషను చదువుకోవడం ఎటువంటి పొరపాటు లేదని, ఐతే మాతృభాషని మరచిపోవడం చాలా పొరపాటని చెప్పారు. ఈరోజు లలో సాంకేతిక సహాయం తో భాష ను అభివృద్ధి చేసే బాధ్యత యువత పైన ఉందని పేర్కొన్నారు. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా కళాశాల విద్యార్థులకు నిర్వహించిన కవితల పోటీలలో విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్ ఏ భానుమురళి, తెలుగు శాఖాదిపతి డాక్టర్ జె వి సుధీర్ కుమార్, ఇంటర్ కళాశాల ఇంచార్జ్ జి సురేష్ కుమార్, బోటనీ అధ్యాపకులు చంద్రిక మరియు విద్యార్థులు పాల్గొన్నారు. చక్కని కార్యక్రమం ఏర్పాటు చేసిన తెలుగు విభాగం వారిని కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండంట్ కె వి బ్రహ్మం అభినందనలు తెలియచేశారు.

# తెలుగు వాడుక భాష ఉద్యమ పితామహుడు గిడుగు వెంకటరామమూర్తి






**విస్సన్నపేట,ఆగష్టు 29 (వార్తాప్రభ) :** స్థానిక శ్రీ సిద్ధార్థ విద్యాసంస్థలలో తెలుగు భాషా దినోత్సవం( గిడుగు వెంకట రామమూర్తి జయంతి) ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాలుగవ తరగతి చదువుకునే భూక్య దీపక్ నాయక్ పేరు కలిగిన విద్యార్థి గిడుగు వెంకట రామమూర్తి వేషధరణలో ఇమిడిపోవడం గిడుగు వెంకట రామమూర్తి 18 63 ఆగష్టు 29న జన్మించారని తెలుగు వాడుక భాష ఉద్యమ పితామహుడుగా గ్రాంధిక భాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుక భాషలోకి తీసుకువచ్చి తెలుగు భాష అందాలను మనకందించారని పాత్రలో లీనమై తెలియజెప్పడం అందరినీ ఆకర్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ సిద్ధార్థ విద్యాసంస్థల అధినేత మేడా మోహనరావు అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఆనాడు వ్యవహారిక భాషా ఉద్యమానికి మూలపురుషుడు బహు భాషా శాస్త్రవేత్త సంఘసంస్కర్త శిష్ట జన వ్యవహారిక భాషను గ్రంథ రచనకు స్వీకరింపజేయడానికి చిత్తశుద్ధితో కృషి చేసిన అచ్చ తెలుగు చిచ్చరపిడుగు మన గిడుగు రామమూర్తి అని ఆయన ఉద్యమం వలన పరిమితమైన చదువు వ్యవహారిక భాషలో అందరికీ అందుబాటులోకి వచ్చింది అన్నారు. పండితులకే పరిమితమైన సాహిత్య సృష్టి సృజనాత్మక శక్తి గా ఉన్న తెలుగు భాష చదువు అనేది ప్రతి ఒక్కరికి మరపురాని మరువలేని మహోన్నతమైన వరంగా మన అందరికీ అందించారని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో సంస్థ డైరెక్టర్లు శ్రీహర్ష, దీప్తి, ప్రిన్సిపాల్ వి రమణ కుమార్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# డీఎస్సీలో అక్కిరెడ్డిగూడెం విద్యార్థిని రాగ సుధా కి 3 ఉద్యోగాలు



**నూజివీడు/ముసునూరు,ఆగష్టు 29 (వార్తాప్రభ) :** డీఎస్సీ2025 లో మొదటి ప్రయత్నంలోనే 3 ఉద్యోగాల కు ఎంపికైన సంఘటన ముసునూరు మండలం అక్కిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన ఒక విద్యార్థిని సాధించింది. ఆ గ్రామానికి చెందిన బొప్పూడి నాగేశ్వరరావు పెద్ద కుమార్తె బొప్పూడి రాగ సుధ స్కూల్ అసిస్టెంట్ హిందీ లో 82.28 మార్కులు సాధించి 5 వ ర్యాంక్, పి.జి.టి లో 78.5 మార్కుల తో 6 వ ర్యాంక్, టి .జి .టి 82.28 మార్కులతో 9వ ర్యాంక్ సాధించింది. రాగ సుధ తండ్రి వ్యవసాయ కూలీగా పనిచేస్తున్నారు. ఆమె విజయం వెనుక తమ తల్లిదండ్రులు, వివాహ అనంతరం భర్త సహకారం మరువలేనిదన్నారు. ఇంటి పనులు, పిల్లలను ఆయన చూసుకుంటూ తమకు చదువుకోడానికి సమయాన్ని కల్పించారని పేర్కొన్నారు. తమది మధ్యతరగతి కుటుంబం కారణంగా స్థిరాస్తులు పెద్దగా లేకపోవడం వల్ల, రాగ సుధా తండ్రి పిల్లలను బాగా చదివించే ఆర్థిక స్తోమత లేకపోవడంతో ఆమె ఇంటర్మీడియట్ చదివిన తర్వాత డిగ్రీ దూరవిద్య ద్వారా పూర్తి చేశారు. తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల మండలం పోతవరం గ్రామానికి చెందిన కరప రవితో ఆమెకి వివాహమైంది. భర్త రవి సహకారంతో అనంతరం హిందీ భాషా ప్రవీణ కోర్సులు పూర్తి చేసి అప్పుడు రాసిన ఎల్పీ సెట్ లో ప్రథమ ర్యాంకు లభించినట్లు పేర్కొన్నారు. దీంతో తమపై తమకు ఉద్యోగం సాధిస్తానని నమ్మకం కలిగిందన్నారు. ఎం.ఏ. హిందీ, హిందీ స్పెషల్ బిఏ, కూడా పూర్తి చేశారు. విజయనగరం జిల్లా సాయి డీఎస్సీ కోచింగ్ సెంటర్ నందు 2022లో టెట్ కోచింగ్ తీసుకుని మంచి మార్కులు సాధించారు. 2024 ఫిబ్రవరిలో జరిగిన టెట్లో రాష్ట్రస్థాయిలో 4 ర్యాంక్ సాధించారు. 2024 జులై లో జరిగిన టెట్ లో ఉత్తమ ర్యాంకు సాధించారు. తమకున్న ఇద్దరు చిన్నపిల్లలను ఇంటి వద్ద వదిలిపెట్టి డీఎస్సీ శిక్షణ కూడా సాయి కోచింగ్ సెంటర్ లోనే తీసుకున్నాను అన్నారు. ప్రతిరోజు 14 గంటలు చదువుకున్నాను అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదువుకి పేదరికం అడ్డు కాదన్నారు. దృఢ సంకల్పం ఉంటే ఏదైనా సాధ్యమేనన్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, గ్రామంలోని పలువురు ప్రముఖులు ఆమెను అభినందించారు.

# న్యాయవాదిపై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించండి

● నందిగామ బార్ అసోసియేషన్

**నందిగామ,ఆగష్టు 29 (వార్తాప్రభ) :** బాపట్ల న్యాయవాది టి. విజయ్ కుమార్ పై దాడి చేసి, అవమానకరముగా మాట్లాడిన బాపట్ల టౌన్ సిఐ, మరియు ఎస్సై పై చట్టపరమైన తీసుకోవాలని, న్యాయవాదుల రక్షణ కొరకు, అడ్వకేట్ ప్రొటెక్ట్ యాక్ట్ చట్టాన్ని తీసుకురావాలని కోరుతూ నందిగామ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అద్దంకి మణిబాబు ఆధ్వర్యంలో న్యాయవాదులు శుక్రవారం విధులు బహిష్కరించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ న్యాయ వ్యవస్థకు వారధిలా పనిచేసే న్యాయవాదులపై ఇటువంటి దాడులు జరగటం చాలా హేయమైన చర్య అని, ఎంతో పవిత్రమైన న్యాయవాది వృత్తి చేస్తున్న న్యాయవాదుల పట్ల పోలీసు వారు ఇంతటి అమానుషమైన చర్యలకు పాల్పడటం చాలా దారుణమని, న్యాయవాదులపై ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం గట్టి భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నందిగామ బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు వరదబోయిన విజయకుమార్, బార్ ట్రెజరర్ మాదుగుల స్టాలిన్ బాబు,



సీనియర్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ చావలి సాంబశివరావు, బార్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ తాడేపల్లి కాంతారావు, వేల్పుల కిషోర్, గారెల్లి అరుణ్ కుమార్, కన్నె కంటి జీవరత్నం, బండి మల్లికార్జునరావు, మట్ట ప్రసాద్, యర్రంరెడ్డి బాబురావు, దాసరి వెంకట్రావు, చాపల శివరామకృష్ణ, పెసరమిల్లి సురేష్, జిల్లేపల్లి రంగారావు, బొబ్బిళ్ళపాటి భాస్కరరావు, కొమ్మినేని మౌళేశ్వరరావు, యరగొర్ల రామారావు, కొనకంచి శ్రీనివాసరావు, బెజవాడ గోపి, నంద్రు గంగాధర్, గుడిసె సుమన్, వేల్పుల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా దర్బార్ కు అనూహ్య స్పందన

● ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం ● ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ,ఆగష్టు 29 (వార్తాప్రభ) :** స్థానిక కాకాని నగర్లోని తన కార్యాలయంలో శుక్రవారం ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రజా దర్బారును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి,నందిగామ మండల ఎమ్మార్వో, మున్సిపల్ కమిషనర్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ప్రజలు నేరుగా తమ వినతులు, సమస్యలు, అభ్యర్ధనలను ప్రభుత్వ విప్, ఎమ్మెల్యేకి తెలియజేసి పరిష్కారం కోరగా వెంటనే స్పందించి ప్రతి సమస్యను తక్షణమే నమోదు చేయించి, సంబంధిత అధికారులకు సౌమ్య సూచనలు జారీ చేశారు. ప్రజల ఇబ్బందులను వాయిదా వేయకుండా పరిష్కరించాల్సిందిగా ఏం ఎల్ ఏ ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం లక్ష్యం ప్రజల వద్దకే పాలన చేరేలా చూడడమేనని ఇకపై ప్రజలు ఎటువంటి సమస్యలతో ఇబ్బంది పడకుండా ప్రజా దర్బారుల ద్వారా పరిష్కారం అందజేస్తామని హామీ ఇచ్చారు. ప్రజల అంచనాలను నెరవేర్చడంలో తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు. ప్రజా దర్బారులో స్థానికులు తమ గృహ, విద్యుత్, రోడ్లు, పెన్షన్లు, వైద్య సేవలు వంటి వివిధ సమస్యలను వివరించారు. వాటిపై స్పందించిన అధికారులకు ఎమ్మెల్యే గారు సకాలంలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పట్టణ ప్రజలు తమ సమస్యలు నేరుగా వినిపించి పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవడాన్ని హర్షించారు.

# అగ్ని ప్రమాద బాధితులకు రెడ్ క్రాస్ సాయం

**గుడివాడ,ఆగష్టు 29 (వార్తాప్రభ) :** గూడూరు మండలం శారదాయ పేట గ్రామంలో గ్యాస్ లీక్ వల్ల అగ్ని ప్రమాదం జరిగి సర్వం కోల్పోయిన బాధితురాలు జొన్నల వరలక్ష్మి కుటుంబానికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కృష్ణా జిల్లా శాఖ తరపున జిల్లా సెక్రటరీ శంకర్ నాథ్ భవిరి కోశాధికారి కొండపల్లి రాంబాలాజీ లు వంట పాత్రలు మరియు తాత్కాలిక నివాసానికి టార్పాలిన్ శుక్రవారం ఉదయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆర్డినేటర్ హరికృష్ణ, గ్రామీణ వైద్యులు మోహన్ త్రినాథ్, స్థానిక పెద్దలు హాజరై రెడ్ క్రాస్ సంస్థ సేవా కార్యక్రమాల్ని అభినందించారు.




## ఉన్నత పాఠశాలలో ఘనంగా తెలుగు భాషా ,జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు







**కర్నూలు,ఆగష్టు 29 (వార్తాప్రభ) :** నందవరం మండల పరిధిలోని నాగలదిన్నె ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అద్దేపల్లి జాన్సన్, బాలసాహిత్యవేత్త డా. గద్వాల సోమన్న ఆధ్వర్యంలో తెలుగు భాషా ,జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బాలబంధు గద్వాల సోమన్న విరచిత "వేకువ చుక్క" హెచ్. యం చేతుల మీదుగా, ఉపాధ్యాయులు, విద్యార్థుల సమక్షంలో పుస్తకావిష్కరణ గావించారు. తదుపరి గిడుగు రామమూర్తి,మేజర్ ధ్యాన్ చంద్ ల సేవలు గురించి హెచ్.యం, ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. అనంతరం గౌరవ సూచికంగా ఉపాధ్యాయులకు సన్మానం. చేశారు. ఇందులో కీలక పాత్ర వహించిన బహు గ్రంథకర్త,ప్రముఖ కవి,గణితోపాధ్యాయుడు గద్వాల సోమన్న అనతి కాల వ్యవధిలో 78 పుస్తకాలు వ్రాసి, ముద్రించి తెలుగు భాషకు చేసిన విశేష కృషిని గొనియాడారు.

## ఘనంగా తెలుగు భాషాదినోత్సవం క్రీడల దినోత్సవం.. గ్రామం లో ర్యాలీ





**పెనుగంచిప్రోలు,ఆగష్టు 29 (వార్తాప్రభ) :** తెలుగు భాష అభివృద్ధి కోసం పలువురు మహాకవులు రచయితలు చేసిన సేవలు అభినందనీయమని స్వామి పుల్లయ్య మెమోరియల్ ఉన్నత పాఠశాల హెచ్ ఎం. నక్కా బాబురావు అన్నారు. హాకీ వంటి క్రీడలలో అత్యుత్తమ ప్రతిభ చూపిన మేజర్ ధ్యాన్ చంద్ వంటి క్రీడాకారులు చేసిన సేవలను తలచుకొన్నారు. శుక్రవారం హెచ్ యం. ఆధ్వర్యంలో పాఠశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం నిర్వహించడమే కాక క్రీడల దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. పిల్లలతో ప్లేకార్డులపై నినాదాలు రాయించి, గ్రామంలోని ప్రధాన రహదారి మీదుగా ర్యాలీ నిర్వహించారు. చదువులో, వక్తృత్వ ,వ్యాసరచన పోటీలలో , ఆటలలో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వేగినేటి వెంకటరమణ, రాఘవ, నల్లూరి పద్మ, పాకలపాటి ఉష, ఎం స్వాతి శిల్ప, స్వాతి, జ్యోతి, భారతి, స్వర్ణలత,గాయత్రి తదితరులు పాల్గొన్నారు. అలాగే కె వి ఆర్ పాఠశాల లో కుడా హెచ్ యం. జలజ ఆధ్వర్యంలో ఇదే కార్యక్రమంనిర్వహించడం జరిగింది..

## రైతులకు తప్పని యూరియా కష్టాలు

● అన్నం పెట్టే అన్నదాతకు అగచాట్లు

● రైతుకు వీడని యూరియా కష్టాలు....




**పెనుగంచిప్రోలు,ఆగష్టు 29 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు లో శుక్రవారం ఉదయానే యూరియా కోసం బార్లు తీరిన రైతన్న లు... పెనుగంచిప్రోలు గ్రామంలోని మన గ్రోమోర్ వద్ద బారులు తీరి యూరియా కోసం రైతులు పడిగాపులు పడుతున్నారు, స్టాక్ ఉన్నంతవరకు ప్రతి రైతుకు మూడు కట్టలు ఇస్తామనీ అధికారులు అంటున్నారు.

## వరదలో చిక్కుకున్న యువకులను కాపాడిన ఎస్సై అర్జున్



**పెనుగంచిప్రోలు, ఆగష్టు 29 (వార్తాప్రభ) :** మున్నేరులో వరద ఉధృతికి బైక్ తో సహా కొట్టుకుపోయిన ఇద్దరు యువకులను పోలీసులు స్థానికుల సహాయంతో రక్షించారు. పెనుగంచిప్రోలు మున్నేరు బ్రిడ్జిపై వెళ్తున్న ఇద్దరు యువకులు ప్రమాదవశాత్తు బైక్ తో సహ నదిలో పడిపోయారు. అటుగా వెళ్తున్న స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు రోప్ సహాయంతో వారిని సురక్షితంగా ఒడ్డుకు చేర్చారు. వరద ఉధృతికి ద్విచక్ర వాహనం కొట్టుకుపోయింది.

## శ్రీ సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా వినాయక ఉత్సవాలు



**శేరిలింగంపల్లి,ఆగస్టు 29 (వార్తాప్రభ):**వినాయక ఉత్సవాలను శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని మియాపూర్ డివిజన్ పరిధిలోని జె.పి నగర్ లో శ్రీ సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.గణేష్ ఉత్సవాలు బుధవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. వివిధ రూపాల్లో గణనాథుడు మండపాల్లో కొలువుదీరాడు.ఊరూవాడా గణేశ్ మహారాజాకి జై.. గణపతి బొప్పమోరియా అంటూ.. వినాయకుడి నామస్మరణతో హోరెత్తాయి.మండపాలను పూలు,రంగురంగుల విద్యుత్ దీపాలతో అందంగా ముస్తాబు చేశారు.భక్తులు నైవేద్యాలు సమర్పించి పార్వతీ తనయుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీ సిద్ధి వినాయక యూత్ అసోసియేషన్ సభ్యులు శివకుమార్,జితేందర్,శివరాం నాయుడు,వినోద్ యాదవ్,కోటేశ్వర్,సాయి కిరణ్,బాలు గౌడ్,శైలేష్,అమర్ తదితరులు పాల్గొన్నారు

## కాపు కుటుంబం పై రాళ్ళ దాడి జరిపిన నిందుతులను అరెస్ట్ చేయాలి

### ఏలూరు డి యస్ పి శ్రవణ్ కుమార్ ని కలసిన రాష్ట్ర కాపు జేఏసీ అధ్యక్షులు చందు జనార్ధన్



**ఏలూరు, ఆగస్టు 29 :ఆగస్టు 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కైకలూరు కాపు కుటుంబం పై దాడీ జరిపిన నిందుతులను వెంటనే అరెస్ట్ చేయాలనీ రాష్ట్ర కాపు జేఏసీ అధ్యక్షులు చందు జనార్దన్ డిమాండ్ చేసారు. శుక్రవారం ఏలూరు డి యస్ పి శ్రవణ్ కుమార్ ను కలసిన జేఏసీ ప్రతినిధి బృందం. ఏలూరు నుండి కైకలూర్ మార్గమధ్యం లో ఏ వీ శ్రీనివాస్ తనయుడు వెంకట రాజేష్ పై జరిగిన రాళ్ల దాడి పై సమగ్ర విచారణ జరిపించి నేరస్థులను అరెస్ట్ చేయాలనీ డి ఎస్ పి శ్రవణ్ కుమార్ ను వారు కోరారు.జేఏసీ అధ్యక్షులు చందు జనార్దన్ వెంట జేఏసీ నాయకులు ఆకుల శ్రీనివాస్, మార్కండేయలు,రాజనాల రామ్ మోహన రావు పాల్గొన్నారు.

## చెన్నై ప్రిలిమ్స్ ప్రైవేట్ క్యాటగిరిలో లుంబిని విద్యార్థి ఎంపిక

### హర్షం వ్యక్తం చేస్తున్న చేజర్ల లుంబిని విద్యాలయ యాజమాన్యం



**చేజర్ల ఆగస్టు 29 (వార్తాప్రభ)** సైంటిస్ట్ ఇండియా 11వ ఎడిషన్ కి చేజర్ల మండలంలోని ఓ ప్రైవేట్ పాఠశాల అయిన లుంబిని విద్యాలయం కు చెందిన 9వ తరగతి చదువుతున్న విద్యార్థి గాడి చరణ్ చెన్నై లో నిర్వహించిన ప్రిలిమ్స్ ప్రైవేట్ కేటగిరి నందు ఎంపిక కావడం జరిగింది.ఈ సందర్భంగా ఆ పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేసి ఆ విద్యార్థికి విద్యార్థి తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం మాట్లాడుతూ జాతీయస్థాయిలో మాకు గుర్తింపు రావడం చాలా గర్వకారణమని ఇది మా విద్యార్థుల ఘనతగా మేము భావిస్తున్నామని భవిష్యత్తులో విద్యార్థులు మరింత ముందుకు వెళ్లి ఎన్నో అవార్డుల సొంతం చేసుకోవాలని ఆ దిశగా మేము బోధన పద్ధతులను మరింతగా పటిష్ట ప్రతిభ చూపిస్తామని వారు పేర్కొన్నారు.

## క్రీడాజ్యోతి ర్యాలీలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)

**జగ్గయ్యపేట ఆగస్టు 29 (వార్తప్రభ)**అంతర్జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా చిల్లకల్లు గ్రామంలో జిల్లాపరిషత్ స్కూల్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రీడాజ్యోతి ర్యాలీలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ"క్రీడలు మానవ జీవితంలో అంతర్భాగమని, అవి శారీరక దృఢత్వం మాత్రమే కాకుండా మానసిక చురుకుదనం, క్రమశిక్షణ, బృంద స్ఫూర్తిని పెంపొందిస్తాయని" అన్నారు. యువత క్రీడల పట్ల మరింత ఆసక్తి కనబరిచి, రాష్ట్రం మరియు దేశానికి కీర్తి తీసుకురావాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం క్రీడా రంగానికి మరిన్ని ప్రోత్సాహక పథకాలను అందిస్తూ, గ్రామీణ స్థాయి క్రీడాకారులు కూడా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు అనువైన వాతావరణం కల్పిస్తుందని తెలిపారు.అదే విధంగా గ్రామ స్థాయిలో నిర్వహించే ఇలాంటి క్రీడా కార్యక్రమాలు ప్రతిభావంతులను వెలికితీసి, వారికి ఉన్న అవకాశాలను మరింత విస్తృతం చేస్తాయని అభిప్రాయపడ్డారు

# మౌలిక వసతుల కల్పన ధ్యేయం!!

● ప్రజా పాలనలో ప్రజల అవసరాలు తీరుస్తాం ● సంక్షేమం పారదర్శకంగా అమలు చేస్తాము ఎకరంలో ఒకే చోట హోల్ సేల్ ఫ్రూట్ షాప్స్ ● రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్





**పెద్దపల్లి/ గోదావరిఖని: ఆగస్టు 29 (వార్తాప్రభ ప్రతినిధి)**మౌలిక వసతుల కల్పన ధ్యేయం అని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోని వివిధ ప్రాంతాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు ఎమ్మెల్యే. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....... ప్రజా పాలనలో ప్రజల అవసరాలు తీర్చే క్రమంలో ఎక్కడ కాంప్రమైజ్ కావడం లేదని తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, సిసి రోడ్లు, డాంబర్ రోడ్లు, లైటింగ్ సిస్టం, ఎకరంలో ఒకే చోట హోల్ సేల్ ఫ్రూట్ షాప్స్ నిర్మాణం చేపడుతున్నామని అన్నారు. అత్యంత పారదర్శకంగా ప్రజలకు, లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం నగర పాలక సంస్థ ఫుల్ అడిషనల్ ఇంచార్జి కమిషనర్ అరుణశ్రీ, సంబంధిత శాఖల అధికారులు, మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సీఎం హోదా మరిచి మాట్లాడుతున్న రేవంత్!!

● కాళేశ్వరం రైతాంగ జీవనాధారం ● నాడు 365 రోజులు కళకళలాడిన గోదావరి నది ● ఆలోచన ఉంటే తెలంగాణ ప్రయోజనాలు కాపాడు ● బూతు పురాణంతో శాశ్వత అధికారంలో ఉండలేవు ● 250 కోట్లతో ప్రాజెక్టు రిపేరు చేయించాలి ● ఆత్మహత్య చేసుకుంటున్న రైతులకు భరోసా కల్పించు ● బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి



**పెద్దపల్లి/ గోదావరిఖని: ఆగస్టు 29 (వార్తాప్రభ ప్రతినిధి)**సీఎం హోదా మరిచి మాట్లాడుతున్న రేవంత్ రెడ్డిని చూస్తుంటే ప్రజలు అసహ్యించుకుంటున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యాల్ల హరీష్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రైవేటు కమ్యూనిటీ హాలులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీష్ రెడ్డి గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎల్లంపల్లి ప్రాజెక్టు సందర్శన, గోదావరి నది పరివాహక ప్రాంత ఏరియల్ సర్వేపై ఘాటు విమర్శలు చేశారు. నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ కట్టిన కాళేశ్వరం రైతాంగ జీవనాధారంగా ఉండేదని అన్నారు. నాడు 365 రోజులు గోదావరినది కళకళలాడినది అని అన్నారు. అసత్యపు ప్రచారంతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికీ అదే ధోరణితో గోదావరి నదిని ఎండబెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక ముఖ్యమంత్రిగా ఆలోచన ఉంటే తెలంగాణ ప్రయోజనాలు కాపాడు అని సీఎం రేవంత్ రెడ్డికి మీడియా సాక్షిగా సవాలు విసిరారు. బూతు పురాణంతో శాశ్వత అధికారంలో ఉండలేవు అని హెచ్చరించారు. వరదలు వచ్చి నీట మునిగిన ప్రాంతాలను పరిశీలించకుండా, వారికి భరోసా ఇవ్వకుండా స్థానిక ఎమ్మెల్యేతో కలిసి గోదావరి నదిలో పసుపు, కుంకుమ, పూలు వదిలి ప్రత్యేక పూజలు సమర్పించడం సిగ్గుచేటని అన్నారు. ముఖ్యమంత్రికి మంత్రులకు తుమ్మిన , దగ్గిన హెలికాప్టర్లో పర్యటన చేయడం అలవాటుగా మారి ప్రజాధనాన్ని వృధా చేస్తున్నారని విమర్శించారు. 250 కోట్లతో ప్రాజెక్టు రిపేరు చేయించాలి అని రివర్స్ పంపింగ్ మొదలుపెట్టి డ్యాములన్నీ నింపాలి అని డిమాండ్ చేశారు. ఆత్మహత్య చేసుకుంటున్న రైతులకు భరోసా కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ మీడియా సమావేశంలో ఐత శివకుమార్, తస్లీమ్ భాను- జహీద్ పాషా, కృష్ణస్వామి, వంశీకృష్ణ, చంద్రమౌళి, పరుశ స్వాతి, మేకల రామస్వామి, బోట్ల పోషం, అల్లి గణేష్, పొన్నం రాజయ్య, కొండ సురేష్, గొర్రె నర్సింగ్, గొర్రె శంకర్, ములుగురి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# సికింద్రాబాద్ నుంచి 4 లైన్ల అంతర్రాష్ట్ర రైలు మార్గం

● తెలంగాణ అభివృద్ధిలో గేమ్ ఛేంజర్! ● ఆమోదం తెలిపిన కేంద్ర ప్రభుత్వం ● 173 కి.మీ. ప్రాజెక్టు రూ.5,102 కోట్ల వ్యయం ● తెలంగాణలో తొలి అంతర్రాష్ట్ర మల్టీ ట్రాకింగ్ ప్రాజెక్టు

**సికింద్రాబాద్, ఆగస్టు 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తెలంగాణ రాష్ట్రం నుంచి మొదటిసారిగా నాలుగు లైన్ల అంతర్రాష్ట్ర రైలుమార్గం నిర్మాణం కానుంది. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన దిల్లీలో జరిగిన కేబినెట్ ఆర్థిక వ్యవహారాల కమిటీ రూ.12,318 కోట్ల విలువైన నాలుగు రైల్వే ప్రాజెక్టులను ఆమోదించింది. అందులో సికింద్రాబాద్ (సనత్‌నగర్) – వాడి మధ్య మల్టీ ట్రాకింగ్ నిర్మించేందుకు గ్రీన్?సిగ్నల్? ఇచ్చింది. రూ.5,102 కోట్ల వ్యయంతో చేపట్టే ఈ ప్రాజెక్టును ఐదేళ్ల కాలవ్యవధిలో పూర్తి చేయాలన్నది లక్ష్యం. 2026 కేంద్ర బడ్జెట్‌లో ఇందుకోసం నిధులు కేటాయిస్తారు. ప్రస్తుతం ఈ మార్గంలో డబుల్ ట్రాక్ ఉంది. కేంద్రప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయంతో మూడో, నాలుగో మార్గం (క్వాడ్రాప్లింగ్) పనులను చేపట్టనున్నారు. ఇది పూర్తయినట్లయితే రాష్ట్రం నుంచి ముంబయి వైపు రైళ్లు వడివడిగా పరుగులు పెట్టనున్నాయి. మరిన్ని కొత్త ట్రైన్లు కూడా వచ్చే అవకాశం ఉంది.

**రద్దీ మార్గం** : సికింద్రాబాద్ రైల్వే స్టేషన్? నుంచి మహారాష్ట్రలోని పుణెకు వెళ్లే శతాబ్ది ఎక్స్‌ప్రెస్ సహా ముంబయి వెళ్లే హుస్సేన్‌సాగర్, ఎల్‌టీటీ ముంబయి తదితర ట్రైన్లు వికారాబాద్, వాడి రూట్?లో రాకపోకలు సాగిస్తాయి. ఈ మార్గం నిత్యం 122 శాతానికిపైగా ఆక్యుపెన్సీ రేషియోతో(ప్రయాణికులు) కిటకిటలాడుతూ ఉంటుంది. ఈ మార్గంలో అనేక సిమెంటు పరిశ్రమలు ఉండగా వివిధ ప్రాంతాలకు వ్యవసాయ ఉత్పత్తులు, సిమెంటు, ఉక్కు రవాణా అవుతాయి. మొత్తం 173 కిలోమీటర్ల మేర క్వాడ్రాప్లింగ్ చేయనుండగా 49 కిలోమీటర్లు కర్ణాటకలో, 124 కి.మీ తెలంగాణ రాష్ట్రంలో ఉంది.

**తెలంగాణ మౌలిక వసతుల అభివృద్ధి** : సికింద్రాబాద్–వాడి మూడు, నాలుగో లైన్ల ప్రాజెక్టు తెలంగాణ రాష్ట్రంలో మౌలిక వసతుల అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతుందని, రైల్వేల్లో తెలంగాణకు ప్రధాని నరేంద్ర మోదీ నిరంతరం సహకరిస్తున్నారని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొన్నారు.

**అంతర్రాయం లేకుండా రైలు ప్రయాణాలు** : ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని తాండూరు, ధారూర్, వికారాబాద్, బషీరాబాద్, మంతటి, రుక్మాపూరు, గోధుమగూడ రైల్వే స్టేషన్ల నుంచి ఇక అంతరాయం లేకుండా రైలు ప్రయాణాలు సాగనున్నాయి. దీనికితోడు సరకు రవాణా(గూడ్స్) రైళ్లు నిర్ణీత స్టాప్‌లో తప్ప ఎక్కడా ఆగవు. ప్రయాణికులు, సరకు రవాణాకు ప్రయోజనం కలిగేవిధంగా కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోంది. కర్ణాటక, తెలంగాణ, బిహార్, అసోం రాష్ట్రాల్లో మల్టీ ట్రాకింగ్‌తోపాటు సుదూర ప్రాంతాన్ని అనుసంధానించే రైల్? నెట్?వర్క్?ను నిర్మించడానికి కేంద్ర ఆర్థిక వ్యవహారాల కేబినెట్ కమిటీ బుధవారం కీలక నిర్ణయం తీసుకొంది. ఇందులో భాగంగానే సికింద్రాబాద్– వాడి మార్గంలో కొత్తగా 3, 4వ లైన్ల నిర్మాణానికి ఆమోదం తెలిపింది.

**సిమెంటు కర్మాగార్యాలకు ప్రయోజనం** : కొత్తగా మరో రెండు రైల్వేలైన్ల నిర్మాణంతో తాండూరులోని సిమెంటు పరిశ్రమలకు మరింత ప్రయోజనం చేకూరనుంది. తాండూరు సమీపంలో సీసీఐ, ఇండియా సిమెంట్స్, పెన్నా సమీపంలోని కర్ణాటక రాష్ట్రంలో వికాట్‌సాగర్, చెట్టినాడు సిమెంటు కర్మాగారాలున్నాయి. వీటికి సికింద్రాబాద్– వాడి రూట్? నుంచే గూడ్సు ట్రైన్ల ద్వారా బొగ్గు, క్లింకర్ తదితర ముడి సరకు దిగుమతి అవుతుంటుంది. కర్మాగారాల్లో ఉత్పత్తి అయిన సిమెంటు గూడ్సురైళ్ల ద్వారా ఇతర రాష్ట్రాలకు తరలిస్తారు. లైన్లు పెరగనుండడంవల్ల రవాణా మరింత వేగవంతం కానుంది. ప్రజల ప్రయాణాలకు ఇబ్బందులు తొలగనున్నాయి.

**ప్రస్తుతం రెండే లైన్లు** : సికింద్రాబాద్– వాడి రూట్?లో ప్రస్తుతం రెండు లైన్లు మాత్రమే ఉన్నాయి. ప్రయాణికుల ట్రైన్లు రాకపోకలు సాగించే వేళ గూడ్సు ట్రైన్లు గంటల తరబడి ఆగాల్సి వస్తోంది. కొన్నిసార్లు ప్రయాణికుల రైళ్లు కూడా స్టేషన్‌లోనే నిలిచిపోతున్నాయి. ఇలాంటి సమస్యల పరిష్కారానికి 1, 2వ లైన్లకు అదనంగా 3, 4 నిర్మించనున్నారు. రెండు లైన్లపై నుంచి ప్రయాణికులకు సంబంధించినవి, మరో 2 లైన్లపై గూడ్సు రైళ్లు రాకపోకలు సాగిస్తాయని రైల్వేశాఖ ఇంజినీరు తెలిపారు.

## పలు వినాయక మండపాల ను సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన కె.పి. విశాల్ గౌడ్







**కుత్బుల్లాపూర్ ఆగస్టు 29 (వార్తాప్రభ)** : వినాయక చవితి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో,మూడు గుళ్ల దేవస్థానం కమిటీ, శ్రీ రామాంజనేయ యువజన సంఘం, రాజీవ్ యూత్ అసోసియేషన్ వారు ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద, వారి యొక్క ఆహ్వానం మేరకు, శుక్రవారం ముఖ్య అతిథిగా యువ నేస్తం ఫౌండేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కె.పి.విశాల్ గౌడ్ విచ్చేసి విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా విశాల్ మాట్లాడుతూ, కుత్బుల్లా పూర్ నియోజక వర్గ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు నక్క ప్రకాష్, కోశాధికారి పోతరాజ్ మహేందర్ కుమార్, మూడుగుళ్ల దేవస్థాన కమిటీ కార్యదర్శి కవాడి జైపాల్ రెడ్డి, శ్రీ రామాంజనేయ యువజన సంఘం సభ్యులు రత్నం కిరణ్ కుమార్ గౌడ్, ఉలిపి వెంకటేష్ కురుమ, జిట్టా రామేశ్వర్ రెడ్డి, కుంట వేణు ముదిరాజ్, కుంట అజయ్ ముదిరాజ్, ఠాగూర్ విజయేందర్ సింగ్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్

## యువ కెరటం కళ్యాణి శివకృష్ణ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం.



**కూకట్ పల్లి, ఆగస్ట్ 29(వార్తాప్రభ):** హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని పద్మావతి ప్లాజాలో ప్లాజా క రాజా పేరిట కొలువుదీరిన గణనాథుడిని భక్తులు దర్శించుకుని పూజలు నిర్వహిస్తున్నారు. ప్లాజా క రాజా వినాయకుడికి పూజలు నిర్వహించిన అనంతరం మండపం వద్ద యువ కెరటం న్యూ వేంకటేశ్వర మొబైల్స్ షాపు, కళ్యాణి శివకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం పెద్దఎత్తున అన్న ప్రసాద సమారాధన నిర్వహించారు.ఈ సందర్భంగా కళ్యాణి శివకృష్ణ మాట్లాడుతూ,విఘ్నాలు తొలగించి తొలి పూజలు అందుకునే వినాయకుడికి సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు.కొన్ని సంవత్సరాలుగా పద్మావతి ప్లాజాలో వివిధ రూపాలలో కొలువుతీరుతున్న గణనాథుడికి భక్తులతో కలిసి సేవ చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాబోవు రోజుల్లో ప్లాజా కా రాజా గణేశుడి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో మరింత గొప్పగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాఘవ, తోట భాస్కర్, శ్రీపతి, ప్రసాద్ ప్రభృతులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎస్ ప్రచారక్ ఆలె శ్యామ్ కుమార్ జీ గణేశ్ మండప సందర్శన





**నిజాంపేట్ ఆగస్టు 29 (వార్తాప్రభ)** : వినాయక నవరాత్రుల సందర్భంగా భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి (బి జి యు ఎస్) కార్యదర్శులు రమేశ్, మహిపాల్ రెడ్డి, కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ గిరివర్ధన్ రెడ్డి, బాచుపల్లి, నిజాంపేట కన్వీనర్లు సుబ్బారావు, చక్రధర్ లతో కలిసి వివిధ వినాయక మండపాల సందర్శనలో భాగంగా శుక్రవారం బాచుపల్లి హరితవనం కాలనీలో మాజీ కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ గణేశ్ మండపాన్ని శ్యామ్ జీ సందర్శించి, వినాయకుణ్ణి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా పురోహితులు వేదాశీర్వచనం అందించగా, విజయలక్ష్మి సుబ్బారావు దంపతులు శాలువాతో సత్కరించి జ్ఞాపికను బహూకరించారు. అత్యంత వైభవోపేతంగా సాంప్రదాయబద్ధంగా ప్రతిరోజు హోమాలతో గణేశ్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్న కమిటీ వారిని శ్యామ్ జీ అభినందించారు. ఈ కార్యక్రమంలో రామ్ ప్రసాద్ జీ, డాక్టర్ ఎం.ఎస్. రాజు, కొండమ నాయుడు, అనురాధ తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకున్న మదిశెట్టి రాజేశ్వరి






**కీసర, నాగారం, ఆగస్టు 29:(వార్తా ప్రభ)** మేడ్చల్ జిల్లా కీసర మండలం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నమయ్య కాలనీకి చెందిన మదిశెట్టి శ్రీనివాస్ కూతురు మదిశెట్టి రాజేశ్వరి మల్లారెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మసీ లో మాజీ మంత్రి మేడ్చల్ నియోజకవర్గం శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి చేతుల మీదుగా డాక్టరేట్ అందుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఇందులో అత్యంత ప్రతిభ కనబరిచి ఫస్ట్ ర్యాంకులో పాస్ అయి డాక్టరేట్ పొందడం జరిగింది. అంతేకాకుండా ఎంతోమంది యువతి యువకులకు ఆదర్శంగా నిలిచింది.

# ఎడిటోరియల్

## పవన్ లెక్క పక్కా...వైసీపీకి అధికారం కల ?

జనసేన అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాజకీయ మేధమెటిక్స్ ని బాగా ఔపాసన పట్టారు. ఆయన రాజకీయ వ్యూహాలను కూడా బాగానే ఒడిసిపట్టారు. దాంతోనే వైసీపీకి ఉక్కిరి బిక్కిరి తప్పడం లేదు. 2019లో జరిగిన పొరపాట్లు 2024 నాటికి రిపీట్ కాకుండా పవన్ చూసుకున్నారు ఫలితంగా ఏపీలో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చింది. అదే సమయలో వైసీపీ ఏకంగా 11 సీట్లకు పడిపోయి పాతాళం అంచులను చూసింది. కట్ చేస్తే పవన్ మరింతగా తన వ్యూహాలను పదును పెడుతున్నారు. అది టీడీపీ అధికార ఆశలను కలగా మార్చేసే పరిస్థితి ఉందా అన్నదే ఇపుడు చర్చగా కనిపిస్తోంది.పవన్ 2014లో పార్టీ పెట్టారు అంతకు ముందు ప్రజారాజ్యంలో కొంతకాలం పనిచేశారు. మొత్తంగా చూస్తే కనుక ఆయనకు 15 ఏళ్ళకు మించి రాజకీయ అనుభవం ఉంది. అదే ఇపుడు ఆయన నిర్ణయాలలో కనిపిస్తోంది అని అంటున్నారు. ఏపీలో అధికారం 2014లో టీడీపీ వస్తే 2019లో వైసీపీకి వచ్చింది. 2024లో తిరిగి టీడీపీ కూటమికి వచ్చింది ఈ లెక్కన 2029లో వైసీపీకే అధికారం అని ఆ పార్టీ భావిస్తోంది. కానీ అలా కాదు అని పవన్ పక్కా లెక్కలతో నిరూపించబోతున్నారు. ఆయన టీడీపీతో బలమైన బంధాన్ని పెనవేసుకుంటున్నారు.ఏపీలో త్రిముఖ పోరు సాగితే వైసీపీకి లాభిస్తుంది. ఎందుకంటే వైసీపీ అయిదేళ్ల పాటు అధికారం చూసింది గ్రౌండ్ లెవెల్ లో విస్తరించి ఉంది అలాగే అనేక సార్లు టీడీపీ అధికారంలో ఉంది. ఆ పార్టీ గ్రాస్ రూట్ లెవెల్ దాకా బలంగా ఉంది ఇలా రెండు బలమైన ప్రాంతీయ పార్టీల మధ్య అధికారం పూర్తిగా దక్కించుకోని జనసేన పోటీకి సొంతంగా దిగితే ఓట్లు చీలి వైసీపీకి అధికారం దఖలు పడుతుంది. అందువల్లనే పవన్ టీడీపీతో పదిహేనేళ్ళ బంధం అని అంటున్నారు. ఆ పార్టీతో కలసి ప్రయాణం చేయాల్సిందే అని శ్రేణులకు కూడా చెబుతున్నారు . కూటమితో ఉండడం అనివార్యం దానికి సిద్ధపడి పార్టీ పనిచేయాల్సి ఉంటుందని దిశా నిర్దేశం చేస్తున్నారు.విశాఖ వేదికగా మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న జనసేన విస్తృత స్థాయి పార్టీ సమావేశాలలో పవన్ క్యాడర్ కి ఇస్తున్న సందేశం ఇదే అని అంటున్నారు. కూటమి అన్నాక కొన్ని ఇబ్బందులు ఉంటాయి. కానీ రాష్ట్ర హితం కోరుకుంటూ సర్దుకుని పోవాలని ఆయన సూచిస్తున్నారు అని అంటున్నారు. జనసేనకు అధికారం పదవుల కంటే కూడా రాష్ట్రం చాలా ముఖ్యమని పవన్ పదే పదే చెబుతున్నారు. ఏపీలో టీడీపీ జనసేన పొత్తు ఏకంగా పదిహేనేళ్ళ పాటు కొనసాగించడానికి సిద్ధమని కూడా ఆయన చెబుతున్నారు.

## తెలుగువారందరికీ చిరస్మరణీయుడు గిడుగు

*ఏపీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్*

*'అరవింద' కథల సంపుటిని ఆవిష్కరించిన విద్యాసాగర్*



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గ్రాంధిక భాషను సరళ భాషగా, జనం వాడుక భాషగా తీర్చిదిద్దిన వ్యావహారిక భాషోద్యమ పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి తెలుగువారందరికీ చిరస్మరణీయుడేనని ఏపీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు అలపర్తి విద్యాసాగర్ అన్నారు. స్థానిక బందరురోడ్డులో గల ఠాగూర్ స్మారక గ్రంథాలయంలో గిడుగు జయంతి కార్యక్రమాన్ని గ్రంథాలయాధికారిణి కె.రమాదేవి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన విద్యాసాగర్ గిడుగు చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ– దేవాలయాల్లో వున్న శాసనాల లిపిని స్వతంత్రంగా నేర్చుకుని ఎన్నో చారిత్రక అంశాల్ని వెలికి తీసిన భాషాపండితుడు గిడుగు అన్నారు. మల్లెతీగ సాహిత్య సేవాసంస్థ అధ్యక్షుడు కలిమిశ్రీ మాట్లాడుతూ– 'తెలుగు' మాసపత్రికను స్థాపించి శాస్త్రీయ వ్యాసాలతో నడిపి, వీరేశలింగం, చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రి వంటి ఉద్దండ కవుల్ని వ్యావహారిక భాషా ఉద్యమం వైపు నడిపించిన పత్రికా భాషోద్యమ నాయకుడు, సంఘసంస్కర్త గిడుగు వెంకట రామమూర్తి అని అన్నారు. ఈ సందర్భంగా కనుమరుగవుతున్న అనుబంధాలను ఉమ్మడి కుటుంబాల్లో పునరుజ్జీవింపజేసే 19 కథలతో జ్యోతి మువ్వల రచించిన 'అరవింద' కథల సంపుటిని అలపర్తి విద్యాసాగర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ చొప్పా రాఘవేంద్రశేఖర్, ఏపీఎన్జీవో పశ్చిమ కృష్ణా అధ్యక్షుడు డి. సత్యనారాయణ రెడ్డి గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితులకు ఎల్.ఓ.సి అందజేత

**ఎన్డీఏ కార్యాలయంలో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటిశ్రీధర్ , కూటమి నేతలతో కలిసి అందజేసిన ఎన్టీఆర్ జిల్లా బిజేపీ ఉపాధ్యక్షుడు నున్న కృష్ణ**



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**56 వ డివిజన్ , పాత రాజా రాజేశ్వరి పేట కు చెందిన సగినాల నాగలక్ష్మికి మంజూరైన రూ 5 లక్షల ఎల్ .ఓ. సీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) ను బాధితురాలి కుటుంబ సభ్యులకు ఎన్డీఏ కార్యాలయంలో అందజేశారు. పాత రాజరాజేశ్వరి పేట కు చెందిన సగినాల నాగలక్ష్మి సెప్సిస్ ఇన్ఫెక్షన్ శోకటం తో అనారోగ్యానికి గురై ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది.తనకి మరింత మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు తెలపడంతో ఎన్టీఆర్ జిల్లా బీజేపీ వైస్ ప్రెసిడెంట్ నున్న కృష్ణ ఎల్. ఓ సీ .కొరకు ఎన్డీఏ కార్యాలయంలో దరఖాస్తు చేశారు.. మంజూరైన రూ 5 లక్షల ఎల్ ఓ సీ ను కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ , నున్న కృష్ణ బాధితురాలి తండ్రి వెంకటేశ్వరరావు కు అందజేశారు. త్వరితగతిన ఎల్ .ఓ. సీ ను అందజేసిన ఎమ్మెల్యే సుజనా కు బాధితురాలి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కూటమి నేతలు ధనేకుల వెంకట సుబ్బారావు, ధనాల కోటేశ్వరరావు, పోతినీడి లోకేష్, అవ్వారు బుల్లబ్బాయి, మధు మస్తాన్ సుజనా మిత్రా కోఆర్డినేటర్ సప్పా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నున్న జడ్పీ హైస్కూల్‌కు రాష్ట్రస్థాయి స్కూల్ ఆఫ్ స్పోర్ట్స్ ఎక్స్‌లెన్స్ అవార్డు

● ఎన్‌టీఆర్‌జిల్లా, రాష్ట్రస్థాయిలోనూ 1,347 పాయింట్లతో అగ్రస్థానం ● రాష్ట్ర, జాతీయస్థాయి పాఠశాలల క్రీడా పోటీలలలో అత్యుత్త ప్రతిభ ● నేడు విజయవాడలో పాఠశాలకు అవార్డుల ప్రదానోత్సవం





**విజయవాడ పశ్చిమ ఆగస్టు 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ రూరల్ మండలంలోని నున్న ప్రధానమంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా (పీఎంశ్రీ) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మళ్లీ ఒక గొప్ప గౌరవాన్ని తన ఖాతాలో వేసుకుంది. కేవలం చదువులోనే కాకుండా క్రీడల్లోనూ అత్యుత్తమ ప్రతిభను చాటుతూ 2025-26 విద్యా సంవత్సరానికి రాష్ట్ర విద్యాశాఖ ప్రకటించిన %-%స్కూల్ ఆఫ్ స్పోర్ట్స్ ఎక్స్‌లెన్స్ (క్రీడా ప్రతిభా పురస్కారం)ను సొంతం చేసుకుంది. రాష్ట్రస్థాయిలోనే కాకుండా ఎన్‌టీఆర్ జిల్లాస్థాయిలోనూ నున్న జడ్పీ హైస్కూల్‌కే స్కూల్ ఆఫ్ స్పోర్ట్స్ ఎక్స్‌లెన్స్ అవార్డు లభించింది. ఈ పురస్కారాన్ని జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా విద్యాశాఖ బహుమతిగా ప్రకటించింది. హాకీ లెజెండ్ మేజర్ ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకుని శనివారం విజయవాడలో నిర్వహించనున్న కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సూరపనేని రవిప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్లు టీ శ్రీలత, టీ విజయవర్మ అవార్డులను స్వీకరించనున్నారు. గతేడాది జిల్లాస్థాయిలో ప్రథమస్థానం సాధించడంతోపాటు రాష్ట్ర స్థాయిలో 2వ స్థానంలో నిలిచిన నున్న జడ్పీ హైస్కూల్, ఈసారి మరింత ప్రతిభ కనబరిచి అగ్రస్థానంలో నిలవడం గర్వకారణం. ఈ క్రీడా విజయాల ద్వారా పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభను సమగ్రంగా ఎలా అభివృద్ధి చేసుకుంటున్నారో నిరూపించారు. రాష్ట్రంలో 2024-25 విద్యా సంవత్సరంలో జాతీయ పాఠశాలల క్రీడల సమాఖ్య (స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా - ఎస్‌జీఎఫ్ఐ) ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ పాఠశాలల క్రీడల సమాఖ్య (ఎస్‌జీఎఫ్‌ఏపీ) నిర్వహించిన క్రీడలలో నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అత్యుత్తమ ప్రతిభను కనబరిచింది.

**252 మంది క్రీడాకారులు 79 పతకాలు** గతేడాది నిర్వహించిన రాష్ట్ర, జాతీయస్థాయి పోటీలలో 252 మంది నున్న హైస్కూల్ క్రీడాకారులు పాల్గొని 79 పతకాలను సాధించారు. రాష్ట్రంలోని సుమారు మూడు వేలకుపైగా ఉన్న అన్ని యాజమాన్యాల పరిధిలోని హైస్కూళ్లు పోటీలలో పాల్గొనగా, నున్న హైస్కూల్ 1,347 పాయింట్లను సాధించి రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచింది. అంతేగాకుండా ఎన్‌టీఆర్ జిల్లాస్థాయిలోనూ ప్రథమస్థానం సాధించడంతో ఈ ఏడాది జాతీయక్రీడా దినోత్సవం సందర్భంగా ప్రదానం చేసే స్కూల్ ఆఫ్ స్పోర్ట్స్ ఎక్స్‌లెన్స్ అవార్డును (క్రీడా ప్రతిభా పురస్కారాన్ని) కైవసం చేసుకుంది. గతేడాది జిల్లాస్థాయిలో మొదటిస్థానం, రాష్ట్రస్థాయిలో రెండోస్థానం సాధించిన నున్న హైస్కూల్ ఈ ఏడాది మొదటిస్థానంలో నిలిచి అవార్డును కైవసం చేసుకుంది. రాష్ట్రస్తాయిలో పల్నాడు జిల్లా చిలకలూరిపేటలోని ఏఎంజీ హైస్కూల్ 851 పాయింట్లతో రెండోస్థానంలో నిలవగా, కడపలోని మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ (మెయిన్) 7632 పాయింట్లతో మూడోస్థానంలో నిలిచాయి. గతసంవత్సరం కడప రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానం సాధించగా, ఈ ఏడాది ఆ స్కూల్ మూడోస్థానంలో నిలిచింది.

**జిల్లాలో వరుసగా రెండోసారి టాప్** ఇదిలావుండగా, ఎన్‌టీఆర్ జిల్లాస్థాయిలో మొత్తం ఐదు పాఠశాలలు స్కూల్ ఆఫ్ స్పోర్ట్స్ ఎక్స్‌లెన్స్ అవార్డునకు ఎంపికయ్యాయి. జిల్లాస్థాయిలో 1,347 పాయింట్లతో నున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రథమస్థానం సాధించింది. నున్న హైస్కూల్ వరుసగా రెండోసారి టాప్‌లో నిలవడం విశేషం. అలాగే కేబీసీ జడ్పీ హైస్కల్, పటమట553 పాయింట్లతో రెండోస్థానం, ఎస్‌టీవీఆర్ మున్సిపల్ హైస్కూల్, దుర్గాపురం 469 పాయింట్లతో మూడోస్థానం, జడ్పీ హైస్కూల్, నిడమానూరు 208 పాయింట్లతో నాలుగోస్థానంలో నిలవగా, కొత్తపేటలోని ఎస్‌కేపీవీవీ హిందూ హైస్కూల్ 100 పాయిట్లతో ఐదోస్థానంలో నిలిచింది.

**హెచ్‌ఎం, ఫిజికల్ డైరెక్టర్లకు ఘన సత్కారం** జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని నున్న హైస్కూల్‌లో శుక్రవారం మేజర్ ధ్యాన్‌చంద్ జయంతి కార్యక్రమం జరిగింది. ధ్యాన్‌చంద్ చిత్రపటానికి హెచ్‌ఎం సూరపనేని రవి ప్రసాద్ అంజలి ఘటించారు. అనంతరం పాఠశాల స్టాఫ్ సెక్రటరీ పట్నాల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం హెచ్‌ఎం రవి ప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్లు టీ విజయ వర్మ , టీ శ్రీలతను ఘనంగా సత్కరించారు. ఇదిలావుండగా, నున్న హైస్కూల్కు జిల్లా, రాష్ట్రస్థాయిలో స్కూల్ ఆఫ్ స్పోర్ట్స్ ఎక్స్‌లెన్స్ అవార్డులు లభించడంపై ఎస్‌ఎంసీ చైర్మన్ గడ్డం కుమార్ హర్షం వ్యక్తం చేశారు.

## భక్తులను మంత్ర ముగ్ధుల్ని చేసిన చిన్నారుల కూచిపూడి నృత్యాలు

**విజయవాడ పశ్చిమ ఆగస్టు 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ రూరల్ మండలం నున్నలోని శ్రీ వరసిద్ధి వినాయక స్వామి టెంపుల్, ది మున్సిపల్ టీచర్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, గణేష్ సేవా సమితి వారి ఆధ్వర్యంలో వినాయక చవితి మహోత్సవములలో చిన్నారుల కూచిపూడి ప్రదర్శనలు భక్తులను మంత్రముగ్ధుల్ని చేశాయి.ఈ వేడుకల్లో భాగముగా విజయవాడకు చెందిన ప్రఖ్యాత నాట్యాచార్యులు, శ్రీ లాస్య కూచిపూడి ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపకుడు, కళా భూషణ్ డాక్టర్ దేవరకొండ చంద్రశేఖర్ శిష్య బృందం ప్రదర్శించిన కూచిపూడి నృత్యం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. కార్యక్రమంలో తొలుత అంబా ప్రార్థన, మూషిక వాహన, కొండలలో నెలకొన్న, అదిగో అల్లదిగో, గరుడ గమన, పలుకే బంగారమాయేనా,ఇదిగో భద్రాద్రి, శ్రీమన్నారాయణ నృత్యాంశాలు నేత్రపర్వంగా సాగాయి. ఆట్రగడ చంద్ర తేజస్విని, వైకుంఠం మోనిషా, మందడపు నాగ మనోజ్ఞ, యార్లగడ్డ భాను శ్రీ శరణి, కొట్టె సాధిక శ్రీ ప్రదర్శించిన కొలువై ఉన్నాడే, శ్రీ రాజగోపాల,రామాయణ శబ్దం, శివ పాద మంజీర నాదం, భో శంభో అంశాలు చక్కటి ఆంగికాభినయాలతో వీక్షకులను కనువిందు చేశారు. చిన్నారులు అనిష్క, మేఘాలిక, దీక్షిత,సాయి ఆశ్రిత, శాన్విక, మనస్వి, దీలీషా, శ్రీనిధి, వర్షిత, గ్రీష్మ, కుసుమాంజలి, సాయి నిత్యశ్రీ, శ్రావ్య, జాహ్నవి, అక్షర, జస్మిత, పునర్విక, జస్విత, భవ్య శ్రీ, ఉజ్వల నాగేశ్వరి, తన్విత, శిశిర, రుద్రప్రియ, శ్రావణ సంధ్య, తమ నృత్యాభినయంతో



మైమరిపించారు. కూచిపూడి హెరిటేజ్ ఆర్ట్ సొసైటి వ్యవస్థాపకులు మరియు కార్యదర్శి డాక్టర్ వేదాంతం వెంకట నాగ చలపతి (కెనడా), వారి సతీమణి డాక్టర్ వేదాంతం కిరణ్ (అధ్యక్షులు, కూచిపూడి హెరిటేజ్) పేరుమీద మరియు పరిమి విశ్వనాథ్ కుమార్ (సింగపూర్), వారి సతీమణి పరిమి శ్రీదేవి గారి పేరు మీద కళాకారులకు మొమెంటోలు మరియు సర్టిఫికెట్లు స్పాన్సర్ చేశారు.ఎందరినో నృత్య కళాకారులుగా తీర్చిదిద్ది, నృత్యం పట్ల ఎందరినో ఆకర్షితులు గావించి, నాట్యానికి వన్నెతెచ్చిన నాట్య గురువు డాక్టర్ దేవరకొండ చంద్రశేఖర్ ను శ్రీ వరసిద్ధి వినాయక స్వామి టెంపుల్ అసోసియేషన్ వారు దుశ్శాలువతో సత్కరించి, శిష్య బృందానికి సర్టిఫికెట్లు, మొమెంటోలు అందజేశారు.

## వ్యర్థాల నుండి సంపద సృష్టించేలా చర్యలు తీసుకోవాలి

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశాలు**





**విజయవాడ పశ్చిమ ఆగస్టు 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** వ్యర్థాల నిర్వహణ కచ్చితంగా జరగాలని, వ్యర్థాల నుండి సంపదను సృష్టించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర హెచ్. యం అన్నారు. శుక్రవారం ఉదయం తన పర్యటనలో భాగంగా దుర్గాపురం, భాను నగర్, అజిత్ సింగ్ నగర్ గార్బేజ్ ట్రాన్ఫర్ స్టేషన్, డోర్నకల్ రోడ్డు, లబ్బీపేట వాటర్ ట్యాంక్ రోడ్డు, విశాలాంధ్ర రోడ్డు ప్రాంతాలన్నీ పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ ధ్యానచంద్ర మాట్లాడుతూ వ్యర్థాల నిర్వహణ కచ్చితంగా జరగాలని, ప్రతిరోజ సేకరిస్తున్న వ్యర్థాలను సక్రమంగా నిర్వహించి వ్యర్థాలనుంచి సంపదను సృష్టించే ప్రక్రియ లో ఎటువంటి లోపం అంతరాయం ఉండరాదని, గార్బేజ్ ట్రాన్ఫర్ స్టేషన్ లో సేకరించిన వ్యర్థాలను ఎప్పటికప్పుడు జిందాల్ ప్లాంట్ కు తరలించాలని అధికారులను ఆదేశించారు. ప్రతిరోజు వ్యర్థాల సేకరణ సక్రమంగా జరగాలని, రహదారులను పరిశుభ్రంగా ఉంచాలని, కాలువల్లో పూడికలు ప్రతిరోజు తొలగించాలని ప్రజారోగ్య సిబ్బందిని ఆదేశించారు. తదుపరి అజిత్ సింగ్ నగర్ లో గల అన్న క్యాంటీన్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అక్కడున్న విజయవాడ నగరపాలక సంస్థ వారు కల్పించిన సౌకర్యాలు అన్నిటినీ పరిశీలించి ఎటువంటి మరమ్మతులు ఉన్న వెంటనే సరి చెయ్యాలని, ఎటువంటి లోపాలు లేకుండా చూసుకోవాలని, అన్న క్యాంటీన్లో వచ్చే ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని, ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షిస్తూ పరిశీలిస్తూ ఏదైనా చర్యలు తీసుకోవాల్సిన ఉన్నచో వెంటనే తీసుకోవాలని, అన్న క్యాంటీన్లో వస్తున్న ప్రజలను వారి అభిప్రాయం తెలుసుకొని అన్న క్యాంటీన్ వసుతుల్ని మరింత మెరుగుపరచాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ కె. ప్రభుదాస్, చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ కె అర్జునరావు, అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ బాబు శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

## కొంకేపూడి లో స్మార్ట్ కార్డ్స్ పంపిణీ



**పెడన ఆగస్టు 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** పెడన మండలం కొంకేపూడి గ్రామంలో శుక్రవారం నాడు స్మార్ట్ కార్డ్స్ పంపిణీ చేశారు. మండల టిడిపి అధ్యక్షుడు శలపాటి వీరప్రసాద్ సూచన మేరకు పిఎసిఎస్ అధ్యక్షుడు కట్టా నాగరాజు ఆధ్వర్యంలో ఈ కార్డుల పంపిణీ

## ఎన్టీఆర్ జిల్లా వైసిపి అధికార ప్రతినిధి గా నియమితులైన కామరాజ్ హరీష్ కుమార్ ఆచారి

**వెలంపల్లికి కృతజ్ఞతలు తెలియజేసి కామరాజ్ హరీష్**



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక బ్రాహ్మణ వీధిలోని విజయవాడ పశ్చిమ వైసిపి కార్యాలయం లో శుక్రవారం నాడు ఇటీవల నూతనంగా జిల్లా అధికార ప్రతినిధిగా నియమితులైన 50వ డివిజన్ కు చెందిన కామరాజ్ హరీష్ కుమార్ ఆచారి మాజీ మంత్రి, పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు ని కలిసి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు కామరాజ్ హరీష్ కుమార్ ఆచారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసి కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టే విధంగా పని చేయాలనీ హరీష్ కి సూచించారు, ప్రజా సమస్యలను నిరంతరం వెలుగులోకి తేవాలన్నారు, వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలనీ తెలిపారు. ఈ సందర్భంగా కామరాజ్ హరీష్ మాట్లాడుతూ జిల్లా వైసిపి అధికార ప్రతినిధిగా నియమించినందుకు జగన్ మోహన్ రెడ్డికి, వెలంపల్లి శ్రీనివాసరావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, పార్టీ నియమ నిభందనలు ప్రకారం ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చి కూటమి ప్రజా వ్యతిరేక విధానాలను ఎండ కడతానని తెలిపారు.

## వైసిపి రాష్ట్ర ఇంటెలెక్చువల్స్ విభాగం కార్యదర్శిగా నియమితులైన బేవర నాగేశ్వరరావు

*వెలంపల్లికి కృతజ్ఞతలు తెలియజేసిన బేవర నాగేశ్వరరావు*

*బేవర నాగేశ్వరరావుని సత్కరించిన మాజీ మంత్రి వెలంపల్లి*



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**స్థానిక బ్రాహ్మణ వీధిలోని విజయవాడ పశ్చిమ వైసిపి కార్యాలయం నందు శుక్రవారం నాడు ఇటీవల నూతనంగా వైసిపి రాష్ట్ర ఇంటెలెక్చువల్స్ వింగ్ కార్యదర్శిగా నియమితులైన బేవర నాగేశ్వరరావు మాజీ మంత్రి, పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు ని కలిసి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు బెవర నాగేశ్వరరావుని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలనీ తెలిపారు.

## ఎన్టీఆర్ జిల్లా వైసిపి కార్యదర్శిగా నియమితులైన నాగోతి గురు రామ్ ప్రసాద్

**వెలంపల్లికి కృతజ్ఞతలు తెలియజేసి నాగోతి గురు**

**నాగోతి గురుని సత్కరించిన మాజీ మంత్రి వెలంపల్లి**





**విజయవాడ పశ్చిమ ఆగస్టు 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**స్థానిక బ్రాహ్మణ వీధిలోని విజయవాడ పశ్చిమ వైసిపి కార్యాలయం నందు శుక్రవారం నాడు ఇటీవల నూతనంగా జిల్లా వైసిపి కార్యదర్శిగా నియమితులైన నాగోతి గురు రామ్ ప్రసాద్ మాజీ మంత్రి, పశ్చిమ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు ని కలిసి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు నాగోతి గురు రామ్ ప్రసాద్ ని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలనీ తెలిపారు.

## విద్యాంజలి హైస్కూల్ లో తెలుగు భాషదినోత్సవ వేడుకలు



**విజయవాడ పశ్చిమ ఆగస్టు 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని స్థానిక వించిపేట లోని శ్రీవిద్యాంజలి హైస్కూల్ లో శుక్రవారం శ్రీ గిడుగు రామమూర్తి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.గిడుగు జయంతి ని పురస్కరించుకొని తెలుగు భాషదినోత్సవం ఘనంగా జరిపినట్లు స్కూల్ డైరెక్టర్ పుప్పాల శ్రీనివాసరావు తెలిపారు.ముఖ్యఅతిధిగా భవానీపురం సర్ ఆర్థర్ కాటన్ విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీ సిద్దార్థ్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు బాష యొక్క ప్రాముఖ్యత గురించి అయన విద్యార్థులకు తెలియజెప్పారు. తెలుగుసీనియర్ ఉపాధ్యాయులు బురాడ నాగమణి, బి. ప్రసన్న ను వారు చేస్తున్న తెలుగు విద్యా సేవలను ప్రశంసిస్తూ వారికి ఆత్మీయ సత్కారం ఘనంగా చేసినట్లు పుప్పాల శ్రీనివాసరావు తెలిపారు.ఈ కార్యక్రమం లో భాగంగావిద్యార్థులకు తెలుగు పద్యాలు, వ్యాసరచన, తెలుగు కథలు పోటీలు నిర్వహించి, విజేతలకు సర్ ఆర్థర్ కాటన్ స్కూల్ టెక్నాలజీస్ శ్రీమతి శిరీష బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమం లో స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు కే జ్యోత్స్న, సుధీర్, నరసింహ రావు, షాలిని, ఖమార్ జహాన్, జబీనా, సువర్ణ, ముంతాజ్, జబినా బేగం, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఊరి కోసం.. ఉక్కు మనిషి.

## నా దృష్టిలో ఆయన ఒక సర్దార్ . నందివాడ మండలం వెన్ననపూడి ఆయన గ్రామం.



దానికి 25 ఏళ్ళు ఆయన సర్పంచ్. సర్పంచ్ అంటే ఆయనకు ఒక పదవి కాదు. అది ఊరికోసం తన సర్వస్వాన్ని ధారపోసే భగీరథ తత్త్వం. ఎప్పుడు బిల్లులొస్తాయి అనే భావన లేకుండా ఎన్ని లక్షలు అప్పుచేసి మరీ ఊరికి మంచినీటి సరఫరా ఇచ్చామా లేదా...మండలంలో జరిగే జన్మభూమి వంటి కార్యక్రమాలకు యావత్ అధికార గణం భోజన సమయానికి వెన్ననపూడి లింగం సురేంద్ర గారి ఆతిథ్యం అందుకున్నామా లేదా.... అనేంత త్యాగభావం రంగరించుకున్న పవిత్ర మనీషి ఈ రోజుల్లో ఉండడం విశేషం. ఆయన నిన్నటి రోజున భౌతికంగా మరణించినా వెన్ననపూడి గ్రామ చరిత్ర ఉన్నంత వరకు, పంచాయితీ రాజ్ వ్యవస్థ ఉన్నంత వరకు చిరంజీవే. ఆయన త్యాగాలకు అంతులేదు అనడానికి తమ భవిష్యత్తు అంధకారం కావచ్చును అని కుటుంబ సభ్యులే దూరమైనా...తన లక్ష్యాన్ని వీడని ఊరికి ఉపకారి సురేంద్ర. కులమతాలకు అతీతంగా ఆయన నడిచిన బాట అందుకోవడం అందరి జన్మలకు అసాధ్యం. నా దృష్టిలో ముఖ్యమంత్రి లేదా ప్రధాన మంత్రి నేరుగా ఆయన గృహాన్ని సందర్శించి నివాళులు అర్పించాలి. ఎందుకంటే పి-4 , ఆత్మ నిర్భర భారత్ మూడు దశాబ్దాల క్రితమే చేసి చూపించిన ధన్యులు లింగం సురేంద్ర. వెన్ననపూడి మేరీ మాత ఉత్సవాలు రాష్ట్ర ప్రసిద్ధి చెందడంలో ఆయన పాత్ర ఎంతో ఉంది.లింగం సురేంద్ర వంటి ఒక్క వ్యక్తి ఉంటే ఈ దేశం అమెరికా కు ఆరు రెట్లు ఎక్కువగా మనుతుంది. మన్నుతుంది.

**జననీ జన్మ భూమిశ్చ స్వర్గాదపి గరీయశి** పుట్టిన నేల కన్నతల్లి ఒడి స్వర్గాని కన్నా మిన్న అనే భావన అందరిలో పుట్టదు.. ఒకసారి పుట్టిందా ఇక ప్రాణం పోయేవరకు విడిచి పెట్టదు. అలాంటి నిస్వార్థ మనుషులు కూడా ఈ దేశానికి దొరికేది అరుదు. ప్రపంచం గుర్తించినా గుర్తించక పోయినా వారి చిత్తశుద్ధికి ఏ విధమైన మార్పు ఉండదు. అలాంటి ఊరి కోసం ఊరి ఉనికి కోసం పరితపించే లింగం సురేంద్ర గారి స్మృతికి సహస్ర నివాళులు.వెన్ననపూడి గ్రామ ప్రాధమిక పాఠశాల ఉపాద్యాయునిగా నా మొదటి ఉపాధ్యాయ సర్వీసు ప్రారంభించాను. అప్పటికే ఆ గ్రామానికి లింగం సురేంద్ర గారు సర్పంచ్. హైదరాబాద్ లో ఎడిటర్ గా స్థిరపడే నేను నాన్న ముత్యాల రావు కోరికపై ఆలస్యంగా ప్రభుత్వ ఉద్యోగంలో చేరడానికి ప్లేస్ మెంట్ విషయంలో రాజకీయం చేయక తప్పలేదు. నందివాడ మండలానికే తలమానికంగా, అర్బన్ ఆఫ్ నందివాడగా ఆ గ్రామానికి బస్ తో సహా అన్ని సౌకర్యాలు కల్పించిన ఘనత సురేంద్ర గారిదే. అలాంటి గ్రామంలో పోస్టింగ్ కు ఉండే పోటీ లో గెలిచి వెళ్ళి చేరాను. నా చేరిక తర్వాత పిల్లల చదువులో వచ్చిన మార్పు గమనించారు. మళ్ళీ రాజకీయం చేస్తూ నన్ను ఊరు మార్చారు. ఈసారి దూసుకెళ్లింది నేను కాదు. సర్పంచ్ గా లింగం సురేంద్ర రావు. ఆయన పంచె ఎగ్గట్టి మండల కార్యాలయం వద్ద అధికార గణం చేసిన అనుచిత వైఖరిని నిలవేయడంతో అధికారులు అన్యాయంగా ఇచ్చిన ఆర్డర్ వాళ్ళే చించి పారేసేలా లింగం సురేంద్ర ఊరి కోసం పనిచేసారు. ఆ ఊరిలో జరిగే అభివృద్ధి పనులు పత్రికల్లో మెయిన్ పేజీలో ప్రచురించబడేవి. రెండు సంవత్సరాల తర్వాత సినీ హీరో అక్కినేని నాగేశ్వరరావు తన స్వగ్రామం వెంకట రాఘవపురం,( రామాపురం శివారు)ను దత్తత తీసుకున్న సందర్భంలో జన్మభూమి పనులకు వచ్చినప్పుడు ఆయన కోడలు, అక్కినేని అమల నాతో మూడు గంటలు పైగా స్నేహ సంభాషణ చేయడం వైరల్ కావడంతో పొరుగు గ్రామమైన వెన్ననపూడి పెద్దలు నా గురించి ఈనాడు దినపత్రిక రిపోర్టర్ పాల్ ను ఎంక్వైరీ చేశారు. ఆయన మీ ఊరి వార్తలు మెయిన్ పేజీలో ఎవరి వల్ల వస్తున్నాయనుకుంటున్నారు....ఆయన హైదరాబాదులో పెద్ద జర్నలిస్ట్, సినీ పేజీ సబ్ ఎడిటర్ అంటూ రహస్యాన్ని విప్పాడు. తెల్లారి ఊరి పెద్దలంతా లింగం సురేంద్ర నాయకత్వంలో పాఠశాలకు వచ్చారు. మంచి మాష్టారు వచ్చారు అనుకున్నాం గాని ఇంత చరిత్ర ఉన్న గొప్ప వ్యక్తి వచ్చారని గుర్తించలేక పోయాం అంటూ...మీకు అన్నివిధాలా మేము అండగా ఉంటాం పాఠశాలను అభివృద్ధి చేయమని చెప్పారు. దానితో 30 ఏళ్ళ నాడే నేను ఆ గ్రామంలో ఇంగ్లీషు మీడియం పరిచయం చేశాను. ఊరు ఉప్పొంగి కాన్వెంట్ లకు వెళ్ళే తమ పిల్లలను మాన్పించి... ప్రభుత్వ పాఠశాలలో చేర్చారు. ఓ రోజు వెన్ననపూడి హైస్కూల్ తనిఖీ కి వచ్చిన జిల్లా విద్యాశాఖాధికారి ఊళ్ళో ఉన్న ప్రాధమిక పాఠశాలకు ఆకస్మికంగా వచ్చారు. కాన్వెంట్ డ్రస్సుల్లో ఉన్న పిల్లలను చూసి ఉగ్రులయ్యారు. తాను వస్తున్నట్లు సమాచారం తెలిసి వారిని తెచ్చి కూర్చోబెట్టారా..అని చిందులేశారు.

కానీ విషయం వివరించి ఇంగ్లీష్ మీడియం తో వచ్చిన మార్పు...బాల్ పెన్నులు కాకుండా ఇంక్ పెన్నులతో చేతిరాత లో తెచ్చిన మార్పు.... ఇంగ్లీష్ చందమామ పుస్తకాలుతో సహా అనేక బొమ్మలు పుస్తకాలతో ఏర్పాటు చేసిన ప్రత్యేక లైబ్రరీ..ఒకటవ తరగతి పిల్లలు ఇరవై ఎక్కాలు గడగడా అప్పగించడం , నిత్యం పేపర్ చదవడం లోకజ్ఞానం సంపాదించే మార్గం... వంటి అంశాలు తెలుసుకుని ఆయన ఆశ్చర్యపోయారు. అభినందించి వెళ్ళారు. రెండు సంవత్సరాల తర్వాత ఆయన సర్వశిక్షా అభియాన్ ఉన్నతాధికారి అయిన వెంటనే... నన్ను జిల్లాస్థాయి మోనటరింగ్ పర్సన్ గా స్వీకరించారు. రాష్ట్ర రిసోర్స్ పర్సన్ గా నియమించారు. ఎందరో ఉపాధ్యాయులకు గుణాత్మక విద్య పై శిక్షణ ఇచ్చే కార్యక్రమాలకు వినియోగించారు. చదువులో వెనుకబడిన పిల్లలకు ప్రత్యేక పుస్తకాలు రాయించారు. కలెక్టర్ బి.ఆర్. మీనా కు విద్యాపరంగా అందించాల్సి కార్యక్రమాల ప్రకటనలు నా చేతనే తయారు చేయించి సమర్పించారు. అనేక మండలాలతో పాటు నేను పనిచేసే మండలానికే నేను డిఆర్పీగా ఉండే స్థానాన్ని అందించారు. వెన్ననపూడి గ్రామస్థులు నన్ను కదలనీయకుండా పదకొండు సంవత్సరాలు అక్కడే ఉంచేశారు. కావాలంటే ట్రాక్టర్లు వేసుకుని జిల్లా కలెక్టర్ దగ్గరకు వెళ్ళి బదిలీ నిలిపివేస్తామని లింగం సురేంద్ర గారి ఆధ్వర్యంలో ముందడుగు వేశారు. దానికి మండల పరిషత్ ఛైర్మన్ గా ఉన్న కాకరాల ఉషారాణి సైతం సై అన్నారు. పార్టీలు వేరైనా నా విషయంలో అంతా ఒక తాటిపై నిలిచారు. ఇంత కన్నా జాతీయ ఉత్తమ ఉపాద్యాయ అవార్డు నాకేం కావాలి. అంతటి మధురమైన అనుభూతుల్ని అందించిన సమర్థ నాయకులు లింగం సురేంద్ర. బదలీ తర్వాత ఎప్పుడు, ఎక్కడ రోడ్డుపై కన్పించినా... పరిసరాలతో పనిలేకుండా నన్ను గాఢంగా కౌగిలించుకుని పలకరించడం ఆయన ఆనందానికి తార్కాణం. ఎన్ జి రంగా శిష్యులు పిన్నమనేని భూపతి రాయుడు గారు కూడా అలాగే బిగి కౌగలితో నలిపేస్తారు. నేటికి వెన్ననపూడి గ్రామ ప్రజలు బస్సులో ఎక్కడ కనిపించినా హృదయపూర్వకంగా పలకరించడం నా అదృష్టం. స్కూల్లో ఉన్న రోజుల్లో పిల్లలు పుట్టిన రోజుకు గారెలు పిండి వంటలు తెచ్చి కొసరి కొసరి వడ్డించి ఆ తల్లులు పొందిన ఆనందం... మంచినీళ్ళ మాష్టారు కి మంచినీళ్ళు అడిగారు అంటే కొబ్బరి నీళ్ల పంపించడం, మధ్యాహ్నం గడ్డ పెరుగు తోడుపెట్టి పంపించడం , నా దగ్గర చదువుకున్న పిల్లలు డాక్టర్లు, ఇంజనీర్లు, లెక్చరర్ లు గా తయారు కావడం, నేను నేర్పిన ఇంగ్లీష్, చేతి రాత గుర్తు చేసుకుని, నేల బల్లలపై వారితో సమానంగా కూర్చుని బోధించిన జ్ఞాపకాలు గుర్తు చేసుకోవడం నా ఉపాధ్యాయ వృత్తి తో ఎనలేని తృప్తి... సంతృప్తి. ఆ సంగతులన్నీ లింగం సురేంద్ర గారి స్మృతితో బయటకొచ్చాయి. బుడమేరు పొంగుతో మునిగిపోయే ఇక్కడి పొలాలు, నేను అడుగు పెట్టాక ఒక్క సంవత్సరం కూడా పాడు కాకుండా, రెండు పంటలు పండటం గ్రామస్థులు గమనించడమే వారి సంతోషం. ఆ విషయం వారే చెప్పినప్పుడు నాకు ఆశ్చర్యం వేసింది. ఇప్పుడు వెన్ననపూడి చేపల చెరువుల మయం అయిపోయింది. ఆ ఊరి ఆనవాళ్ళు ఎలా ఉన్నాయో....

**హేట్సాఫ్ లింగం సురేంద్ర గారు...**

**డాక్టర్ ఎమ్మెస్వీ సత్యనారాయణ బాబు ( కపర్ది). గుడివాడ,**

## గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన బోయిళ్ళ, సీఐ భీమా నాయక్



**కనిగిరి ఆగస్టు 29 వార్తా ప్రభ ప్రతినిధి** కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలోని కందుకూరు రోడ్డులో మస్తానయ్య స్తూపం దగ్గర ఏర్పాటు చేసిన గణనాథుడికి సిఎస్ పురం మాజీ సింగిల్ విండో అధ్యక్షులు, టిడిపి నాయకులు బోయిళ్ళ నారాయణరెడ్డి గత కొద్ది సంవత్సరాలుగా గణపతి బొమ్మను బహుకరిస్తూ, గత మూడు సంవత్సరాలుగా 1, 01,116 రూపాయలు భూరి విరాళంగా ఇస్తున్నారు. శుక్రవారం గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు నీరు కట్టు నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో బోయిళ్ళ నారాయణరెడ్డి, సీఐ భీమానాయక్, పామూరు తాసిల్దార్ రామచంద్రుని వాసుదేవరావు విఘ్నేశ్వరుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గణేష్ ఉత్సవ కమిటీ వారు బోయిళ్ల నారాయణరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు టి కిషోర్ బాబు, వెంకటేశ్వర నాయక్, కొండా నరసింహులు, వాయునేని రాఘవ, పిడుగు శ్రీనివాసులు, గుత్తి మహేష్, కోడిగుంపల నాయబ్ రసూల్, తోట రవి, వరికూటి హనుమంతు తదితర టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## అందరినీ ఆకట్టుకున్న తోట కిషోర్ సందేశాత్మక చిత్రకళ





**చేజర్ల ఆగస్టు 29 (వార్తాప్రభ)** తెలుగు భాష దినోత్సవం సందర్భంగా చేజర్లకు చెందిన ప్రముఖ డ్రాయింగ్ మాస్టర్ తోట కిషోర్ కుమార్ రూపొందించిన సందేశాత్మక చిత్రం అందరి దృష్టిని ఆకర్షించింది.తన ప్రత్యేక శైలి సృజనాత్మకతతో చిత్రకళలో విభిన్నమైన స్థానం సంపాదించిన ఆయన ఇప్పటివరకు 3 సార్లు నేషనల్ లెవెల్ అవార్డులు ఒకసారి ఇంటర్నేషనల్ అవార్డును అందుకున్నారు. కళారంగంలోనే కాకుండా విద్యార్థులను ప్రోత్సహించడంలోనూ తోట కిషోర్ కుమార్ కృషి విశేషమని చెప్పాలి.ఈ ఏడాది స్కూల్ స్థాయిలో ఆయన శిక్షణ పొందిన విద్యార్థులు 3 గోల్డ్ మెడల్స్ 3 సిల్వర్ మెడల్స్ సాధించడం ఆయన ప్రతిభకు నిదర్శనం. తెలుగు భాష సాంస్కృతిక వైభవం ప్రతిబింబించేలా ఆయన రూపొందించిన ఈ చిత్రం భాషపై గౌరవాన్ని విలువలను గుర్తుచేస్తూ అందరినీ ఆకట్టుకుంది.స్థానిక ప్రజలు విద్యావేత్తలు ఆయన కృషిని అభినందిస్తూ ఇలాగే విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసే పనిలో ఆయన మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

## కృష్ణా జిల్లా ఇంఛార్జి వైద్య, ఆరోగ్య అధికారిగా డాక్టర్ అంబటి వెంకటరావు.



**మచిలీపట్నం ఆగస్టు 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కృష్ణా జిల్లా ఇంఛార్జి వైద్య, ఆరోగ్య అధికారిగా డాక్టర్ అంబటి వెంకటరావు నియమితులయ్యారు. ప్రస్తుతం కృష్ణా జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణిగా ఉన్న డా.సిహెచ్ శర్మిష్ఠ ఆగస్టు 31న రిటైర్ అవుతున్నారు. దీనితో జిల్లా టీబీ, ఎయిడ్స్ మరియు కుష్ఠు వ్యాధి నివారణాధికారి డా. అంబటి వెంకటరావుకు కృష్ణా జిల్లా ఇంఛార్జి వైద్య, ఆరోగ్య అధికారిగా పూర్తి అధనపు బాధ్యతలు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జూన్ 1, 1973లో జన్మించిన డా. వెంకటరావుది గుంటూరు జిల్లా పొన్నూరు. 1998లో కాకినాడ రంగరాయ మెడికల్ కాలేజీలో ఎంబీబీస్ పూర్తి చేశారు. 2001లో ఆంధ్ర మెడికల్ కాలేజీ నుండి టీబీ, చెస్ట్ కు సంబంధించి పోస్ట్ గ్రాడ్యుయేషన్ డిప్లొమా చేశారు. 2003లో కోడూరు హాస్పిటల్ లో సివిల్ అసిస్టెంట్ సర్జన్ గా కెరీర్ ప్రారంభించిన అంబటి... ఆ తరువాత తెనాలి జిల్లా ఆసుపత్రిలోను, బాపట్ల, గురజాల, పొన్నూరు, వేమూరు, మూల్పూరు లలో వైద్యాధికారిగా పనిచేశారు. గుంటూరు జిల్లా ఇంచార్జి డీటీసీఓ గా 6నెలల పాటు బాధ్యతలు నిర్వహించిన డా. వెంకటరావు... జులై 29, 2022 నుండి కృష్ణా జిల్లా టీబీ, ఎయిడ్స్ మరియు కుష్ఠు వ్యాధి నివారణాధికారిగా కొనసాగుతున్నారు.

## గణనాథుని పూజా కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**జగ్గయ్యపేట ఆగష్టు 29 (వార్తప్రభ)** పట్టణంలో గణేష్ ఉత్సవం సందర్భంగా వివిధ ప్రదేశాలలో ఏర్పాటు చేసిన గణనాధుని పూజా కార్యక్రమాలలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొన్నారు.డాంగే నగర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారుఅదే విధంగా డాంగే నగర్ పెద్దాయన వీధిలో గణేష్ ఉత్సవ కమిటీ నిర్వహించిన పూజల్లో కూడా పాల్గొని గణనాధుని ఆశీర్వాదం అందుకున్నారు.రైతు మార్కెట్లో ఏర్పాటు చేసిన గణనాధుని పూజా కార్యక్రమంలోనూ ఎమ్మెల్యే హాజరై ప్రత్యేక పూజలు చేశారు.

## కొక్కిలిగడ్డ కోదండరామయ్య మరణ వార్త బాధాకరం

### - మంత్రి కొల్లు రవీంద్ర.



**మచిలీపట్నం ఆగస్టు 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్టణ తీర ప్రాంతం అభివృద్ధి సాధించాలని వారు నిత్యం తపించారు . పోర్టు సాధన ఉద్యమం లో గానీ , పులిగడ్డ - పెనుమూడి కోస్తా జతీయ రహదారి మచిలీపట్టణం మీదుగా మాత్రమే నిర్మిచాలని జరిగిన ఉద్యమములో గానీ ప్రధాన భూమిక పోషించడమే కాక మచిలీపట్టణం - రేపల్లె రైల్వే లైన్ సాధించాలని నిత్యం రైల్వే మినిస్టర్స్ కి లేఖలు రాస్తూ రైల్వే లైన్ ప్రాధాన్యతను గురించి ప్రజా ప్రతినిధులకు ప్రాతినిధ్యం చేస్తూ .. పట్టువదలని విక్రమార్కుడి ల ఒంటరిగా లక్ష్యం వైపు ప్రయాణిస్తూ .. కేంద్ర ప్రభుత్వం మచిలీపట్టణం - రేపల్లె రైల్వే లైన్ సర్వే కు నిధులు కేటాయించడానికి అయన వంతు చేసిన ప్రయత్నాన్ని విస్మరించలేం అని మంత్రి కొల్లు రవీంద్ర కోకిలగడ్డ కోదండ రామయ్య కొనియాడారు. గురువారం రాత్రి స్వర్గస్తులైన కొక్కిలిగడ్డ కోదండ రామయ్య భౌతిక కాయాన్ని పరామర్శించి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.మెడికల్ డిపార్టుమెంటు లో చిరు ఉద్యోగాన్ని నిర్వహించి .. పదవి విరమణ అనంతరం .. వారికి వచ్చే పెన్షన్ ను ఈ ప్రాంత అభివృద్ధికి జరిగే ఉద్యమాలకు వెచ్చిస్తూ .. ఈ ప్రాంతం విజయవాడ కంటే ఎక్కువ అభివృద్ధి ని సంతరించుకున్న ప్రాంతంగ విరాజిల్లాలని నిత్యం తపించిన తపోధనులు కొక్కిలిగడ్డ కోదండరామయ్య స్వర్గ ప్రాప్తం చెందడం నిజంగా ఈ ప్రాంత అభివృద్ధికి తీరని లోటు అని వారికి శోకతప్త హృదయంతో మంత్రి నివాళులర్పించారు. అనంతరం మంత్రి ,ఆయన అంతిమయాత్రలో పాల్గొన్నారు. కోదండ రామయ్య మరణ వార్త విని నగరంలోని పలువురు ఆయనకు శ్రద్ధాంజలి ఘటించారు. తండ్రిని కోల్పోయిన ఉపాధ్యాయులు కొక్కిలిగడ్డ పోతరాజు ధైర్యంగా ఉండాలని, భౌతికంగా ఆయన మనతో లేకపోయినా ఆయన జ్ఞాపకాలు నిరంతరం మనతోనే ఉంటాయని సానుభూతి తెలిపారు.

## స్పోర్ట్స్ డే సందర్భంగా ఆశాజ్యోతి లో వికలాంగ పిల్లలకు ఆటల పోటీలు

**హనుమాన్ జంక్షన్, ఆగస్ట్ 29(వార్తాప్రభ)** నేషనల్ స్పోర్ట్స్ డే పురస్కరించుకొని శుక్రవారం హనుమాన్ జంక్షన్ ఆశాజ్యోతి వికలాంగుల పాఠశాలలో ఆటల పోటీలు నిర్వహించారు. కేరంబోర్డ్, చిత్రలేఖనం, హ్యాండ్ బల్ తదితర అంశాలను వికలాంగులకు పోటీలు నిర్వహించారు. 29, 30, 31. మూడు రోజుల పాటు స్పోర్ట్స్ డే నిర్వహిస్తారు. 31 వ తేదీ ఏలూరు లో జరిగే ఆటల పోటీల్లో ఆశాజ్యోతి పిల్లలు పాల్గొంటారని నిర్వాహకులు మరీదు మాధవీ లత, మరీదు వెంకటస్వామి తెలిపారు.



## ఆడబిడ్డలను ఆర్థికంగా బరోపేతం చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం-. కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం ఆగస్టు 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఆడబిడ్డలను ఆర్థికంగా బరోపేతం చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం విజయవంతమైనందుకు శుక్రవారం ఉదయం నగరంలోని టీటీడీ కల్యాణ మండపంలో మహిళలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. తొలుత వ్యవహారిక భాష ఉద్యమ పితామహులు గిడుగు వెంకట రామమూర్తి పంతులు గారి జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి రాష్ట్ర మంత్రివర్యులు, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావుతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన తెలుగు భాష అభివృద్ధికి చేసిన సేవలను వారు కొనియాడారు.అనంతరం మంత్రివర్యులు మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ ఆడబిడ్డల్లో చైతన్యం తెచ్చి, మహిళలకు పద్మావతి విశ్వవిద్యాలయం నెలకొల్పి, రిజర్వేషన్లు, ఆస్తి హక్కును కల్పించిన ఘనత ఆనాటి ముఖ్యమంత్రి అన్న నందమూరి తారక రామారావుకే దక్కుతుందన్నారు.ఆడబిడ్డలను మరింత ముందుకు తీసుకుపోయిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కే దక్కుతుందన్నారు. డ్వాక్రా సంఘాలను పెట్టడం, సాఫ్ట్వేర్ రంగంలో మహిళలకు ప్రోత్సహించి విదేశాలకు పంపడం, ఆడబిడ్డలు ఇబ్బంది పడకుండా దీపం పథకం కింద సంవత్సరానికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్ ల సరఫరా, తల్లికి వందనం పథకం కింద ఇంట్లో ఎంతమంది చదువుకునే పిల్లలు ఉంటే అందరికీ 15 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నామన్నారు., తల్లికి వందనం పథకం కింద రాష్ట్రంలో 68 లక్షల మంది మహిళలు లబ్ధి పొందుతున్నారన్నారు. ఉచిత బస్సు ప్రయాణ పథకం కింద రాష్ట్రంలో ఉన్న బస్సులలో 74% బస్సులను కేటాయించారని, చిన్న చిన్న పనులు చేసుకునే మహిళలు 1500 నుంచి 2000 రూపాయల నెలవారీ ఖర్చులు ఆదా కావాలని, ఆ డబ్బులు వేరే విధంగా ఉపయోగించుకోవాలని, డ్వాక్రా సంఘాల ద్వారా వచ్చిన డబ్బుతో ఎం ఎస్ ఎం ఈ చిన్న తరహా పరిశ్రమలు ఏర్పాటు చేసుకుని ఆర్థికంగా మరింత బలోపేతం కావాలని ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందన్నారు. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయిందని ముఖ్యంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం పట్ల మహిళల్లో అద్భుతమైన స్పందన ఉందన్నారు.రాబోయే రోజుల్లో మహిళలను మరింత బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలు చేపట్టబోతోందని వాటన్నిటిని మహిళలు అందిపుచ్చుకోవాలన్నారు..యోగాంధ్ర కార్యక్రమంతో ప్రపంచ రికార్డు సృష్టించామని ప్రతి ఒక్క ఇంటిలో అందరూ యోగా సాధన చేసి ఆరోగ్యంగా ఉండాలన్నదే తమ ప్రభుత్వ ఆశయమన్నారుగతంలో మచిలీపట్నం విజయవాడకు 4 వరుసల జాతీయ రహదారిని నిర్మించేందుకు కృషి చేశామన్నారు.అలాగే నేడు మచిలీపట్నం విజయవాడకు 6 వరుసల జాతీయ రహదారి నిర్మించేందుకు కేంద్రమంత్రి నితిన్ ఘట్కరితో మాట్లాడామని, 2600 కోట్ల రూపాయల వ్యయంతో ఆ రహదారి మంజూరు చేయడం జరిగిందన్నారు.మచిలీపట్నం నుండి రేపల్లె వరకు 45 కిలోమీటర్ల రైల్వే లైన్ పొడిగింపు కార్యరూపం దాల్చిందని, ఇందుకోసం 3 నెలల క్రితం కేంద్ర మంత్రితో మాట్లాడామని అన్ని ప్రయత్నాలు చేశామని 2 సంవత్సరాలలో పూర్తి చేయడానికి కార్యాచరణ ప్రణాళికలు తయారు చేయడం జరుగుతుందన్నారు. ఈ రైల్వే లైన్ కోసం పోరాటం చేసిన బందరు నివాసి కొక్కిలిగడ్డ కోదండరామయ్య నేడు చనిపోవడం బాధాకరమన్నారు.రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తోందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం స్త్రీ శక్తి పథకం విజయవంతం అయిందన్నారురాష్ట్రంలో 10,500 బస్సులు ఉండగా అందులో 75% 8,500 బస్సులను మహిళల కోసం ఉచిత బస్సు పథకానికి కేటాయించామన్నారు తాము అనుకున్న అంచనాలు మించిపోయాయని, రోజుకు ఆర్టీసీకి 5 కోట్ల రూపాయల నష్టం వస్తుందని అంచనా వేశామని, అయితే 7.5 కోట్ల రూపాయల నష్టం వస్తుందన్నారు. ఇప్పటివరకు 2 కోట్ల 40 లక్షల మంది మహిళలు ఈ ఉచిత బస్సు ప్రయాణ పథకాన్ని వినియోగించుకున్నారన్నారు. గతంలో బస్సులలో మహిళలు పెద్దగా లేకుండా వెలవెలబోయే వన్నారు. ప్రయాణించేది తక్కువగా ఉండేదని నేడు మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు చేస్తుండడంతో మహిళలు అధికంగా ప్రయాణం చేస్తున్నారన్నారు ప్రస్తుతం ఉన్న బస్సులు చాలక పోవడంతో మరో 1,380 కొత్త బస్సులను సరఫరా చేయాలని ఉత్తర్వులు ఇచ్చామన్నారు దశలవారీగా బస్సులు పెంచే ఏర్పాటు చేస్తామన్నారు బస్సుల కొరత లేకుండా చూస్తామన్నారు.ఈ సందర్భంగా బందరువాసి ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ సభ్యులు జీ ధనలక్ష్మిని మంత్రి , ఆర్టీసీ చైర్మన్ ఘనంగా శాలువతో ఘనంగా సత్కరించారు. తదనంతరం మహిళా లబ్ధిదారులకు మంత్రివర్యులు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. మహిళలతో కలిసి మంత్రివర్యులు, ఆర్టీసీ చైర్మన్ గ్రూప్ ఫోటో దిగారు. తదుపరి మంత్రివర్యులు మహిళలకు భోజనం వడ్డించి వారితో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి హరిహరనాథ్, ఆర్టిసి ఆర్ఎం వెంకటేశ్వర్లు, డిఎం పెద్దిరాజు, మచిలీపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుంచె దుర్గాప్రసాద్, కార్పొరేటర్లు అనిత, సమతాకీర్తి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్లు గొర్రెపాటి గోపీచంద్, రొండి కృష్ణ, మున్సిపల్ మాజీ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్, మాజీ వైస్ చైర్మన్ కాశీ విశ్వనాథ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీచైర్మన్ గోపు సత్యనారాయణ, ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు విద్యాసాగర్, స్థానిక నాయకులు ఫణి కుమార్ పలువురు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎల్ బి ఆర్ సి ఇ లో నేషనల్ స్పోర్ట్స్ డే సెలబ్రేషన్స్





**మైలవరం ఆగస్టు 29 :(వార్తా ప్రభ ప్రతినిధి):**నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో వాలీబాల్, త్రో బాల్, బాడ్మింటన్ పోటీలు జరిగాయి.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.కె. అప్పారావు మాట్లాడుతూ మేజర్ ద్యాన్ చంద్ పుట్టిన రోజుని మనదేశ జాతీయ క్రీడా దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. మన దేశానికి హాకీ రంగంలో ఎనలేని కీర్తిని సంపాదించారు.మేజర్ ద్యాన్ చంద్ పుట్టిన రోజు సందర్భంగా ప్రతీ ఏటా కళాశాలలోని అధ్యాపక అద్యపకేతర సిబ్బంది కి మరియు విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహిస్తున్నామని తెలియ చేశారు.మేజర్ ద్యాన్ చంద్ యొక్క స్ఫూర్తితో ప్రతీ యొక్క విద్యార్ధి శ్రమించి కృషిచేసి మన దేశ కీర్తికి తోడ్పడాలని విద్యార్థులకు సందేశాన్ని ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ జి.శ్రీనివాస రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డా.బి.రమేష్ రెడ్డి, ఫీజికల్ డైరెక్టర్స్ డా.యన్.వి.రాజ్ కుమార్, యస్.దుర్గా రెడ్డి, శ్రీమతి.బేబీ రాణిలు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎరువుల బ్లాక్ మార్కెట్‌కు చెక్

**రైతు ప్రయోజనం కోసం కట్టుదిట్టమైన చర్యలు**
**రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి**



**నందిగామ ఆగస్టు 29 (వార్త ప్రభ):** నియోజకవర్గంలో రైతుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టిందని.బ్లాక్ మార్కెట్లో ఎరువుల విక్రయాలను సహించబోమని తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి అమ్మినేని జ్వాలా ప్రసాద్ తెలిపారు. శుక్రవారం జ్వాల మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఆదేశాల మేరకు ఇకపై రైతన్నలు ఎరువుల కోసం రైతు సేవ కేంద్రాలు, సహకార సొసైటీల ద్వారా ప్రభుత్వ నిర్ణయించిన ధరలకే యూరియా, డీఏపీ వంటి ఎరువుల బస్తాలను పొందగలరని తెలిపారు.రైతన్నలు పొలం పాస్ పుస్తకం మరియు ఆధార్ కార్డు తో పాటు మండల వ్యవసాయ శాఖాధికారిని రసీదును పొంది ఈ రసీదును చూపించి ఎరువుల షాపుల ద్వారా తమ అవసరానికి అనుగుణంగా ఎరువులను సులభంగా తీసుకోవచ్చని తెలియజేశారు.ఈ చర్యల ద్వారా రైతులకు ఎరువులు ఎం ఆర్ పి ధరలకు అందడంతో పాటు బ్లాక్ మార్కెట్ దందాలకు అడ్డుకట్ట పడుతుందని అన్నారు."రైతన్నల ప్రయోజనం కోసం ఎల్లప్పుడూ అండగా ఉంటామని, ఎరువుల కొరత లేకుండా ప్రతి రైతుకు అవసరమైన మేరకు ఎరువులను అందిస్తామని జ్వాలా ప్రసాద్ పేర్కొన్నారు.

## చిరంజీవిని కుమారి జ్ఞాపకార్థంగా తెలుగు భాషా దినోత్సవం



**కాకినాడ ఆగస్టు 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**స్థానిక విద్యుత్ నగర్ ఐడియల్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వారు నిర్వహించిన చిరంజీవిని కుమారి జ్ఞాపకార్థం తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని అనేక పోటీలను నిర్వహించడమైనది. కాకినాడ నందు గల సుమారు 30 ప్రముఖ పాఠశాలలు పోటీలలో పాలుపంచుకున్నాయి. ఈ కార్యక్రమానికి రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు స్థానిక ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖర్, ప్రముఖ కవి రవి మంత్రి పాల్గొన్నారు.ఈ పోటీలలో ప్రముఖ విద్యా సంస్థ జగన్నాధపురం కాకినాడ సెయింట్ జేవియర్స్ హై స్కూల్ విద్యార్థులు తెలుగు పాటల పోటీ క్విజ్ కార్యక్రమాలలో రెండిటి నందు ద్వితీయ బహుమతిని సాధించారు.ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ ప్రిన్సిపల్ సునాలిని పిల్లలకు శుభాభివందనాలు తెలియజేశారు.

# ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే సహించేది లేదు

**సాదాసీదాగా సాగిన మున్సిపల్ కౌన్సిల్ సమావేశం**



**ఇబ్రహీంపట్నం, ఆగస్టు 29 (వార్తా ప్రభ ప్రతినిధి):** కొండపల్లి పట్టణ పరిధిలో ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే సహించేది లేదని మున్సిపల్ చైర్మన్ చెన్నుబోయిన చిట్టి బాబు హెచ్చరించారు. కొండపల్లి మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం కౌన్సిల్ సమావేశం సాదాసీదాగా జరిగింది. సమావేశానికి చైర్మన్ చిట్టిబాబు అధ్యక్షత వహించారు. ప్రభుత్వ స్థలాలను ఇష్టారాజ్యంగా కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేస్తున్న విషయాన్ని సభ్యులు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. చైర్మన్ మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులు, అధికారులపై ఉందన్నారు. కబ్జాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు. కబ్జా స్థలాలకు పన్నులు విధించే అధికారులు చర్యలకు బాధ్యులు అవుతారని హెచ్చరించారు. కబ్జాదారులకు నోటీసులతో సరిపెట్టకుండా క్రిమినల్ కేసులు పెట్టాలని సమావేశం తీర్మానించింది. జీరో అవర్ లో పలువురు అధికార, ప్రతిపక్ష సభ్యుల వార్డుల్లో తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, వీధి లైట్లు, డ్రెయినేజీ సమస్యలను వివరించారు. వీటిపై చైర్మన్ చిట్టిబాబు మాట్లాడుతూ ప్రాధాన్యత క్రమంలో అన్ని సమస్యలు పరిష్కరించనున్నట్లు తెలిపారు. వచ్చే సమావేశానికి అన్ని శాఖల అధికారులు హాజరయ్యే విధంగా చూడాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. వీధి దీపాలు, బ్లీచింగ్, ట్రాక్టర్ల మరమ్మతులు, ఇతర సామగ్రి కొనుగోలు, వివిధ అభివృద్ధి పనులకు సమావేశం ఆమోదం తెలిపింది. సమావేశంలో మున్సిపల్ ఇన్ చార్జి కమిషనర్ మోష్మీ గినియా, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు అన్నప్రసాద వితరణ చేసిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



**జగ్గయ్యపేట ఆగస్టు 29 (వార్తప్రభ)** పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సదరన్ సర్టిఫికెట్ల కొరకు వచ్చిన దివ్యాంగులు, అలాగే చికిత్స కోసం వచ్చిన పేషెంట్లు భోజనానికి ఎటువంటి ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య ప్రత్యేకంగా అల్పాహారాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం స్వయంగా అన్నప్రసాదాన్ని వితరణ చేసి, హాజరైన వారితో మాట్లాడి వారి సమస్యలను ఆరా తీశారు.ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ, కౌన్సిలర్ పేరం సైదేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనం ఊరేగింపులకు డిజె సౌండ్ సిస్టం కు అనుమతి లేదు.

**నిబంధనలు పాటించకపోతే చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం పోలీసు వారు.**
**డీజే మరియు టెంట్ హౌస్ యజమానులు చట్ట నిబంధనలు పాటించాలి.**



**కైకలూరు ఆగస్టు 29 (వార్తా ప్రభ)** ఏలూరు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ కె.ప్రతాప్ శివ కిషోర్, ఐపీఎస్ ఏలూరు డిఎస్పీ డి. శ్రావణ్ కుమార్ ఆదేశాలపై కైకలూరు టౌన్ ఇన్స్పెక్టర్ కృష్ణ , కైకలూరు రూరల్ ఇన్స్పెక్టర్ వి రవికుమార్ మరియు ఎస్ఐ ఆర్. శ్రీనివాస్, కైకలూరు రూరల్ ఎస్ఐ రాంబాబు వినాయక నిమజ్జనం ఊరేగింపు నేపథ్యంలో డీజే సౌండ్ సిస్టమ్‌లకు అనుమతి లేదని డీజే ఓనర్స్ మరియు టెంట్ హౌస్ యజమానులతో సమావేశం నిర్వహించారు.వినాయక విగ్రహాల ఊరేగింపులో డీజే సౌండ్ సిస్టమ్ వినియోగం వల్ల సమాజంలో కలిగే అశాంతి, శబ్ద కాలుష్యం అంశాలు ప్రధానంగా ఉన్నాయి. డీజే మరియు టెంట్ హౌస్ యజమానులు చట్ట నిబంధనల వంటి నియమనిబంధనలను గమనించి పాటించవలసిందిగా స్పష్టం చేశారు.అలాగే, ఈ పండుగ యొక్క స్వభావం, ప్రజా ఆచరణకు అనుగుణంగా, దైనందిన జీవనశైలిలో అంతర్గత మరియు సామూహిక శాంతిని కాపాడేందుకు సహకరించాలని కూడా సూచనలు ఇచ్చారు. అవి పాటించకపోతే, చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## హై స్కూల్ ప్లస్ లో ఉన్న ఖాళీలను అర్హులైన స్కూల్ అసిస్టెంట్లతో వెంటనే భర్తీ చేయాలి.

**నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్**

**విజయవాడ, ఆగస్టు 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్రంలో ఖాళీగా ఉన్న దాదాపు 800(560 పనిచేస్తున్నారు) బాలికల హై స్కూల్ ప్లస్ లలో డిప్లయ్డ్ స్కూల్ అసిస్టెంట్స్ (పిజిటి) ఖాళీలను డిప్లయ్మెంట్ పద్ధతిలో స్కూల్ అసిస్టెంట్ లతో భర్తీ చేయాలని పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ ని విజ్ఞప్తి చేసినట్లు నవ్యాంధ్ర టీచర్స్ అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హరికృష్ణ మరియు మాగంటి శ్రీనివాస రావులు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.మన రాష్ట్రంలో బాలికల గ్రాస్ ఎన్రోల్మెంట్ పెంచే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన మండలానికి ఒక బాలికల హైస్కూల్ ప్లస్ పాఠశాలల్లో అధ్యాపకులు లేక విద్యార్థులు నష్టపోతున్న విషయాన్ని తమ దృష్టికి తీసుకువస్తూ ఉన్నాము అనీ ఇప్పటికే ఆర్థిక శాఖ అనుమతి పొందిన 1752 స్కూల్ అసిస్టెంట్ పోస్టులలో దాదాపు 800 పైన వివిధ కారణాలతో ఖాళీగా ఉన్న దరిమిలా ఆ ఖాళీలను అర్హత కలిగిన స్కూల్ అసిస్టెంట్ లతో డిప్లయ్మెంట్ పద్ధతిలో పి జి టి లుగా భర్తీ చేయాలని విజ్ఞప్తి చేశారు. కొన్ని మండలాల్లో బాలికలు ఆశించిన కోర్సు లు అందుబాటులో లేక విద్యార్థులు చేరలేదు అనీ ఇలాంటి పాఠశాలల్లో బాలికల సౌలభ్యం కోసం సైన్స్ గ్రూప్ మరియూ ఆర్ట్స్ గ్రూప్ లను రెంటినీ అందుబాటులో ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు

# మంత్రి ఆనం చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

**చేజర్ల మండలంలో 14 మంది లబ్ధిదారులకు అందజేత**



**చేజర్ల ఆగస్టు 29 (వార్తాప్రభ)** నెల్లూరు సంతపేటలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆత్మకూరు నియోజకవర్గ పరిధిలోని చేజర్ల మండలం బాధిత కుటుంబ లబ్ధిదారులకు వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉదారంగా ఆర్థిక సాయం అందించి అండగా నిలుస్తున్నారని దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తెలియజేశారు.కాగా చేజర్ల మండలంలో 14 మంది లబ్ధిదారులకు గాను 11,10,826 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు.చేజర్ల గ్రామ సచివాలయంలో రావి పెంచల రెడ్డికి పాడేరు గ్రామ సచివాలయంలో గోనుగుంట సుదర్శనకి పొదలకూరు అనూషకి షేక్ మస్తానమ్మకి గోనుగుంట బాలకృష్ణయ్యకి మాముడూరు గ్రామ సచివాలయంలో దేవిశెట్టి వెంకటసుబ్బయ్యకి కర్రిపోగు చిన్నయ్యకి వావిలేరు గ్రామ సచివాలయంలో గోనుగుంట రత్నమ్మకి జి కళ్యాణ్ కి అనంతనేని ప్రమీలకి నాగులవెల్లటూరు గ్రామ సచివాలయంలో కొమ్మి సింహాద్రికి చావా ఇందుశేఖర్ కి ఏటూరు గ్రామ సచివాలయంలో పోలిపోగు పెంచలయ్యకి యనమదల గ్రామ సచివాలయంలో ఉలవ రామానాయుడుకి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు నియోజవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తాళ్లూరి గిరినాయుడు చేజర్ల మండలం టిడిపి అధ్యక్షుడు షేక్ సిరాజుద్దీన్ మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు రావి లక్ష్మీనరసారెడ్డి తదితర టిడిపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యోగం పెద్దది బాధ్యత చిన్నది.




**మచిలీపట్నం ఆగస్టు 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)** మచిలీపట్నం లోని నారాయణపురం కాలనీ మున్సిపల్ స్కూల్ నందు న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి కె.వి రామకృష్ణయ్య విద్యార్థిని విద్యార్థులకు చైల్డ్ మ్యారేజెస్ గురించి వాటి వలన కలిగే నష్టాల గురించి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్జి మాట్లాడుతున్న సమయంలో బాధ్యతగల ప్రొబేషన్ ఎస్ఐ చందన బాధ్యత రాహిత్యంగా ప్రవర్తించిన తీరును పలువురు విమర్శిస్తున్నారు. సంచార జాతులలో బాల్య వివాహాలను ఉద్దేశించి మాట్లాడుతున్న సమయంలో ఎస్సై చందన తన ఫోన్ తో ఇతరులతో చాటింగ్ చేయడంను కొందరు ఆమెను విమర్శించారు.సమాజం లో బాధ్యత గల ఉద్యోగం చేస్తున్న ఆమె సాక్షాత్తు కృష్ణాజిల్లా సీనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతున్న సమయంలో ఇతరులతో ఫోన్లో చాటింగ్ చేస్తున్న దృశ్యం కెమెరాలో రికార్డు అయింది. ప్రొబేషన్ సమయంలోనే ఎస్సై ఉన్నతాధికారుల సమక్షంలోనే ఆమె చాటింగ్ చేయడం గమనార్హం. చిలకలపూడి పోలీస్ స్టేషన్ లో ప్రొబేషన్ ఎస్సైగా చేస్తున్న ఉద్యోగం పెద్దది బాధ్యత చిన్నదని తెలుస్తోంది.

## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన టిడిపి నేత గోపు సత్యనారాయణ



**మచిలీపట్నం ఆగస్టు 29 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ప్రభుత్వ వ్యవస్థలలో పారదర్శకతను పెంచి, లబ్ధిదారులు సులభంగా సేవలు అందించేందుకు ప్రభుత్వం ఈ స్మార్ట్ కార్డులను ప్రవేశపెట్టిందని కృష్ణా జిల్లా రైతు అధ్యక్షులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపు సత్యనారాయణ అన్నారు.ప్రభుత్వం నూతనముగా ప్రవేశపెట్టిన స్మార్ట్ రైస్ కార్డులను లబ్ధిదారులకు స్థానిక పార్టీ నేతలతో మచిలీపట్నం రూరల్ మండలం కానూరు గ్రామంలో ప్రజలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా అర్హులైన ప్రతి ఒక్కరికి స్మార్ట్ కార్డులు ప్రభుత్వం అందిస్తున్నాను. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ వెంకటేశ్వర రావు, వీఆర్వో దాస్, పీత రాము, బోలిశెట్టి నాని, గోపు వెంకట రమణ, వంకా కాశీ, బోట్ల సాయి మోపిదేవి, బోట్ల వెంకటేశ్వరరావు, ఆముదలపల్లి వెంకటేశ్వరరావు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మాతృభాషా దినోత్సవం మరియు జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు





**హనుమాన్ జంక్షన్, ఆగస్టు 29(వార్తాప్రభ)** ఏలూరు జిల్లా నూజివీడు మండలం మద్దాయి కుంట గ్రామం జిల్లా పరిషత్ హై స్కూల్ నందు మాతృభాషా దినోత్సవం మరియు జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు శుక్రవారం ఘనంగా హెచ్ఎం దారపురెడ్డి భాస్కరరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భాస్కర్ రావు మాట్లాడుతూ హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ పుట్టినరోజు సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవంను, గిడుగు రామ్మూర్తి పంతులు జయంతి వేడుకలు మాతృభాషా దినోత్సవం జరుప నున్నట్లు తెలిపారు. గ్రాంథిక భాషలోని తెలుగును వ్యవహారిక భాషలోకి తీసుకొస్తూ, తీయనైన అమ్మ భాషా తెలుగుని తెలుగు వాళ్ళందరూ ఐకమత్యంగా ఉండాలని ప్రధానోపాధ్యాయులు భాస్కరరావు సూచించారు. తెలుగు ఉపాధ్యాయులు శివ నాగరాజ్ మాట్లాడుతూ తెలుగు భాష అజంత భాషను కృష్ణ దేవరాయలు సిపి బ్రౌన్ వంటి విదేశీయులు కూడా తెలుగు భాషా గొప్పతనాన్ని కొనియాడరని, శ్రీకృష్ణదేవరాయలు , రాజరాజ నరేంద్రుడు వంటి రాజుల తమ ఆస్థానంలో తెలుగు భాష కవులకు అత్యంత ప్రాధాన్యం ఇచ్చారని, నన్నయ తిక్కన ఎర్రన పోతన శ్రీనాధుడు వంటి ప్రాచీన కవులు గురజాడ, గుర్రం జాషువా, విశ్వనాథ సత్యనారాయణ, రావూరి భరద్వాజ వంటి ఆధునిక కవులు తెలుగు భాషకు విశేష సేవ చేశారని తెలుగువారుగా వారిని మనం మరువరాదని తెలిపారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, ప్రశ్నావళి, వకృత్వం పోటీలు గిడుగు రామమూర్తి పంతులు జీవిత విశేషాలు పై పోటీలు నిర్వహించి విద్యార్థులకు ప్రోత్సహ బహుమతులు అందించారు.

## బార్ అసోసియేషన్ న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన

**జగ్గయ్యపేట ఆగస్టు 29(వార్తాప్రభ)** బాపట్ల బార్ అసోసియేషన్ న్యాయవాది టి. విజయకుమార్ పై పోలీసుల అక్రమ చర్యలను నిరసిస్తూ జగ్గయ్యపేట బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అన్నెపాగ సుందరరావు ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించి నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ న్యాయవాదుల రక్షణ చట్టం తక్షణ అమలుకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అన్నెపాగ సుందరరావు,దాసరి నాగేశ్వరావు,గొనెల వెంకటేశ్వర్లు, శ్రీనివాస గౌడ్,ఆంజనేయులు, మన్నెం మురళి,పూల నాగరాజు, రావూరి ప్రసాద్, మనోహర్, గురువులు రాజు, అశోక్, నరేష్, పల్లపు రవి,భిక్షమయ్య, జోత్స, అమ్ములు తదితరులు పాల్గొన్నారు.

# న్యాయం జరగకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేస్తా-సేన దినపత్రిక ఎడిటర్.

**● కుత్ర దారులను వెంటనే అరెస్టు చేయాలి.రాష్ట్ర కాపు జేపీసీ అధ్యక్షుడు చందు జనార్ధన్ డిమాండ్. ● ఎడిటర్ ఏవి శ్రీనివాసరావుకు సంఘీభావం తెలుపడానికి భారీగా తరలివచ్చిన కాపు నాయకులు. ● కుట్రదారులపై కఠినచర్యలు తీసుకోవాలి ● సేనాధిపతి ఎవి శ్రీనివాసరావు కుటుంబానికి అండగా ఉంటాం ● ఘటన జరిగి అయిదురోజులైన ఎఫ్ఎస్ఐఆర్ నమోదుకు చేయకపోవటం శోచనీయం**

**కైకలూరు ఆగస్టు 29 (వార్తా ప్రభ)** బాధిత కుటుంబానికి పోలీసులు రక్షణ కల్పించాలి : రాష్ట్ర కాపు జేపీసీ డిమాండ్. సేనాధిపతి ఎవి శ్రీనివాసరావు కుమారుడిపై జరిగిన దాడికి కారకులైన కుట్రదారులను, నిందితులను తక్షణం అరెస్టు చేసి చట్టరీత్యా కఠినచర్యలు తీసుకోవాలని రాష్ట్ర కాపు జేపీసీ అధ్యక్షుడు చందు జనార్ధన్ డిమాండ్ చేశారు. సేనాధిపతి తనయుడు రాజేష్ ప్రయాణిస్తున్న కారుపై ఆదివారం అర్ధరాత్రి ఏలూరు-కైకలూరు రహదారిలో తమ్మిలేరు వంతెనపై కిరాయి దుండగులు రాళ్ల దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో శుక్రవారం రాష్ట్ర కాపు జేపీసీతోపాటు నియోజకవర్గంలోని పలువురు కాపు పెద్దలు స్థానిక కోరుకొల్లు రోడ్డులోని ఎవి శ్రీనివాసరావు నివాసానికి వెళ్లి బాధిత కుటుంబసభ్యులను పరామర్శించి తామంతా కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. రాజేష్పై జరిగిన దాడిని తీవ్రంగా ఖండించారు. ఘటనకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అనంతరం పెద్ద ఎత్తున సమావేశం నిర్వహించారు. సమావేశంలో రాష్ట్ర కాపు జేపీసీ అధ్యక్షుడు చందు జనార్ధన్, కాపు జేపీసీ నాయకుడు ఆకుల శ్రీనివాసరావు లు మాట్లాడుతూ.. కాపు కుటుంబంపై జరిగిన దాడిని తీవ్రంగా పరిగణిస్తున్నామన్నారు. విజయవాడ నుంచి కైకలూరు కారులో వస్తున్న రాజేష్పై దుండగులు కాపుకాసి రాళ్లదాడి చేసి హత్యాయత్నానికి పాల్పడటం దారుణమన్నారు. మూడుదశాబ్దాలకు పైబడి పాత్రికేయ వ్యవస్థలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్న సీనియర్ పాత్రికేయుడు, ఎపియుడబ్ల్యుజె రాష్ట్ర నాయకుడు ఎ.వి.శ్రీనివాసరావు కుమారుడిపై దాడి అత్యంత అమానుషమన్నారు.దాడికి పాల్పడిన దుండగులను, కుట్రదారుడు గుంటూరు శివపై బాధితుడు వెంకటరాజేష్ ఏలూరు రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేసి అయిదు రోజులైనా నేటికీ ఎఫ్ఎస్ఐఆర్ నమోదు చేయకపోవటం శోచనీయమన్నారు. ఘటనకు కారకులైన వారిని తక్షణం అరెస్టు చేసి చట్టరీత్యా కఠినంగా శిక్షించాలని తమ మిత్రుడు, బాధితుడు ఎ.వి. శ్రీనివాసరావు డిమాండ్ చేస్తున్నారని, ఘటనకు కారకుడైన వారు ఆర్థికంగా, రాజకీయంగా బలవంతుడు కావటంతో తన కుమారుడు రాజేష్ తోపాటు కుటుంబసభ్యులకు ప్రాణహాని ఉందని ఆందోళన చెందుతున్నాడని, రాష్ట్ర ప్రభుత్వం, పోలీసులు బాధితుడు రాజేష్ తోపాటు కుటుంబసభ్యులకు రక్షణ



కల్పించాలని డిజిపిని డిమాండ్ చేశారు. దారికాసి రాజేష్ ప్రయాణిస్తున్న కారుపై దుండగులు రాళ్లదాడికి పాల్పడి భయానకం సృష్టించారని, దాడి జరిగి అయిదు రోజులైనా పోలీసులు కుట్రదారులను అరెస్టు చేయకపోవటంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. తక్షణం అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు.

**బాధితుల నిర్ణయమే ఎమ్మెల్యే డా. కామినేనికి చెబుతా : కమ్మిలి** మాజీ ఎమ్మెల్సీ, కాపు సామాజికవర్గ సీనియర్ నాయకుడు కమ్మిలి విఠల్రావు మాట్లాడుతూ.. ఘటనపై ఎమ్మెల్యే డా. కామినేని శ్రీనివాస్ స్పందించారని, వారి సూచన మేరకు తాను ఈ సమావేశంలో పాల్గొనన్నారు. బాధితులతో మాట్లాడి ఘటనకు బాధ్యులనై వారిపై కేసు కావాలా.., లేక రాజీ కావాలో తెలుసుకోమన్నారని, ఎమ్మెల్యే డా. కామినేని తరపున తాను, బాధితుడు ఎవి శ్రీనివాసరావు తరపున ఎవరైన పెద్ద మనిషి వస్తే ఇరుపక్షాలు కూర్చుని మాట్లాడుకుని రాజీమార్గం ద్వారా సమస్యను పరిష్కరించుకుందామని, లేకుంటే కుట్రదారులు, నిందితులపై కేసు కావాలంటే ఆవిధంగా ముందుకు సాగుదామని, బాధిత కుటుంబం ఏ నిర్ణయం తీసుకుంటే తాను ఆ నిర్ణయాన్ని ఎమ్మెల్యే డా. కామినేని దృష్టికి తీసుకువెళతాని సమావేశంలో కమ్మిలి విఠల్రావు పేర్కొన్నారు.

**రాజీపడే ప్రసక్తే లేదు : ఎవి శ్రీనివాసరావు** తన కుమారుడు రాజేష్ పై జరిగిన దాడి తమ మొత్తం కుటుంబంపై జరిగిన దాడిగా భావిస్తున్నామని, ఈ విషయంలో తాను ఎట్టి పరిస్థితుల్లో రాజీపడే ప్రసక్తే లేదని బాధితుడి తండ్రి, సేనాధిపతి ఎ.వి. శ్రీనివాసరావు స్పష్టం చేశారు. సుమారు మూడున్నర దశాబ్దాలుగా తాను పాత్రికేయ రంగంలో ఉన్నానని, ఎపియుడబ్ల్యుజె రాష్ట్ర నాయకుడిగా వ్యవహరిస్తున్నానని, అటువంటి తన కుటుంబంపై దాడి జరగడం బాధాకరమన్నారు. దాడికి మూలసూత్రదారుడు, కుట్రదారుడు గుంటూరు శివ అని, అతను మా కుటుంబంపై ఓ దారుణ సంఘటన కారకుడయ్యాడని, అంతేకాకుండా సుపారీ ఇచ్చి కారుపై వస్తున్న తన కుమారుడిపై దుండగులతో రాళ్లదాడి చేయించి హత్యాయత్నానికి పాల్పడ్డాడని, ఇటువంటి సంస్కృతి మన ప్రాంతంలో లేదని, దీనిని తీవ్రంగా పరిగణిస్తున్నానని, కుట్రదారుడ్ని, దుండగులను క్షమించేది లేదని, రాజీకి వచ్చేది లేదని తేల్చి చెప్పారు.

**న్యాయం జరక్క పోతే ఆమరణ నిరాహారదీక్ష చేస్తా**

తన కుమారుడిపై జరిగిన హత్యాయత్నం కేసులో పోలీసుల జాప్యాన్ని ఎవి శ్రీనివాసరావు తీవ్రంగా ఖండించారు. ఘటన జరిగిన ఆధారాలు, ఘటనకు పాల్పడిన దుండగులు వాంగ్మూలం తీసుకున్న పోలీసులు ఘటన జరిగి అయిదు రోజులైనా రాజకీయ పెద్దల ఒత్తిళ్లతో కేసు నమోదు చేయకపోవటం అత్యంత బాధాకరమన్నారు. కుట్రదారుడు గుంటూరు శివపై హత్యాయత్నం కేసు నమోదు చేయాలని, దాడికి పాల్పడిన దుండగులపైనా కేసు నమోదు చేసి చట్టరీత్యా కఠినంగా శిక్షించి తన కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. తాను ఎట్టి పరిస్థితుల్లోను రాజీ పడబోనని, ఈ ఘటనలో తన కుటుంబానికి న్యాయం జరక్కపోతే తాను ఆమరణ నిరాహారదీక్షకు దిగుతానని, న్యాయం జరిగే వరకు తన పోరాటం ఆగదని ఎవి శ్రీనివాసరావు హెచ్చరించారు. సమావేశంలో పాల్గొన్న కాపు జేపీసీ పెద్దలతోపాటు, కాపు సంఘీయులంతా ఎవి శ్రీనివాసరావుకు సంఘీభావం తెలిపారు. సమావేశంలో కాపు నాయకులు మార్కండేయులు, గుడివాడ కాపు సంఘ నాయకులు తదితర సుమారు 200 మంది కాపు నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఘటనను తీవ్రంగా ఖండించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం, పోలీసులు బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# మెగా డీఎస్సీతో నిరుద్యోగుల కల సాకారం

● టిఎన్ఎస్ఎఫ్ కృష్ణాజిల్లా అధ్యక్షుడు నిమ్మగడ్డ సత్యసాయి ●ఇచ్చిన మాట నిలుపుకున్న ప్రభుత్వం

● లోకేష్ ఆధ్వర్యంలో విద్యారంగంలో సంస్కరణలు ● 13 డీఎస్సీలతో చంద్రబాబు చరిత్ర సృష్టించారు





**గుడివాడ,ఆగష్టు 29 (వార్తాప్రభ) :** యువతకు ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం 16,347 టీచర్ పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహించామని టిఎన్ఎస్ఎఫ్ కృష్ణాజిల్లా అధ్యక్షుడు నిమ్మగడ్డ సత్యసాయి అన్నారు. స్థానిక ఏలూరు రోడ్‌లోని ప్రజావేదిక కార్యాలయంలో శుక్రవారం ఉదయం టిఎన్ఎస్ఎఫ్ సభ్యులు మరియు డీఎస్సీ అభ్యర్థులు ఆం.ప్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు నారా లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసారు. ఈ సందర్భంగా జరిగిన మీడియా సమావేశంలో నిమ్మగడ్డ సత్యసాయి మాట్లాడుతూ యువతకు ఇచ్చిన మాట ప్రకారం కూటమి ప్రభుత్వం 16,347 టీచర్ పోస్టులతో పారదర్శకంగా మెగా డీఎస్సీ నిర్వహించినట్లు, ప్రతిఏటా మెగా డీఎస్సీ నిర్వహించి, యువ ఉపాధ్యాయులతో రాష్ట్ర విద్యారంగాన్ని దేశంలోనే అగ్రస్థానంలో నిలపడం ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, స్టూడెంట్-టీచర్ రేషియోను సమతుల్యం చేసేందుకు ఉపాధ్యాయ నియామకాలు కీలకమని నమ్మే లోకేష్ యువత కలలను నిజం చేశారని ప్రశంసించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు తమ 14 ఏళ్ల పాలనలో 13 డీఎస్సీల ద్వారా 1,96,619 ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసి చరిత్ర సృష్టించారని, ప్రస్తుతం విధుల్లో ఉన్న ఉపాధ్యాయుల్లో అధిక శాతం ఆయన హయాంలో నియమితులైన వారేనని తెలిపారు.

**గత ప్రభుత్వ వైఫల్యాలపై విమర్శలు.. :** గత జగన్‌రెడ్డి ప్రభుత్వం మెగా డీఎస్సీ హామీ ఇచ్చి ఒక్క పోస్టు కూడా భర్తీ చేయకుండా విద్యారంగాన్ని నాశనం చేసిందని విమర్శించారు. ఉపాధ్యాయులను మద్యం దుకాణాల వద్ద కాపలాగా నిలబెట్టడం, మరుగుదొడ్ల శుభ్రం చేయించడం, ఎన్నికల విధుల నుంచి తప్పించడం, మధ్యాహ్న భోజన పథకం బాధ్యతలు అప్పగించడం వంటి చర్యలతో ఉపాధ్యాయుల గౌరవాన్ని దెబ్బ తీశారని ఆయన ఆరోపించారు. విద్యారంగంలో సంస్కరణలు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగంలో అనేక చర్యలు చేపట్టిందని వివరించారు. సమగ్ర శిక్షా సొసైటీ ఆధ్వర్యంలో కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయాల్లో 729 నాన్-టీచింగ్ స్టాఫ్ పోస్టుల భర్తీ, 90 మంది ఎస్టీ యువతను కొత్తగా ఉపాధ్యాయులుగా నియమించడం, 700 కోయభారతి టీచర్ పోస్టుల భర్తీ, 476 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 3,619 కాంట్రాక్టు లెక్చరర్ల సేవల పునరుద్ధరణ, ఉపాధ్యాయులపై పని ఒత్తిడి తగ్గించేందుకు ఆరు రకాల బదుల విధానాన్ని తొమ్మిది రకాల బదులుగా మార్పు చేయడం వంటి చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.

**మెగా డీఎస్సీతో మాట నిలుపుకున్నారు.. :** జగన్‌రెడ్డి మెగా డీఎస్సీని ఆపడానికి 24 కేసులు వేయించినా లోకేష్ ఈ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసినట్లు చెప్పారు. కూటమి మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఎంతమంది పిల్లలైనా తల్లికి వందనం విజయవంతంగా అమలు చేస్తున్నామని, రాష్ట్రంలో ప్రతి బిడ్డ చదువుకోవాలనే లక్ష్యంతో ఫీజు రీయింబర్స్మెంట్ విధానాన్ని అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. రాష్ట్ర యువతను భావి భారతపౌరులుగా తీర్చిదిద్దటమే తెలుగుదేశం పార్టీ ఏకైక లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ సభ్యులు సయ్యద్ జబీన్, గూడూరు సురేంద్ర, సూరగాని సూరిబాబు, ప్రసాద్, మట్టా వంశీ, నారగని వంశీ, పాపారావు, ఇషాక్, క్రాంతి, నితీష్, బాలాజీ, యువజిత్ తదితరులు పాల్గొన్నారు.

# మూడో రోజుకు చేరుకున్న గణపతి నవరాత్ర మహోత్సవాలు..

## -శ్రీ హేరంబ గణపతిగా దర్శనమిచ్చిన స్వామివారు..





**గుడివాడ,ఆగష్టు 29 (వార్తాప్రభ) :** పట్టణంలో ప్రాముఖ్యత కలిగిన మెయిన్ రోడ్డులోని శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానంలో గణపతి నవరాత్ర మహోత్సవాలు మూడో రోజుకు చేరుకున్నాయి. శుక్రవారం శ్రీ మహాగణపతి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన స్వామివారికి వేద పండితులు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవాల నాలుగో రోజు శనివారం శ్రీ వీర గణపతి అలంకారంలో స్వామివారు భక్తులకు దర్శనమిస్తారని కమిటీ చైర్మన్ సాయన రాజేష్, ఈవో యార్లగడ్డ వాసు తెలియజేశారు. ప్రతిరోజు సాయంత్రం వేళల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉత్సవ వేడుకల్లో కమిటీ సభ్యులు లోయ వాసు, పంచమర్తి శ్రీనివాసులు, రమణమూర్తి, పోతురాజు, వీరమాచినేని శైలజ, విజయలక్ష్మి, శారద, దుర్గ భవాని, గణపతి శాస్త్రి, పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు.

**బంటుమిల్లి రోడ్డు లో.. :** వినాయక చవితి పండుగ సందర్భంగా బుధవారం నుంచి గుడివాడ పట్టణ బంటుమిల్లి రోడ్డు వ్యాపారస్తుల ఆధ్వర్యంలో శ్రీ గణపతి నవరాత్రి మహోత్సవములు (ద్వితీయ వార్షికోత్సవం) ప్రారంభించారు. ఉత్సవాల సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంలో గత మూడు రోజులుగా ఉదయం మరియు సాయంత్రం వేళల్లో పూజాది కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదములు అందజేస్తున్నారు. ముసురు వాతావరణంతో కొంత ఇబ్బందులు ఎదురవుతున్నా, భక్తితో పూజలను కొనసాగిస్తున్నారు. పై కార్యక్రమాల్లో యక్కలి మణిదీప్ ఫ్రెండ్ సర్కిల్ సభ్యులు కాళేపల్లి పవన్‌కుమార్, ముప్పిడి నాగరాజు, మండల బాలకృష్ణ, మండల మురళీ, అజయ్, వాసు, సంపత్, రమణ తదితరులు పాల్గొన్నారు.

**శ్రీనివాస సెంటర్ లో.. :** స్థానిక బంటుమిల్లి రోడ్‌లోని శ్రీనివాస్ సెంటర్‌లో విఘ్నేశ్వర ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ గణపతి నవరాత్రి ఉత్సవాలు గత మూడు రోజులుగా నిర్వహిస్తున్నారు. ఉత్సవం సందర్భంగా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంలో ఉదయం, సాయంత్రం వేళల్లో పూజాది కార్యక్రమాలు నిర్వహించి.. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేస్తున్నారు. పై కార్యక్రమాల్లో ఉత్సవ కమిటీ సభ్యులు లక్కోజి శివాజీ, వేముల శ్రీను, మండూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఏ.పీ.కి 10800 మెట్రిక్ టన్నుల యూరియా కేటాయింపు..

### -కేంద్రానికి ధన్యవాదాలు తెలిపిన బిజెపి మచిలీపట్నం పార్లమెంటు కన్వీనర్ సూరే గాంధీ..



**గుడివాడ,ఆగష్టు 29 (వార్తాప్రభ) :** కేంద్రం రైతులకు శుభవార్త చెప్పింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి కేంద్రం 10800 మెట్రిక్ టన్నుల యూరియాని కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తద్వారా యూరియా కొరతతో ఇబ్బందులు పడుతున్న రైతులకు ఉపశమనం లభించనుందని మచిలీపట్నం పార్లమెంటు కన్వీనర్ సూరే లక్ష్మీనారాయణ (గాంధీ) అన్నారు. రాష్ట్ర యంత్రాంగం జిల్లాల వారీగా యూరియను కేటాయించనుందన్నారు. ఇది మన రాష్ట్రంలోని రైతులకు పెద్ద ఎత్తున ఉపయోగపడుతుందని రైతులు ప్రభుత్వ నిర్ణయించిన రేటు కన్నా ఒక రూపాయి కూడా ఎక్కువ చెల్లించిన అవసరం లేదని రాష్ట్రానికి ఎంత అవసరమైనా అంత యూరియాని కాంప్లెక్స్ ఎరువుల్ని రైతులకు అందించడానికి కేంద్రం సుముఖంగా ఉందని మన రాష్ట్రానికి యూరియాని కేటాయించిన మన ప్రధాని నరేంద్ర మోడీ.. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి అశోక్ చౌహాన్‌లకు ధన్యవాదాలు సూరే గాంధీ తెలియజేసారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్రానికి ఏ అవసరం వచ్చినా కేంద్రం పెద్ద ఎత్తున సహకరించిందని అందుకు మరొకసారి కృష్ణా జిల్లా భారతీయ జనతా పార్టీ తరఫున కృతజ్ఞతలు తెలియజేసారు.

# కొనకళ్ళ సీతయ్య ట్రస్ట్ సభ్యులకు అభినందనలు..



**గుడివాడ,ఆగష్టు 29 (వార్తాప్రభ) :** శుక్రవారం గుడివాడ రెండో వార్డు నివాసి దొరడ్ల సుబ్బలక్ష్మి వయసు 68 సంవత్సరాలు బీపీ షుగర్ వల్ల రక్తహీనతకు గురై విషమ పరిమితుల్లో గుడివాడ ఏరియా హాస్పిటల్ లో జాయిన్ చేశారు. డాక్టర్లు ఓ పాజిటివ్ రక్తము మూడు ప్యాకెట్లు కావాలని చెప్పారు.. ఒకటి పేషెంట్ పెద్దకొడుకు ఇచ్చాడు. రెండు ప్యాకెట్లు కావాలని కొనకళ్ళ సీతయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కొనకళ్ళ సీతయ్య కు ఫోన్ చేయగా వెంటనే కొనకళ్ళ సీతయ్య చారిటబుల్ ట్రస్ట్ ట్రస్టు సభ్యులు లపంగి గోపయ్య దేసుసూర్య వెళ్లి రక్తదానము చేశారు. పేషంటు కులాసా సకాలంలో రక్తదానము చేసిన ఇద్దరిని పేషంటు కుటుంబ సభ్యులు పలువురు అభినందించారు.

# సంవత్సర కాలంలో ఎస్సై అర్జున్ సేవలు ప్రశంసనీయం

● పెనుగంచిప్రోలు పోలీస్ స్టేషన్ నందు

సంవత్సరకాలం పూర్తి చేసుకున్న ఎస్ ఐ అర్జున్



**పెనుగంచిప్రోలు, ఆగష్టు 29 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు మండలంలో ఎస్ ఐ అర్జున్ శాంతి భద్రతలను కాపాడుతూ, పౌరుల ఆస్తులను రక్షిస్తూ, నేరాలను నిరోధిస్తూ, వారి అధికార పరిధిలో చట్టాలు, నిబంధనలను అమలు చేస్తూ,ట్రాఫిక్ నియంత్రణ, వివాదాస్పద గుంపు నియంత్రణ, అత్యవసర ప్రతిస్పందన, ప్రథమ చికిత్స, పెట్రోలింగ్, అత్యవసర కాల్‌లు, సంఘటనలకు ప్రతిస్పందించడం, నేరాలను పరిశోధించడం, అనుమానితులను ఇంటర్వ్యూ చేయడం, సాక్ష్యాలను సేకరించడం, అరెస్టులు చేయడం, కోర్టులో సాక్ష్యమివ్వడం ఇలా ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు వృత్తి ధర్మాన్ని పాటిస్తూ నేటికీ సంవత్సరకాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ఎస్సై అర్జున్ కు పెనుగంచిప్రోలు మండల ప్రజలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.



గుడివాడ యన్. టి. ఆర్ స్టేడియంలో జరిగిన అథ్లెటిక్స్ పోటీలలో మా విద్యావికాస్ 9వ తరగతి విద్యార్థులు బోశెట్టి యోగేశ్వర్ లక్ష్మణ్ షాట్ పుట్ లో మరియు గొరిపర్తి బాలు మహీధర 400 మీ రన్నింగ్ రేస్‌లలో ద్వితీయ స్థానాలు సాధించి మెడల్స్ మరియు ప్రశంసా పత్రాలు పొందారు. విద్యావికాస్ పాఠశాల లో జరిగిన అభినందన కార్యక్రమం లో డైరెక్టర్ కొమ్మినేని సాంబశివరావు మరియు హైస్కూల్ హెడ్మాస్టర్ చాట్రగడ్డ నాగమల్లేశ్వర రావు లు చిన్నారులకు అభినందనలు తెలియజేసారు.

-గుడివాడ,ఆగష్టు 29 (వార్తాప్రభ) :

# అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం వేడుకలు





**గుడివాడ,ఆగష్టు 29 (వార్తాప్రభ) :** స్థానిక అక్కినేని నాగేశ్వరావు కళాశాల అటానమస శుక్రవారం జాతీయ క్రీడా దినోత్సవం అని పురస్కరించుకొని వ్యాయామ విద్యా విభాగం ఆధ్వర్యంలో క్రీడలు మరియు గేమ్స్ నిర్వహించారు ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ప్రసిద్ధ హాకీ క్రీడాకారుడు హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్ చంద్ సింగ్ జన్మదినోత్సవ రోజున ప్రతి సంవత్సరం జాతీయక్రీడా దినోత్సవం జరుపుకుంటారని క్రీడలకు చేసిన సేవలు స్ఫూర్తిదాయకమని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.జె.ఎస్.కుమార్ తెలియజేశారు విద్యార్థులు విద్యార్థులు తప్పనిసరిగా ప్రతిరోజు క్రీడల్లో పాల్గొనాలని వయసు వైస్ ప్రిన్సిపల్ బి.ఎస్.ఎస్ .పద్మజ ఆకాంక్షించారు తదనంతరం ధ్యాన్ చంద్ చిత్రపటానికి పూలమాలవేసి ఆయనకి నివాళులర్పించారు అలాగే విద్యార్థులందరికీ క్రీడలు మరియు గ్రీమ్స్ నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో కళాశాల పాలకవర్గ ప్రెసిడెంట్ ఎల్.ఆర్. కె .ప్రసాద్ సెక్రటరీని కరస్పాండెంట్ కె. ఎస్ .అప్పారావు అక్కినేని నాగేశ్వరావు కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపల్ డాక్టర్ అరిగ రామారావు క్రీడాకారుల అభినందించారు మరియు ఫిజికలు డైరెక్టర్ వీర్ల గోపి మరియు విద్యార్థిని విద్యార్థులు ఆద్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అన్న ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా స్టేడియం నిర్వహణ..

**-స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి..**



**గుడివాడ,ఆగష్టు 29 (వార్తాప్రభ) :** ఎన్టీఆర్ స్టేడియం క్రీడా ప్రణాళికలో భాగంగా ఈనెల 25, 26 తేదీలలో జరిగిన నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) మెమోరియల్ నియోజక వర్గస్థాయి గవర్నమెంట్ మరియు ప్రైవేట్ స్కూల్స్ అండర్-14 మరియు అండర్-16 అథ్లెటిక్స్ పోటీలలో గెలుపొందిన విజేతలకు శుక్రవారం నేషనల్ స్పోర్ట్స్ డే, మేజర్ ధ్యాన్ చంద్ జయంతి సందర్భంగా బహుమతుల ప్రదానోత్సవం నిర్వహించబడినది. ఈ సందర్భంగా స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ అన్న ఎన్టీఆర్ క్రీడాకారులలోని క్రీడా నైపుణ్యాన్ని వెలికితీయడానికి ఈ స్టేడియంను నిర్మించినారు. ఈ క్రమంలో సంవత్సరిక క్రీడాప్రణాళిక ప్రకారం ఎన్నో క్రీడా కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము. అదే విధంగా జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులను ఉత్తమ శిక్షణ ఇచ్చి తీర్చిదిద్దుతున్నాము. ఆంధ్ర రాష్ట్రంలోనే నెం.1 స్టేడియంగా గుడివాడ ఎన్.టి.ఆర్. స్టేడియం ఖ్యాతిని చాటినాము. ఇటీవల నిర్వహించిన యోగాంధ్ర-25 కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించినందుకు గాను కృష్ణాజిల్లా కలెక్టర్ చే ఉత్తమ అవార్డును ఎన్.టి.ఆర్. స్టేడియం కమిటీ పొందటం జరిగిందని ఈ సందర్భంగా తెలియచేశారు. మరియు అథ్లెటిక్స్ టోర్నమెంట్లో పొందిన క్రీడాకారులందరికి అభినందనలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో ఎన్.టి.ఆర్. స్టేడియం జాయింట్ సెక్రటరీ కిలారపు రంగ ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు గుండెమడ వెంకట రాఘవేంద్ర రావు, జీవిత సభ్యులు బొగ్గరపు తిరుపతయ్య, స్కూల్ యస్.ఎ.పి.ఇ., పి.డీ.లు, స్టేడియం కమిటీ మేనేజర్ యమ్. సత్యనారాయణ, సిబ్బంది, కోచెస్ మరియు గెలుపొందిన క్రీడాకారులు పాల్గొన్నారు.

# భక్తులు ఇబ్బందులు పడకుండా మ్యాట్లు ఏర్పాటు చేయండి



**పెనుగంచిప్రోలు, ఆగష్టు 29 (వార్తాప్రభ) :** బంగాళాఖాతంలో వాయుగుండం కారణంగా గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు పెనుగంచిప్రోలు శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవారి ఆలయం వద్ద భక్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రధానంగా పొంగల్ తీసుకొని వచ్చే మహిళా భక్తులు, వృద్ధులు వికలాంగులు, చిన్నపిల్లలు బేడ మండపం వద్ద మెట్లు ఎక్కే సమయంలో, మరియు దిగే సమయంలో కాళ్లు జారి కింద పడిపోతున్నారు. గురువారం మధ్యాహ్నం కూడా ఒక వృద్ధుడు నంది విగ్రహం వద్ద కాలుజారి కింద పడిపోవడంతో కాలికి తీవ్ర గాయం అయింది. అలాగే మరి కొంతమంది మహిళా భక్తులు కూడా కాళ్లు జారి పడిపోవడం జరిగింది. దేవస్థానం అధికారులు వెంటనే స్పందించి బేడా మండపం మెట్లపై, మరియు నంది విగ్రహం వద్ద ప్లాట్ఫారంపై, మరియు కొబ్బరికాయలు కొట్టే ప్రదేశం నందు మ్యాట్లు ఏర్పాటు చేయాలని భక్తులు కోరుకుంటున్నారు.

# శ్రీ వాసవిలో హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యానచంద్ కు ఘన నివాళి



**పెడన,ఆగష్టు 29 (వార్తాప్రభ) :** శ్రీ వాసవి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ నందు మేజర్ ధ్యాన్చంద్ జన్మదిన వేడుకలలో భాగంగా జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా కళాశాల వ్యాయమ ఉపాధ్యాయులు శ్రవణం రామకృష్ణ పరమహంస రమేష్ ఆధ్వర్యంలో కళాశాలలో ఇంట్రామూరల్స్ క్రీడలు క్రికెట్ వాలీబాల్ షటిల్ టెన్నికాయిట్ ఖోఖో చెస్ కారమ్స్ మొదలయిన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో విద్యార్థిని విద్యార్థులు అధ్యాపకులు ఎంతో ఉత్సాహంతో పాల్గొని తమ క్రీడా స్ఫూర్తిని చాటుకొన్నారు. అనంతరం శుక్రవారం జరిగిన క్రీడా సంబరాలలో ధ్యానచంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం విజేతలకు బహుమతి ప్రధానం జరిగింది. ఈ కార్యక్రమానికి కళాశాల కరెస్పాండెంట్ కాకి కుమారబాబు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ దోసపాటి బాబా కళాశాల ఇంచార్జి ప్రిన్సిపల్ డా. రాజా రమేష్ పాలిటెక్నిక్ కాలేజీ ఇంచార్జి ప్రిన్సిపాల్ కె. జి. వి. ఎన్. నాగేశ్వరావు పాల్గొని విజేతలకు బహుమతి ప్రదానం చేసారు. అనంతరం ధ్యానచంద్ హాకీకి చేసిన సేవలను కొనొయాడారు. ఈ కార్యక్రమానికి కళాశాల స్పోర్ట్స్ సెల్ కోఆర్డినేటర్ చలమలశెట్టి గిరిఫణికుమార్ అసిస్టెంట్ ప్రొఫెసర్%ం% హెచ్.ఓ.డి.సివిల్ ఇంజనీరింగ్ పర్యవేక్షణలో జరిగింది.

# దేశ భాషలందు తెలుగు లెస్స



**గుడివాడ,ఆగష్టు 29 (వార్తాప్రభ) :** తెలుగు విభాగం మరియు అక్కినేని కళా పీఠం సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక అక్కినేని నాగేశ్వరరావు కళాశాలలో మంగళవారం తెలుగు భాషా దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.జె.ఎస్. కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ముందుగా తెలుగు భాష అనర్గళంగా మాట్లాడటం మరియు వ్రాయడం నేర్చుకోవాలని దేశభాషలందు తెలుగు లెస్స అని తెలుగు భాష గొప్పతనాన్ని గురించి వివరించారు. తెలుగు శాఖాధిపతి మరియు కళాపీఠం కన్వీనర్ డి.ఎస్ ప్రత్యూష తెలుగు భాషను గురించి గిడుగు రామ్మూర్తి పంతులు గురించి వివరించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ బిఎస్ఎస్ పద్మజ మాట్లాడుతూ తెలుగులో అవధానం గురించి వివరించి అన్నమయ్య పాటలలోని మాధుర్యాన్ని గురించి చక్కగా వివరించారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కె.ఎస్.అప్పారావు మాట్లాడుతూ తెలుగు భాషను గురించి వ్యవహారిక భాషలో వచ్చిన కవితలు, నాటికలు నవలలు గురించి చక్కగా వివరించారు. తెలుగు భాషను ఏ విధంగా పునరుద్ధరించాలని తెలియజేశారు. కళాశాల అధ్యక్షులు ఎల్.ఆర్.కె. ప్రసాద్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. తెలుగు భాష లో వివిధ సృజనాత్మక పోటీలు నిర్వహించి బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్దిని, విద్యార్దులు పాల్గొన్నారు.

# గుడివాడ ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం..



**గుడివాడ,ఆగష్టు 29 (వార్తాప్రభ) :** స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల లో తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించామని కళాశాల ప్రిన్సిపాల్ చిట్టూరి రవీంద్ర బాబు తెలియ చేసినారు. ఈ కార్యక్రమం ఆదిత్య డిగ్రీ కళాశాలలో నిర్వహించడం చాలా గర్వకారణంగా వుందని తెలుగు యొక్క గొప్పదనం గురించి మాట్లాడుతూ తెలుగు భాషలో పదాల సౌందర్యం, గానం, లయ ప్రత్యేకమైనవి. కావ్యాలు, గేయాలు, నాటకాలు, పురాణాలు మొదలైనవి తెలుగు భాషలో అత్యంత విలువైన సంపద. నన్నయ్య, తిక్కన, యేర్రప్రగడ, అన్నమయ్య, త్యాగరాజు, విశ్వనాథ సత్యనారాయణ లాంటి మహానుభావులు తమ సాహిత్యంతో తెలుగు భాష గౌరవాన్ని ప్రపంచానికి పరిచయం చేశారు అని కళాశాల ప్రిన్సిపాల్ చిట్టూరి రవీంద్ర బాబు తెలియ చేసినారు. ఈ కార్యక్రమంలో వ్యాసరచన, కవితలు, పద్యాల పోటీలు నిర్వహించి వాటిలో అద్భుత ప్రతిభ కనపరచిన విజేతలకు బహుమతులు అందజేయటం మరియు తెలుగు అధ్యాపకురాలు నాగమణిని సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ అలియా బేగం, తెలుగు అధ్యాపకులు డి. నాగలక్ష్మి, ఏఐ మరియు డేటా సైన్స్ విభాగ అధిపతి సతీష్ చంద్ర, కామర్స్ విభాగ అధిపతి కె . శ్రీనివాస్, లైబ్రేరియన్ శరత్ కుమార్, విద్యార్థులు పాల్గొన్నారు. కళాశాలల చైర్మన్ నల్లమిల్లి శేషా రెడ్డి అభినందనలు తెలియ చేసినారు.

## చెక్ బౌన్స్ కేసులో జైలు శిక్ష

**గన్నవరం,ఆగస్టు 29 (వార్తాప్రభ) :** చెక్కు బౌన్స్ కేసులో ఏడాది పాటు జైలు శిక్ష విధిస్తూ గన్నవరం స్పెషల్ మెజిస్ట్రేట్ న్యాయమూర్తి ఐ శైలజ దేవి గారు తీర్పునిచ్చారు. వివరాల్లోకి వెళితే గన్నవరం మండలం గన్నవరం గ్రామానికి చెందిన బొర్రా వెంకటాద్రి వద్ద నుండి గన్నవరం గ్రామానికి చెందిన ప్రముఖ లక్ష్మీ ట్రైలర్స్ అధినేత లింగం కిరణ్ 20. 2. 2022 వ తేదీన తొమ్మిది లక్షల రూపాయలు అప్పుగా తీసుకున్నారు. కుటుంబ ఖర్చులు నిమిత్తం నగదు అప్పుగా తీసుకుని ప్రామిసరీ నోటు రాసి ఇచ్చారు. బాకీ తీర్చే నిమిత్తం 23.03.2024న బొర్రా వెంకటాద్రి కి చెక్కును లింగం కిరణ్ అందించారు. ఆ చెక్కును వెంకటాద్రి బ్యాంకులో డిపాజిట్ చేయగా చెక్కు బౌన్స్ అయింది చెక్కు బౌన్స్ పై గన్నవరం స్పెషల్ మెజిస్ట్రేట్ కోర్టును ఆశ్రయించారు. బాధితుడు వెంకటాద్రి తరుపున న్యాయవాది అన్నపురెడ్డి చంద్రశేఖర్ రెడ్డి వాదనలను వినిపించారు. నేరం రుజువు కావడంతో లింగం కిరణ్ కు ఏడాది జైలు శిక్ష విధించి పదివేల జరిమానా విధించి న్యాయమూర్తి ఐ శైలజ గారు తీర్పునిచ్చారు.

## కేరళ తరహా విధానంలోనే దేశవ్యాప్తంగా ఆర్ఎస్ఎస్ నీ నిషేధించాలి

-ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రొఫెషనల్స్ హెడ్ వల్లూరు భార్గవ్



**విజయవాడ,ఆగస్టు 29 (వార్తాప్రభ) :** కేంద్రంలో బీజేపీ పార్టీ అబద్ధపు వాగ్దానాలు, ఓట్ చోరీ వల్లే అధికారంలోకి వచ్చిందని ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రొఫెషనల్స్ హెడ్ వల్లూరు భార్గవ్ ఒక్క ప్రకటనలో తెలిపారు. అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తో సంబంధాలు ఒక్కొకటిగా బెడిసికొట్టాయని అన్నారు. బీజేపీకి విదేశాంగ విధానాలు, దౌత్య సంబంధాలు కొనసాగించడం చేతకాదన్నారు. నరేంద్ర మోడీ విదేశీ పర్యటన వలన ఏ ఒక్క భారతీయుడికి కూడా ఉపయోగం లేదన్నారు. దేశంలో ఓటు చోరీ అంశంపై ఒక్క సమాధానం కూడా చెప్పలేకపోతున్నారన్నారు. ఆర్ ఎస్ ఎస్ విభాగానికి చెందిన మోహన్ భగవత్ తాను చేసిన వ్యాఖ్యలు ఏ విధంగా ఉన్నాయో అర్థం అవుతుందని అన్నారు. ఆర్.ఎస్.ఎస్. అనేది విభజనకి, త్రివర్ణ జెండా వ్యతిరేకి, రాజ్యాంగ వ్యతిరేకం అన్న విషయం తెలిసిందేనన్నారు. దేశంలో విద్యార్థులు చదువుకునే పుస్తకాల్లో ఏ సిలబస్ ఉండాలో నిర్ణయించడానికి ఆయనకి ఎవరు అధికారం ఇచ్చారని ప్రశ్నించారు? ఆర్ ఎస్ ఎస్ ది విభజనాత్మక సంస్థల భిన్నత్వం, ఐక్యత, స్వేచ్ఛ మీద కూని అని అన్నారు. భారతదేశ ఆలోచనకు ఆర్ ఎస్ ఎస్ ఒక ప్రమాదమని, ఆర్ ఎస్ ఎస్, బీజేపీ ప్రయాణం దేశాన్ని అంధకార వైపు నడిపిస్తోందని గుర్తు చేశారు. అందుకే ఆర్ ఎస్ ఎస్ ని వెంటనే నిషేధించాలన్నారు.

## జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు మరో మూడు నెలల పొడిగింపు

**విజయవాడ,ఆగస్టు 29 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని జర్నలిస్టుల అక్రిడేషన్ కార్డుల గడువు ముగుస్తున్న నేపథ్యంలో అక్రిడేషన్ కార్డుల కాలపరిమితిని మరో మూడు నెలలు పాటు పొడిగిస్తున్నట్లు సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్ల ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఆగస్టు 31 వరకు అక్రిడిటేషన్ కార్డులు కలిగి ఉన్న పాత్రికేయులకు మాత్రమే మరో మూడు నెలలు, 1 సెప్టెంబర్, 2025 నుండి 30 నవంబర్, 2025 వరకు లేదా నూతన అక్రిడేషన్ కార్డులు జారీ చేసే ప్రక్రియ ఏది ముందు జరిగితే అప్పటివరకు పొడిగించు ఉత్తర్వులు అమలులో ఉంటాయని సమాచార పౌర సంబంధాల శాఖ సంచాలకులు హిమాన్షు శుక్ల ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## అన్నదాత విజయోత్సవ ర్యాలీకి తరలి వెళ్లిన ట్రాక్టర్ల ర్యాలీ

-ట్రాక్టర్ల ర్యాలీ ని ప్రారంభించిన తెదేపా నాయకులు



**జి.కొండూరు,ఆగస్టు 29 (వార్తాప్రభ) :** మైలవరం శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణ ప్రసాదు సారధ్యంలో విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి లో జరిగే అన్నదాత సుఖీభవ విజయోత్సవ సభ కు జి.కొండూరు మండలంలోని వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ట్రాక్టర్ల ర్యాలీ తరలి వెళ్ళింది. జి.కొండూరు శివారు వై జంక్షన్ వద్ద టీడీపీ నాయకులు గురువారం పార్టీ జండా ఊపి ట్రాక్టర్ల ర్యాలీ ప్రారంభించారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత విత్తనాల పంపిణీ నుంచి ఎరువులు, సాగునీరు తదితర విషయాల్లో రైతులకు మేలు చేసే విధంగా చర్యలు చేపడుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి లంక రామకృష్ణ వరప్రసాద్ ,ఉమ్మడి వెంకటస్వామి, పజ్జూరు విజయ్, లంక నాగేశ్వర రావు,పజ్జూరు శ్రీనివాసరావు, బడుగు రమేష్, కాటమనేని ప్రసాద్, పామర్తి వెంకటేశ్వరరావు,చందా చిన నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కొమ్మారెడ్డి స్కూల్ లో ఘనంగా " తెలుగు భాషా దినోత్సవం"



**కృత్తివెన్ను,ఆగస్టు 29 (వార్తాప్రభ) :** గిడుగు వెంకట రామమూర్తి జయంతిని పురస్కరించుకుని మా పాఠశాలలో ఘనంగా " తెలుగు భాషా దినోత్సవం" నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ గిడుగు వెంకట రామమూర్తి చిత్రపటానికి పూలమాలను వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలుగు కవులు కవయిత్రుల వేషధారణతో సుమారు 20 మంది విద్యార్థిని, విద్యార్థినులు అందరిని అలరించారు. యూ.కె.జి నుండి 2 వ తరగతి వరకు గల సుమారు 40 మంది చిన్నారులు తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా సాంప్రదాయ వస్త్రాలు ధరించి అందరిని ఆకట్టుకున్నారు. వీరందరికి పాఠశాల డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ బహుమతులను అందించారు. విద్యార్థిని, విద్యార్థులకు సూక్తులు సామెతలు పొడుపు కథలు శతక పద్యాలు వ్యాసరచన తెలుగు సంవత్సరాలు వక్తృత్వ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో గెలుపొందిన 150 మందికి డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ బహుమతులను అందించడం జరిగింది. పాఠశాల డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ మాట్లాడుతూ మాతృభాషను, మాతృభూమిని మరువకూడదని మాతృభాష పై పట్టు సాధిస్తే మిగిలిన భాషలను సులువుగా నేర్చుకోవచ్చుని, ఈ రోజుల్లో మారుతున్న ప్రపంచంలో ఇంగ్లిష్, హిందీ మొదలైన అనేక ఇతర భాషలను నేర్చుకోవడం తప్పనిసరిగా మారిందని కాని మాతృభాషను మర్చిపోకూడదని తెలియజేశారు. శ్రీ కృష్ణదేవరాయలు " దేశ భాష భాషలందు తెలుగు లెస్స" అని కీర్తించారని, విదేశీయాత్రికులు తమ పురాతన గ్రంధాలలో తెలుగును " ఇటాలియన్ ఆఫ్ ది ఈస్ట్" అని సంభోధించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ స్కూల్ సెక్రెటరీ మరియు కరెస్పాండెంట్ కె. యస్. వి. జి. శోభ యంగ్ డైరెక్టర్ కొమ్మారెడ్డి చైతన్య వైస్ ప్రిన్సిపాల్ కొమ్మారెడ్డి హరణి స్కూల్ హెడ్మాస్టర్ ఎన్.శ్రీనివాసరావు , ఉపాధ్యాయులు వి. సాంబశివరావు జి. శ్రీనివాసరావు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## క్రీడల్లో రాణిస్తే ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి - మండలి వెంకట్రామ్







**అవనిగడ్డ,ఆగస్టు 29 (వార్తాప్రభ) :** క్రీడల్లో రాణిస్తే ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ అన్నారు. శుక్రవారం అవనిగడ్డ ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా జరిగింది. అవనిగడ్డ సబ్ జోన్ వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ వేడుకలను ముందుగా జాతీయ జెండా, క్రీడా పతాకం ఎగురవేసి ప్రారంభించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన వెంకట్రామ్ మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాయామ ఉపాధ్యాయులు ప్రతి ఏటా సమిష్టిగా ఆటల పోటీలు, జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించడం స్ఫూర్తిదాయకం అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో ఉన్నతంగా సత్తా చూపితే స్పోర్ట్స్ కోటా ఉద్యోగాలు వస్తాయని తెలిపారు. క్రీడల్లో పాల్గొంటే దేహ దారుఢ్యంతో పాటు నాయకత్వ లక్షణాలు, వ్యక్తి వికాసం, క్రమశిక్షణ, సమాజం పట్ల అవగాహన లభిస్తాయన్నారు. క్రీడల్లో గెలుపు ఓటముల కంటే అంకితభావంతో ఆడటం ముఖ్యం అన్నారు. జీవితంలో కూడా అంకితభావంతో ముందుకు సాగితే ఉజ్వల భవిష్యత్ లభిస్తుందన్నారు. అనంతరం వీ.కొత్తపాలెం జడ్పీ హైస్కూల్లో ఇటీవల నిర్వహించిన అవనిగడ్డ సబ్ జోన్ ఆటలు, క్రీడల పోటీల విజేతలకు అతిధుల చేతులమీదుగా బహుమతులు అందచేశారు. దాతలను, విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయు లను సత్కరించారు. ఈ సందర్భంగా క్రీడా మైదానంలో భారీ జాతీయ జెండాను దేశ భక్తి పాటల మధ్య ఉత్సాహంగా ఎగురవేశారు. డీఎస్పీ తాళ్లూరి విద్యశ్రీ క్రీడా జ్యోతి వెలిగించి మండలి వెంకట్రామ్ కు అందచేశారు. వందలాది మంది విద్యార్థులు, క్రీడాకారులు, స్కౌట్స్ అండ్ గైడ్స్, ఎన్.సీ.సీ క్యాడెట్లు, వ్యాయామ ఉపాధ్యాయులు భారీ జాతీయ పతాకాలు, క్రీడా పతాకాలతో పురవీధుల్లో క్రీడాజ్యోతితో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు, డీఎస్పీ తాళ్లూరి విద్యశ్రీ, ఏఎంసీ చైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ రాజనాల వీరబాబు, ఎంపీడీఓ వనజ కుమారి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉమారాణి, హైస్కూల్ హెచ్ఎం కందుల సుజాత, ఏపీఆర్ఎస్ గురుకుల ప్రిన్సిపాల్ కేపీటీ కుమార్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్.దొరబాబు, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అవనిగడ్డ సబ్ జోన్ అధ్యక్షులు బీ.వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి బీపీఎల్ ప్రసాద్, ట్రెజరర్ తోట నవీన్, సంఘ సభ్యులు సీహెచ్.సుబ్బారావు, ఎం.శ్యాంకుమార్, ఏ.శ్రీహరి, ఏవీ తాతాజీ, గరికపాటి మారుతీ, కేకేఎం చందు పాల్గొన్నారు.

## భక్తి ప్రవత్తులతో ఘణనాధుడుకు పూజలు

-ప్రజలను విశేషంగా ఆకట్టుకున్న విఘ్నేశుడు



**విజయవాడ,ఆగస్టు 29 (వార్తాప్రభ) :** విజయవాడ నగరం పటమట లోని అయ్యప్ప నగర్, శివాజీ రోడ్డులో ఉన్న శ్రీరామ ఎన్క్లేవ్‌లో గణేష్ చతుర్థి వేడుకలు అంగరంగ వైభవంగా మహిళలు నిర్వహించారు. స్థానికి గణేష్ ఉత్సవ కమిటీ అధ్వర్యంలో శ్రీరామ ఎన్క్లేవ్ లోని భక్తులందరూ సంప్రదాయ బద్ధంగా ధూప దీప నైవేద్యాలతో భక్తి పూర్వకంగా 3 రోజులపాటు పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ వేడుక ఆద్యంతం ఒక పండుగ వాతావరణాన్ని తలపించింది.. మహిళలు కూడా ఘణనాధుడి సేవలో ఈ 3 రోజులు సంతోషంగా గడిపినట్లు తెలిపారు.. ప్రజల జీవితాల్లో సుఖ సంతోషాలు వెల్లివిరిసేలా.. అన్ని విఘ్నాలు తొలగి మా కాలనీ సుఖసంతోషాలతో ఉండాలన్నదే మా అభిమతమని కాలనీ వాసులు కోరుకుంటున్నారు. అంతేకాకుండా మా ప్రాంతం సమగ్ర అభివృద్ధి చెందేలా ఆ ఆది దేవుని ఆశీస్సులు ఉండాలని కోరుకుంటున్నామన్నారు. శ్రీ గణేషుని యొక్క ఆగమనం మరియు జననాన్ని గొప్ప విశ్వాసంతో మరియు ఉత్సాహంతో జరుపుకుంటాము. మన జీవితంలోని విఘ్నాలను తొలగించమని వారిని ప్రార్థిస్తాము. మనలో చాలా మందికి వారి పుట్టుక మరియు భౌతిక రూపం గురించి పురాణ కథలు సుపరిచితం. అన్ని పండుగల వలె శ్రీ గణేష్ చతుర్థి (సెప్టెంబర్ 19 నుండి సెప్టెంబర్ 28 వరకు) అత్యంత ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను కలిగి ఉంది. శ్రీ గణేషుడు మనలో ప్రతి ఒక్కరిలో ఉన్న దైవత్వాన్ని సూచిస్తారు. వారి రూపం అనేక సద్గుణాలకు ప్రతీక, మన జీవితాల్లో మనం ధారణ చేసి అనుసరించడానికి మార్గదర్శక సూత్రాలతో నిండి ఉంటుంది.

## నూజివీడు ఆర్జీయూకేటీలో ఇంటర్నల్ హాకథాన్



**నూజివీడు,ఆగస్టు 29 (వార్తాప్రభ) :** రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్ (ఆర్జీయూకేటీ), నూజివీడులో అమరావతి క్వాంటం వ్యాలీ హాకథాన్ - 2025 సంవత్సరానికి సంబంధించి ఇంటర్నల్ హాకథాన్‌ను మినీ సాక్ ఆడిటోరియంలో విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 30 టీమ్‌లు నమోదు చేసుకోగా, 29 టీమ్‌లు తమ ఐడియాలను అధికారిక పోర్టల్‌లో సమర్పించాయి. అందులో 25 టీమ్‌లు ఈ రోజు జరిగిన హాకథాన్‌లో పాల్గొని తమ ప్రతిభను, సృజనాత్మకతను ప్రదర్శించాయి. విద్యార్థుల సృజనాత్మక ఆలోచనలను, సమకాలీన సమస్యలకు పరిష్కారాలను వెలికితీయడమే ఈ హాకథాన్ ముఖ్య ఉద్దేశ్యం. కఠినమైన మూల్యాంకన ప్రక్రియ అనంతరం, ఉత్తమంగా నిలిచిన టాప్ 5 టీమ్‌లను ఎంపిక చేసి, రాబోయే అమరావతి క్వాంటం వ్యాలీ హాకథాన్ 2025 లో ఆర్జీయూకేటీ నూజివీడ్‌ను ప్రాతినిధ్యం వహించేలా చేశారు. జ్యూరీ సభ్యులు విద్యార్థుల ఉత్సాహాన్ని, వినూత్నతను అభినందించారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ అమరేంద్ర కుమార్ సంద్ర (డైరెక్టర్, ఆర్జీయూకేటీ నూజివీడ్), డా. బి. లక్ష్మణరావు (అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్), డా. సాదు చిరంజీవి (డీన్ అకడమిక్స్), డీన్ పి. శ్యామ్, అన్ని విభాగాధిపతులు, అధ్యాపకులు హాజరయ్యారు. ఈ హాకథాన్ విజయవంతంగా నిర్వహించడంలో కీలకపాత్ర పోషించిన శ్రీ సిహెచ్ శ్రీనివాసు (సిఎస్ఇ విభాగం అధ్యాపకులు - సింగిల్ పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ కన్వీనర్, కోఆర్డినేటర్ తదితరులు హాజరయ్యారు. అలాగే జ్యూరీ సభ్యులుగా సహకరించిన డా. ఎ. సతీష్ కుమార్ (ఫిజిక్స్ విభాగం), డా. కె. బాలయోగేంద్ర బాబు, బెంగళూరు & పోస్ట్-డాక్ రీసెర్చర్, ఐఐటీ మద్రాస్, శ్రీ రాహుల్ రాణా (క్వాంటం రీసెర్చర్, టీసీఎస్, డా. ఈశ్వర సాయి కుమార్ కందుల ఐఐటీ మద్రాస్ & సైంటిస్ట్ శ్రీ ఏ. ఉదయ కుమార్ (హెచ్ఓడీ-సిఎస్ఇ), శ్రీ కె. శివలాల్ (హెచ్ఓడీ-ఈసిఇ), శ్రీమతి శ్రావణి కనక కుమారి (హెచ్ఓడీ-ఇఇఇ)లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. వారి విలువైన సూచనలతోనే ఉత్తమమైన టీమ్‌లను ఎంపిక చేయడం సాధ్యమైంది.

## ఎన్నో ఏళ్లుగా జరగని మున్సిపల్ పనులు మంత్రివర్యుల ఆదేశాలతో చర వేగంగా పనులు ప్రారంభించిన మున్సిపల్ సిబ్బంది



**నూజివీడు,ఆగస్టు 29 (వార్తాప్రభ) :** రాష్ట్ర గృహ నిర్మాణ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఆదేశాలతో జిల్లాలో ఎడతెరుపు లేకుండా రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పట్టణంలో లోతట్టు ప్రాంతాలైన మరియు ఎమ్, ఆర్,అప్పారావు కాలనీ,11వ, 12వ,7వ,14వ,13వ,29వ,20వ వార్డు బాపు నగర్ మునిగి నానా ఇబ్బందులు పడుతున్న ప్రజల కష్టాలు తీరుస్తూ, నీటిని తొలగిస్తూ,సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టిన మంత్రివర్యుల సిబ్బంది మరియు మున్సిపల్ సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టారు. భారీ వర్షాల కారణంగా నీరు చేరి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజల కష్టాలను తక్షణమే పరిష్కరించిన సిబ్బంది.మునుపెన్నడూ లేని విధంగా చర వేగంగా శానిటేషన్ పనులు చేపట్టిన మున్సిపల్ సిబ్బంది.ఎన్నో ఏళ్ళుగా తీరని మురుగునీరు వర్షపు నీటి సమస్య మంత్రివర్యుల కఠిన ఆదేశాలతో మునుపెన్నడూ లేని విధంగా అగమేఘాలపై వర్షపు నీరు జెసిపి తో మురుగు కాలువల చెత్త, మురుగు తొలగించి వర్షపు నీటిని తొలగించిన సిబ్బంది. బాపునగర్ వద్ద కాలువలు పూడిపోవడంతో కాలువల శుభ్రపరిచే పనులు,గత 10 సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉన్న 2వ వార్డు లోని దోబీ ఖాన శుభ్రం చేసి పునరుద్ధించిన మంత్రి సిబ్బందిని అభినందించిన రజకులు.మరియు గాంధీ నగర్ స్టేషన్ తోటలో మంత్రివర్యుల సిబ్బంది,సి, రమేష్, రాహుల్, మంత్రివర్యుల పి, ఎస్, జి, అనిత,గణేష్, ఎన్, ప్రకాశరావులు ఉదయం 7గంటల నుండి నీట మునిగిన వార్డులు పర్యటించి కొన్ని కొన్ని సమస్యలు తక్షణమే పరిష్కరించిన సిబ్బంది. నెహ్రూ పేట సచివాలయం,గాంధీ నగర్ 15 సచివాలయంలను ఆకస్మిక తనిఖీ చేసి లోపాలు గుర్తించి హెచ్చరించిన సిబ్బంది. నెహ్రూ పేటలోని అంగన్వాడీ సెంటర్ నిబంధనలకు విరుద్ధంగా నిర్మించడంతో వెంటనే సురక్షిత భవనానికి 2 రోజుల్లో మార్చాలని సి, డి, పి, ఓ, ను హెచ్చరించిన సిబ్బంది. 7వార్డులో సచివాలయ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించగా విధుల నిర్వహణలో ఏ ఒక్కరూ బాధ్యతగా పనిచేయడం లేదని గమనించి కఠినంగా హెచ్చరించన కమీషనర్.సచివాలయ సిబ్బందిని రికార్డులు సమగ్ర నివేదిక సమర్పించమని అడుగగా పొంతన లేని సమాధానం చెప్పడంతో మండిపడ్డ సిబ్బంది. పెద్ద చెరువు గట్టు మరమ్మత్తులు దగ్గరుండి చేపట్టిన మంత్రి సిబ్బంది.మరికొన్ని దీర్ఘకాలిక సమస్యలు నోట్ చేసుకొని త్వరలో పరిస్కరిస్తామని ప్రజలకు తెలియజేసిన మంత్రి సిబ్బంది. వార్డుల వారి ముఖ్యమైన సమస్యల పరిష్కారానికి చర్యలు త్వరితగతిన చేపట్టాలని అధికారులకు ఆదేశించిన మంత్రివర్యుల సిబ్బంది ప్రకాశరావు. కష్టాల్లో ఉన్న ప్రజలను కంటికి రెప్పలా కాపాడి ఆదుకుని తక్షణమే చర్యలు తీసుకుంటున్న మంత్రి కొలుసు పార్థసారథికి తమ కృతజ్ఞతలు,హర్షాన్ని వ్యక్తం చేశారు.పేద ప్రజలకు ఎటువంటి కష్టాలు,ఇబ్బందులు పడకుండా ఒక సైనికుడిలా పనిచేస్తానని, భవిష్యత్తులో వర్షాల వలన ఎలాంటి సమస్యలు పడకుండా శాశ్వత చర్యలు చేపడతామన్నా మంత్రి ఈ కార్యక్రమంలో మంత్రి ఓ, ఎస్, డి. ప్రకాశరావు, పి, ఎస్, జి, అనిత,మున్సిపల్ కమీషనర్,వెంకటరామిరెడ్డి, శానిటేషన్ ఇన్స్పెక్టర్, నాగరాజు, మున్సిపల్ సిబ్బంది సచివాలయ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



పిఎం కిసాన్- అన్నదాత సుఖీభవ పథకం అమలుకు కృత్షతగా మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణ ప్రసాదు సారధ్యంలో విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలో జరిగే సభ కు ట్రాక్టర్ల ర్యాలీతో వెళుతున్న కుంటముక్కల పీఏసీఎస్ చైర్మన్ సుఖవాసి శ్రీహరి

**-జి.కొండూరు,ఆగస్టు 29 (వార్తాప్రభ) :**

## ఘనంగా తెలుగు భాషా దినోత్సవం...



**గుడ్లవల్లేరు,ఆగస్టు 29 (వార్తాప్రభ) :** తెలుగు భాషాదినోత్సవాన్ని మండలంలో ఘనంగా నిర్వహించారు. శక్రవారం గుడ్లవల్లేరు శ్రీ సాయి విద్యానికేతన్ అధినేత శింగంశెట్టి ఆదినారాయణ(చిన మాస్టారు) అధ్యర్యంలో పాఠశాలలో తెలుగుతల్లి, రామ్మూర్తి చిత్ర పటాలకు పూలు జల్లి దండలు వేశారు. తెలుగుబాషా ఉద్యమ పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు తెలుబాష వైభవానికి పునాదులు వేశారని ఆదినారాయణ పిల్లలకు తెలిపారు. దేశంలో ఎన్నో భాషలు ఉన్నప్పటికి తెలుగుబాషకు ఒక ప్రత్యేకత ఉందన్నారు. అందుకే దేశ భాషలందు తెలుగు లెస్స అన్నారని గుర్తు చేశారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తెలుగు భాషను ఔన్నత్యం కాపాడాలి





**పోదూరు,ఆగస్టు 29 (వార్తాప్రభ) :** తెలుగు భాష ఔన్నత్యాన్ని కాపాడాలని హెచ్ యం కొల్లాబత్తుల సూర్య కుమార్ అన్నారు. పోదూరు మండలం చింతలగరువు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో శుక్రవారం తెలుగు భాషా దినోత్సవం, గిడుగు వెంకట రామమూర్తి జయంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ముందుగా తెలుగు తల్లి, గిడుగు రామమూర్తి గారి చిత్రపటాలకు సూర్య కుమార్, ఉపాధ్యాయుడు మట్టా నాగరాజు పుష్పమాలలను వేశారు. ఈ సందర్భంగా సూర్య కుమార్ మాట్లాడుతూ తెలుగు భాష ఔన్నత్యాన్ని కాపాడి చాటి చెప్పే బాధ్యత ప్రతీ తెలుగు వారిపైనా ఉన్నదని అన్నారు. పాఠశాల 5వ తరగతి విద్యార్థిని గుడాల టాబు శ్రీలక్ష్మి తెలుగు తల్లి వేషధారణలో అలరించింది. బ్రిటీషు పాలనా కాలంలో నాణెముల విలువను తెలుగు భాషలో ముద్రించి చలామణిలో ఉంచిన అణా, రెండు అణాల నాణెములను సూర్య కుమార్ ఈ సందర్భంగా ప్రదర్శించారు. విద్యార్థులు తెలుగు గేయాలను, పద్యాలను ఆలపించి తెలుగు తల్లిని కీర్తించారు.

## గిడుగు చిరస్మరణీయుడు



**వై.రామవరం,ఆగస్టు 29 (వార్తాప్రభ) :** వ్యవహారిక భాషలో తెలుగు రచనలు చేయాలని గిడుగు రామమూర్తి పంతులు చేసిన కృషి ఎనలేనిదని, ఆయన చిరస్మరణీయుడని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ తోట శ్రీనివాస్ పేర్కొన్నారు.శుక్రవారం తెలుగు భాషా దినోత్సవం పురస్కరించుకొని కళాశాల తెలుగు లెక్చరర్ మాణిక్యం గొర్ల ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం జరిపారు.ఈ సభకి చరిత్ర అధ్యాపకులు గొర్ల పాపారావు అధ్యక్షత వహించారు.తొలుత కళాశాల ప్రిన్సిపాల్ తోట శ్రీనివాస్ గిడుగు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు ఘనంగా అర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రాంధిక భాషలో కాకుండా వ్యవహారిక భాషలో పామరులకు సైతం అర్ధమయ్యే రీతిలో వాడుక భాషలో కవులు,పండితులు రచనలు చేయాలని కోరుతూ గిడుగు చేసిన కృషి అసామాన్య మైనదని అభివర్ణి%శీ%చారు.ఈ సందర్భంగా బాల,బాలికల్ని ఉద్దేశిస్తూ అధ్యాపకులు గొలిసింగి ఈశ్వరకృప,పల్లేటి చంద్రశేఖర్,కొప్పిశెట్టి దొరబాబు,ముప్పన త్రినేత్ర కుమారి,మహమ్మద్ నఫీజ,నేమాల శ్రీను,చంద్రశేఖర్ రెడ్డి,పర్శిక అబ్బులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.

## యల్.బి.ఆర్.సి.ఈ లో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు



**మైలవరం,ఆగస్టు 29 (వార్తాప్రభ) :** స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం తెలుగు భాషా దినోత్సవ వేడుకలు యన్.యస్.యస్ విభాగం ఆధ్వర్యం లో ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు మాట్లాడుతూ తెలుగులో వాడుక భాషా ఉద్యమ పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి గ్రాంధిక భాషలో ఉన్న తెలుగు వచనాన్ని ప్రజల వాడుక భాషలోకి తీసుకు వచ్చి నిత్యా వ్యవహారంలోని భాషలో ఉన్న అందాన్ని, విలువను తెలియచెప్పిన మహనీయుడు అని కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ లో వ్యవహారిక భాషోద్యమానికి మూలపురుషుడని అందువలన గిడుగు వెంకట రామమూర్తి జయంతి ఆగష్టు 29 ని తెలుగు బాషా దినోత్సవంగా జరుపుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.బి.రమేష్ రెడ్డి ,డీన్స్ ,వివిధ విభాగాధిపతులు యన్.యస్.యస్ అధికారి డా.బి.శివ హరి ప్రసాద్ , అసిస్టెంట్ యన్ .యస్.యస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎస్.ఉమా మహేశ్వర రెడ్డి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



మైలవరం శాసనసభ్యులు వసంత వెంకటకృష్ణ ప్రసాదు సారధ్యంలో విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి లో జరిగే అన్నదాత సుఖీభవ విజయోత్సవ సభ కు అత్కూరు గ్రామం నుంచి పెద్ద సంఖ్యలో ట్రాక్టర్ల ర్యాలీ తరలి వెళ్ళింది.ఈ ర్యాలీ ని చెవుటూరు పీఏసీఎస్ చైర్మన్ ఆత్కూరు గ్రామానికి చెందిన ఈమని మురళీకృష్ణ ఆ గ్రామ పార్టీ నాయకులతో కలిసి గురువారం పార్టీ జండా ఊపి ప్రారంభించారు.

**-జి.కొండూరు,ఆగస్టు 29 (వార్తాప్రభ) :**

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada .krishna Dist. AP. and Published from # 34-2-74, Bellapu Shobhanadri Street, Kasthuribaipeta, Vijayawada. Krishna Dt. AP Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188